ఆదివారం
8-6-2025
హైదరాబాద్ ప్రచురణ
సంపుటి: 09, సంచిక: 257
పేజీలు: 8, వెల: రూ.6.00
Simultaneously published from Hyderabad, Vijayawada, Visakapatnam, Tirupathi, Kurnool, Karimnagar, Khammam

www.visalaandhra.com
స్థాపితం : 1952
విశాలాంధ్ర
VISALAANDHRA Regd No.VJ/042/2021-23
అక్షరాక్షరం అభ్యుదయం

త్వరలో బీజేపీకి కొత్త జాతీయ అధ్యక్షుడి ఎన్నిక

న్యూఢిల్లీ: బీజేపీ నూతన అధ్యక్షుడి కోసం ముమ్మర కసరత్తు సాగుతోంది. బీజేపీ అధ్యక్ష పదవికి సంబంధించి ధర్మేంద్ర ప్రదాన్, శివరాజ్ సింగ్ చౌహాన్, నితిన్ గడ్కరి తదితర నేతల పేర్లు ఉన్నట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నెలాఖరులోగా కొత్త జాతీయ అధ్యక్షుడు ఎన్నిక పూర్తికానుంది. కర్నాటక, ఉభయ తెలుగు రాష్ట్రాలు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల బీజేపీ అధ్యక్షుల నియామకంపైనా త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పటివరకు 14 రాష్ట్రాల అధ్యక్షుల నియామకం పూర్తయింది. మరో 18 రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల అధ్యక్షుల నియామక ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి. బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక జరగాలంటే కనీసం మరో 6 రాష్ట్రాల అధ్యక్షుల ఎన్నిక జరగాల్సి ఉంది.

ఎన్నికల సంఘాన్ని కించపరచడం సరికాదు

న్యూఢిల్లీ : గత సంవత్సరం జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందనే వాదనలను ఎన్నికల కమిషన్ వర్గాలు శనివారం తోసిపుచ్చాయి. ఓటర్ల నుంచి ప్రతికూల తీర్పు వచ్చిన తర్వాత దానిని కించపరచడం పూర్తిగా అసంబద్ధమని పేర్కొన్నాయి. మహారాష్ట్ర రాష్ట్ర ఎన్నికల్లో 'మ్యాచ్ ఫిక్సింగ్' జరిగిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ రాసిన కథనానికి ఈసీ వర్గాలు ప్రతిస్పందించాయి. ఎవరైనా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే అది ఎన్నికల

- మిగతా 2 లో

సోనియాకు అస్వస్థత

సిమ్లా: కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను సిమ్లాలోని ఇందిరాగాంధీ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో శనివారం చేర్చారు. ఆమెకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రిలో సోనియాగాంధీ చేరిన విషయాన్ని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రిన్సిపల్ అడ్వైజర్ (మీడియా) నరేశ్ చౌహాన్ ధ్రువీకరించారు. స్వల్ప ఆరోగ్య సమస్యతో రొటీన్ హెల్త్ చెకప్ కోసం ఆమె ఆసుపత్రిలో చేరినట్టు చెప్పారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. సోనియాగాంధీకి ఎంఆర్‌ఐ పరీక్షలు జరిపినట్టు తెలుస్తోంది.

4 శాతం వడ్డీకే రూ.3 లక్షల రుణం

న్యూఢిల్లీ: దేశంలో లక్షల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం ఎంతో ఉపయోగపడుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఈ పథకం ద్వారా రైతులు సకాలంలో తక్కువ వడ్డీ రేటుకే రుణ సౌకర్యం పొందుతున్నట్లు చెప్పారు. అందుకు సంబంధించిన విషయాలను వివరిస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఈ రుణాలు రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల వంటి

- మిగతా 2 లో

చత్తీస్‌గఢ్‌లో ఆగని ఎన్‌కౌంటర్లు

- ఐదుగురు మావోయిస్టుల మృతి
- మొన్న సుధాకర్, నిన్న భాస్కర్
- రెండు ఏకే 47, భారీగా ఆయుధాల స్వాధీనం
- హిడ్మా లక్ష్యంగా గాలింపు చర్యలు

విశాలాంధ్ర–చింతూరు: చత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యం కొన్ని రోజులుగా కాల్పుల మోతతో దద్దరిల్లుతోంది. బీజాపూర్ జిల్లాలోని ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఆపరేషన్‌లో మూడో రోజు మరో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వారి మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మూడు రోజుల్లో జరిగిన మూడు ఎన్‌కౌంటర్లలో మొత్తం ఏడుగురు చనిపోయారు. మొదటి రెండు రోజుల్లో మావోయిస్టు అగ్రనేతలు సుధాకర్, భాస్కర్ మృతి చెందారు. శనివారం నాటి ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఘటనాస్థలిలో రెండు ఏకే 47 రైఫిళ్లు, భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డీహైడ్రేషన్, పాముకాటు, తేనెటీగలు దాడి చేయడంతో కొందరు జవాన్లకు అస్వస్థత

- మిగతా 2 లో

ఐదు దశల్లో అక్రమాలు

- మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్ చేసి గెలిచారు
- బీహార్‌లోనూ బీజేపీది అదే వ్యూహం
- రాహుల్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: బీహార్‌లో రాజకీయం వేడెక్కుతోంది. ఈ ఏడాది చివర్లో బీహార్ శాసనసభ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున పార్టీలన్నీ తమ వ్యూహ రచనకు పదును పెడుతున్నాయి. ఎన్నికల్లో గెలిచేందుకు అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే, ఇండియా ఐక్యసంఘటన మధ్య హోరాహోరీ పోటీ నెలకొనే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మరోసారి బీజేపీపై విరుచుకు పడ్డారు. గత ఏడాది జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడిందని, రాబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ అదే పునరావృతమవుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ మేరకు ఆయన

- మిగతా 2 లో

భవిష్యత్ గ్రీన్ పవర్‌దే

- రూ.లక్ష కోట్ల పెట్టుబడికి ఎంఓయు
- 2030 నాటికి 20 వేల మెగావాట్ల ఉత్పత్తి లక్ష్యం: భట్టి

విశాలాంధ్ర – హైదరాబాద్: భవిష్యత్తు అంతా గ్రీన్ పవర్‌దే అని, ప్రభుత్వం ప్రాధాన్యరంగంగా గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పిన్నాపురంలో గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ పవర్ ప్రాజెక్టును శనివారం ఆయన సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... గ్రీన్ పవర్ ఉత్పత్తికి రూ.లక్ష కోట్ల ఎంఓయూలు కుదిరాయని వివరించారు. ప్రభుత్వం 2025 న్యూ ఎనర్జీ పాలసీ తీసుకువచ్చిందని, 2029-30 నాటికి రాష్ట్రంలో 20వేల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. వివిధ మార్గాల్లో విద్యుత్ ఉత్పత్తికి అవకాశాలను అన్వేషిస్తూ మిగులు విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులేస్తున్నట్టు పేర్కొన్నారు. ఉత్పత్తి పెరగాలంటే విద్యుత సరఫరా పుష్కలంగా ఉండాలని, ఉత్పత్తులు పెరిగితే ఉపాధితో పాటు రాష్ట్ర జీడీపీ పెరుగుతుందని వివరించారు. కేవలం బొగ్గు ఆధారంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఖర్చు పెరగడంతో పాటు, కాలుష్యం పెరిగి వాతావరణ సమతుల్యం దెబ్బతింటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రపంచం మొత్తం గ్రీన్ పవర్ వైపు పరుగులు పెడుతుందని పేర్కొన్నారు. అన్ని దేశాలు సోలార్‌తో పాటు విండ్, థర్మల్, ఫ్లోటింగ్ సోలార్, హైడ్రోజన్ పవర్ విద్యుత్పత్తిని ప్రోత్సహిస్తున్నాయన్నారు. పగలు సోలార్ విద్యుత్‌ను స్టోరేజీ చేసుకొని, రాత్రివేళ పంప్డ్ స్టోరేజ్ ద్వారా పీక్ అవర్స్‌లో విదేశాలకు సరఫరా చేస్తున్న గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ పవర్ ప్రాజెక్టు పరిశీలనకు వచ్చినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. నాలుగువేల ఎకరాల

- మిగతా 2 లో

మంత్రివర్గ విస్తరణ నేడు

అధిష్టానం పచ్చజెండా... ముగ్గురు లేదా నలుగురికి చోటు

విశాలాంధ్ర–హైదరాబాద్: తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్టానం పచ్చజెండా ఊపింది. మంత్రివర్గ విస్తరణ ఆదివారం జరుగనుంది. మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురు లేదా నలుగురికి చోటు దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జిగా మీనాక్షీ నటరాజన్ నియమితులైన తర్వాత ఆశావాహులంతా ఆమెను కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు, ఢిల్లీ పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి

- మిగతా 2 లో

దార్శనికుడు కేసీఆర్

- నీళ్లిచ్చి రైతన్న కన్నీళ్లు తుడిచిన మహానేత
- తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకే కాళేశ్వరం
- కాంగ్రెస్-బీజేపీ కుట్రలను ప్రజలకు వివరిస్తాం
- అనుమతిలేని ఏపీ ప్రాజెక్టులపై రేవంత్ మాట్లాడరేం: కేటీఆర్

విశాలాంధ్ర – హైదరాబాద్: తెలంగాణ ఉద్యమ నినాదమైన నీళ్లు, నిధులు, నియామకాలు కాంగ్రెస్ దుష్ట పాలనలో మాయమైపోయిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పరిపాలన చేతకాని ముఖ్యమంత్రి ఉద్యమ నినాదానికి పాతరేసి దుర్మార్గపు విధానంతో రాజ్యమేలుతున్నారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్‌పై నిందలు... కాంట్రాక్టర్‌లతో దందాలు... ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు చందాలు ఇది కాంగ్రెస్ పాలన తీరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో శనివారం "కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం - వాస్తవాలు" అనే అంశంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పవర్

- మిగతా 2 లో

ప్రణాళికాబద్ధంగా 'కొత్తగూడెం' అభివృద్ధి

- విద్య, వైద్య రంగానికి రూ.223.42 కోట్లు
- ఆటోనగర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు
- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు: కూనంనేని

విశాలాంధ్ర బ్యూరో – కొత్తగూడెం: కొత్తగూడెం నియోజకవర్గాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి వైపు పరుగులుపెట్టిస్తున్నట్టు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రాధాన్యతాక్రమంలో విద్య, వైద్యరంగానికి ఇప్పటికే రూ.223.42 కోట్లు కేటాయించినట్లు వివరించారు. రూ.47.87 కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు పంపినట్టు చెప్పారు. నియోజకవర్గంలో జర్నలిస్టులందరికీ బీపీఎల్ కోటాలో ఇళ్ల స్థలాలు ఇప్పించి తీరుతానని కూనంనేని స్పష్టం చేశారు. పాల్వంచ ప్రెస్ క్లబ్‌లో శనివారం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏడాదిన్నర పాలన ఆయన ప్రజల ముందుంచారు. కొత్తగూడెం కార్పొరేషన్, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ, ఔటర్ రింగ్ రోడ్డు ప్రధానమైన మైలురాళ్లు దాటామన్నారు. 800 మెగావాట్ల థర్మల్ కేంద్రం, మైలారం రాగిగనులు, ఎయిర్‌పోర్టు నిర్మాణం జరిగేవరకు తాను విశ్రమించనని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు నీటితో పంటలు పండిస్తామన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుతో పాల్వంచ గిరిజన చట్టాలకు ఎటువంటి ముప్పు ఉండబోదని అన్నారు. ఆర్ అండ్ బీకి రూ.652 కోట్లు పాల్వంచ మున్సిపాలిటీకి రూ.22 కోట్లు, కొత్తగూడెం మున్సిపాలిటీకి రూ.18 కోట్లు మంజూరైనట్లు చెప్పారు. పంచాయతీరాజ్ శాఖకు రూ.65 కోట్ల మంజూరు కాగా అదనంగా రూ. 25.5 కోట్ల నిధుల కోసం అనుమతులు వచ్చాయన్నారు. ఇరిగేషన్ శాఖ ద్వారా రూ.59.5 కోట్ల నిధులు మంజూరైనట్లు చెప్పారు. నియోజవర్గంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 15 వేల ఎకరాలకు అదనంగా మరో 25 వేల 409 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కొత్తగూడెం,

- మిగతా 2 లో

భారత్‌లో బాగా తగ్గిన పేదరికం

ప్రపంచబ్యాంకు నివేదిక

న్యూఢిల్లీ: భారత్‌లో పేదల సంఖ్య తగ్గినట్లు ప్రపంచబ్యాంకు నివేదిక తాజాగా వెల్లడించింది. 2011-12లో 27.1 శాతంగా ఉన్న పేదరికం రేటు 2022-23కి 5.3 శాతానికి తగ్గిందని నివేదిక పేర్కొంది. 2011-12 నాటికి 344.47 మిలియన్ల ప్రజలు పేదరికంలో మగ్గిపోయారని, ఇప్పుడు వారి సంఖ్య 2022-23 నాటికి 75.24 మిలియన్ల ప్రజలే పేదరికంలో ఉన్నారని, వీరి సంఖ్య పదకొండేళ్ల కంటే ఇప్పుడు బాగా తగ్గిందని నివేదిక తెలిపింది. ఈ 11 ఏళ్లలో 269 మిలియన్ల ప్రజలు తీవ్ర పేదరికం నుండి బయటపడ్డారని నివేదిక స్పష్టం చేసింది. ప్రధానంగా 2011- 12 నాటికి భారత్‌లో అత్యంత పేదవారిలో 65 శాతం మంది ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఉన్నారు. 2022-23 నాటికి ఈ రాష్ట్రాల్లో పేదరికం మూడింట రెండువంతులకు తగ్గింది. 2021 ధరల ఆధారంగా మూడు డాలర్లు (ఇండియన్ కరెన్సీలో 257 రూపాయలు) కంటే తక్కువ ఖర్చు పెడితే అంతర్జాతీయ దారిద్ర్య రేఖ కంటే దిగువ ఉన్నట్టుగా ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. ఈ లెక్కన చూస్తే భారత్‌లో గ్రామీణ, పట్టణ ప్రాంతల్లో రోజుకు మూడు డాలర్ల కంటే తక్కువ ఖర్చుపెట్టే వారి సంఖ్య గణనీయంగా తగ్గిందని, దీంతో భారత్‌లో పేదరికం తగ్గిందని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. 2017 ధరల ఆధారంగా... 2.15 డాలర్లను తక్కువ ఖర్చుపెట్టి... తీవ్ర పేదరికంలో ఉన్న భారతీయులు 2.3 శాతం మంది ఉన్నారు. 2011-12లో అత్యంత పేదరికంలో ఉన్న వారి శాతం 16.2 శాతం. ఇప్పుడు 2.3 శాతానికి తగ్గిందని ప్రపంచబ్యాంకు తాజా నివేదిక తెలిపింది. తాజా డేటా ప్రకారం రోజుకు 2.5 డాలర్లను కూడా ఖర్చుపెట్టలేనివారు 2011లో 205.93 మిలియన్ల

- మిగతా 2 లో

కేజీ సుగర్ ఐదు వేలు, ఆయిల్ నాలుగు వేలు

గాజా: గాజాపై ఇజ్రాయిల్ దురాక్రమణ దాడుల వల్ల స్థానిక ప్రజలు ఆకలికి అలమటిస్తున్నారు. దాడుల మరణాల కంటే... ఆకలి మరణాలే ఎక్కువగా ఉంటున్నాయని ఐక్యరాజ్యసమితి సైతం ఆందోళన వ్యక్తం చేసింది. గాజాలో ఎవరికి పనిలేదు. ఆదాయం లేదు. అలాంటి ప్రాంతంలో తాజాగా సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్న ఒక పోస్టులో గాజాలోని ఆహార వస్తువుల ధరలు చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. కిలో చక్కెర ధర ఐదువేలు, వంటనూనె ధర నాలుగువేలు. ఇంత గణనీయమైన ధరలతో ఉన్న వస్తువులు కొని... తినే పరిస్థితి గాజాలోని పలస్తీనియన్లకు ఉందా? వాటిని కొని తినే పరిస్థితి లేక తమపై ఎందుకు ఇజ్రాయిల్ ఇలా

- మిగతా 2 లో

కమీషన్ల కోసమే బనకచర్ల జపం

- పెండింగ్ ప్రాజెక్టులకు నిధులేవి?
- మోదీకి చంద్రబాబు, పవన్ కల్యాణ్ దాసోహం
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

విశాలాంధ్ర–తిరుపతి: బీజేపీతో కలిసి ప్రయాణం చేస్తున్న సీఎం చంద్రబాబు పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి ఎందుకు నిధులు తీసుకురావడం లేదని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడంపై దృష్టి పెట్టకుండా కొత్త ప్రాజెక్టులు తెరపైకి తీసుకురావడంలో ఆంతర్యం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. సీపీఐ తిరుపతి జిల్లా సమితి సమావేశం శనివారం ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నారాయణ మాట్లాడుతూ... రాష్ట్రప్రభుత్వం పోలవరం నిర్వాసితుల సమస్యలు ఇంత వరకు పరిష్కారం చేయలేదన్నారు. కమీషన్ల కోసమే బనకచర్ల ప్రాజెక్టు తెరపైకి తెచ్చారన్నారు. ప్రాజెక్టుల నిర్మాణాన్ని సీపీఐ వ్యతిరేకించదని... అయితే రాజకీయ లబ్ధి కోసం పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా కొత్త ప్రాజెక్టులు ముందుకు తీసుకురావడమేమిటని ప్రశ్నించారు. ప్రధాని మోదీ వద్ద మార్కులు కొట్టేసేందుకే కమ్యూనిస్టులను చంద్రబాబు విమర్శిస్తున్నారని నారాయణ పేర్కొన్నారు. నక్సల్స్‌ను అంతం చేయడం ఎవరికి సాధ్యం కాదన్నారు. మావోయిస్టు నేత నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ తర్వాత 32 దేశాలలో మావోయిస్టు పార్టీకి అనుకూలంగా నిరసనలు జరిగాయని, నక్సలైట్ సిద్ధాంతం అంతర్జాతీయంగా ఉందన్న విషయాన్ని హోంమంత్రి అమిత్ షా గుర్తెరగాలన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇద్దరూ మోదీ భజన చేస్తూ... ఆయనకు మోకరిల్లుతున్నారని నారాయణ విమర్శించారు. బాధ్యతాయుత పదవిలో ఉన్న పవన్ కల్యాణ్ బీజేపీ

- మిగతా 2 లో

ఇదీ లోకం!



లాస్ ఏంజెల్స్‌లో నిరసనలు

ఆందోళనకారులపై భాష్పవాయువు

వాషింగ్టన్: ట్రంప్ సర్కారుకు వ్యతిరేకంగా లాస్ ఏంజెల్స్‌లో ప్రజలు పెద్దఎత్తున నిరసనలు చేపట్టారు. వందల సంఖ్యలో ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. రోడ్ల పైకి రావడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అసలేం జరిగిందంటే... ట్రంప్ సర్కారు ఆదేశాల మేరకు అక్రమ వలసదారుల ఏరివేతకు ఫెడరల్ అధికారులు శుక్రవారం లాస్ ఏంజెలెస్‌లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నగరంలోని ఫ్యాషన్ డిస్ట్రిక్ట్‌లో ఫెడరల్ ఏజెంట్లు అక్రమ వలసదారుడనే కారణంతో ఒక దుస్తుల వ్యాపారిపై దాడి చేసి, అనేకమంది ఉద్యోగులను అదుపులోకి తీసుకున్నారు. దీంతో వారి చర్యలకు వ్యతిరేకంగా ప్రజలు రోడ్డెక్కారు. ఈ క్రమంలో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు లాఠీలు, టియర్ గ్యాస్ ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు. పదుల సంఖ్యలో నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. సర్వీస్ ఎంప్లాయిస్ ఇంటర్నేషనల్ యూనియన్ కాలిఫోర్నియా అధ్యక్షుడు డేవిడ్ హుయెర్టాను కూడా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో మరింత రెచ్చిపోయిన ఆందోళనకారులు లాస్ ఏంజెలెస్‌లోని ఫెడరల్ భవనం వెలుపల వందలాది మంది గుమిగూడి.. ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనకారులను అడ్డుకోవడానికి ఫెడరల్ అధికారులు వారిపై పెప్పర్ స్ప్రేను ఉపయోగించారని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. దీనిపై అధికారులు స్పందిస్తూ... దేశవ్యాప్తంగా ఉన్న అక్రమ వలసదారులను గుర్తించి రోజుకు కనీసం 3వేల మందిని అరెస్ట్ చేయాలని వైట్ హౌస్ సహాయకుడు స్టీఫెన్ మిల్లర్ తమకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఇందులో భాగంగానే లాస్ ఏంజెలెస్‌లో దాదాపు 44 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేశామని తెలిపారు.

జీ7 సదస్సులో భారత్ పాల్గొనడం ఎంతో అవసరం

కెనడా ప్రధాని మార్క్ కార్నీ

ఒట్టావా: జీ7 శిఖరాగ్ర సమావేశంలో భారత్ పాల్గొనడం చాలా అవసరమని కెనడా ప్రధాని మార్క్ కార్నీ పేర్కొన్నారు. జీ7 దేశాలు రానున్న శిఖరాగ్ర సమావేశంలో భద్రత, శక్తి (ఎనర్జీ), డిజిటల్ భవిష్యత్, కీలకమైన ఖనిజాలు, మౌలిక సదుపాయాల కల్పన సహా అనేక ముఖ్యమైన అంశాలపై చర్చలు జరుపుతాయి కనుక ఈ సమావేశంలో భారత్ పాల్గనడం చాలా అవసరమన్నారు. ప్రపంచంలో భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండటంతోపాటు ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగి ఉందని, అనేక సరఫరా గొలుసులకు కేంద్రంగా ఉంది కనుక భారత్ ఈ సమావేశంలో పాల్గొనడం అర్థవంతంగా ఉంటుందని తెలిపారు. 'ప్రస్తుతం కెనడా జీ7 శిఖరాగ్ర సమావేశాలు నిర్వహిస్తోంది. ఈ సమావేశాల్లో కొన్ని కీలక దేశాలు పాల్గొనాల్సి ఉంది. అందుకే మేము భారత్‌ను ఆహ్వానించాం. భారత ప్రధాని నరేంద్ర మోదీ మా ఆహ్వానాన్ని అంగీకరించారు. దీనితో పాటు మేమిద్దరం చట్టాల అమలుకు సంబంధించి ద్వైపాక్షిక చర్చలు జరపనున్నాం. దీనితో కొంత పురోగతి కనిపించే అవకాశం ఉంది' అని మార్క్ కార్నీ పేర్కొన్నారు. 2023 జూన్‌లో వాంకోవర్‌లోని సిక్కు ఆలయం వెలుపల కెనడియన్ పౌరుడు, ఖలిస్థాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్‌నిజ్జర్ హత్య జరిగింది. అయితే ఈ హత్య చేసింది భారతీయ ఏజెంట్లే అని కెనడా ఆరోపించింది. దీనిని భారత్ తీవ్రంగా ఖండించింది. తరువాత ఇరుదేశాలు పరస్పరం దౌత్యవేత్తలను బహిష్కరించుకున్నాయి. దీంతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇలాంటి సందర్భంలో మోదీని జీ7 సమావేశాలకు కెనడా ప్రధాని ఆహ్వానించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

మస్క్ నేతృత్వంలో 'ది అమెరికా పార్టీ'

వాషింగ్టన్: టెస్లా కంపెనీ అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కొత్త రాజకీయ పార్టీని స్థాపించనున్నారా? అంటే విశ్వసనీయ వర్గాలు అవుననే స్పందిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో విభేదాలు పొడసూపిన నేపథ్యంలో మస్క్ ప్రభుత్వ పదవి నుంచి వైదొలిగిన సంగతి విదితమే. ప్రస్తుతం ఒకరితో మరొకరు ఫోన్ లో సంభాషించుకోవడానికి సైతం ఇష్టపడటం లేదు. ఈ క్రమంలోనే అమెరికాలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు సంబంధించి మస్క్ ఓ కొత్త చర్చ లేవనెత్తారు. తన సోషల్ మీడియా ప్లాట్ పాం 'ఎక్స్' లో ఓ పోల్ నిర్వహించారు. ఆసక్తికరంగా 80శాతం మంది దీనికి అనుకూలంగా ఓటు వేశారు. ఈ క్రమంలోనే 'ది అమెరికా పార్టీ' అంటూ మస్క్ పోస్ట్ చేశారు. అమెరికాలోని 80 శాతం మందికి ప్రాతినిధ్యం వహించేలా కొత్త పార్టీ స్థాపించడానికి తగిన సమయం ఇదేనా అంటూ మస్క్ పోల్ నిర్వహించారు. ఈ పోల్లో కొత్త పార్టీ ఇప్పుడు అవసరమేనని 80 శాతం మంది అనుకూలంగా ఓటేశారని ఆయన వెల్లడించారు. దీంతో 'ది అమెరికా పార్టీ' పేరుతో మస్క్ కొత్త రాజకీయ పార్టీ పెడుతున్నారంటూ ప్రచారం మొదలైంది. మస్క్ దీనిపై అధికారికంగా ప్రకటన చేయలేదు.

సంచలన పోస్ట్ తొలగింపు

ఎలాన్ మస్క్ తన 'ఎక్స్' ఖాతాలో, "ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో డొనాల్డ్ ట్రంప్ పేరు ఉంది. అందుకే వాటిని ఇప్పటివరకు బయటపెట్టలేదు. శుభం కలుగుగాక, డీజేటీ!" అంటూ ట్రంప్‌ను ఉద్దేశించి పోస్ట్ చేశారు. ఇప్పుడు ఈ పోస్ట్‌ను డిలీట్ చేశారు. అంతకుముందు, గురువారం జరిగిన సోషల్ మీడియా పోరులో "ఈ పోస్ట్‌ను భవిష్యత్తు కోసం గుర్తుపెట్టుకోండి, నిజం బయటకు వస్తుంది" అని కూడా మస్క్ పేర్కొన్నారు.

ఫీజు చెల్లిస్తే మధ్యవర్తిత్వం: రష్యా మాజీ అధ్యక్షుడు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ మధ్య మాటల యుద్ధం ముదిరిన నేపథ్యంలో రష్యా మాజీ అధ్యక్షుడు డిమిత్రి మెద్వెదేవ్ వీరిద్దరి మధ్య 'శాంతి ఒప్పందం' కుదిర్చేందుకు మధ్యవర్తిత్వం వహిస్తానని ప్రతిపాదించారు. ఈ మధ్యవర్తిత్వానికి 'సముచితమైన రుసుము' తీసుకుంటామని, ఆ రుసుమును స్టార్‌లింక్ షేర్ల రూపంలో చెల్లిస్తే అంగీకరిస్తామని మెద్వెదేవ్ పేర్కొన్నారు. అలాగే

మెద్వెదేవ్ వ్యాఖ్యలకు ముందు, రష్యా చట్టసభ సభ్యుడు డిమిత్రి నోవికోవ్ మాట్లాడుతూ, ఎలాన్ మస్క్ అవసరమైతే రష్యాలో రాజకీయ ఆశ్రయం కోరవచ్చని సూచించారు. "మస్క్‌కు వేరే ప్రణాళిక ఉందని నేను భావిస్తున్నాను. ఒకవేళ ఆయనకు రాజకీయ ఆశ్రయం అవసరమైతే, రష్యా తప్పకుండా ఆశ్రయం కల్పిస్తుంది" అని నోవికోవ్ రష్యన్ వార్తా సంస్థ టాస్‌తో అన్నారు. మరో రష్యన్ సెనేటర్, ఒకప్పుడు దేశ అంతరిక్ష కార్యక్రమాన్ని నిర్వహించిన డిమిత్రి రోగోజిన్ "మీరు అమెరికాలో అధిగమించలేని సమస్యలను ఎదుర్కొంటే, మా వద్దకు రండి. ఇక్కడ మీరు నమ్మకమైన సహచరులను, సాంకేతిక సృజనాత్మకతకు పూర్తి స్వేచ్ఛను పొందుతారు" అని మస్క్‌ను ఉద్దేశించి 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

మస్క్ గురించి ఆలోచించడంలేదు: ట్రంప్

మస్క్‌తో సాగుతున్న వైరంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను పాత్రికేయులు ప్రశ్నించగా... తాను బిజీగా ఉన్నానంటూ దాటవేశారు. మస్క్ గురించి తాను ఆలోచించడం లేదన్నారు. "నేను చాలా బిజీగా ఉన్నా. చైనా, రష్యా, ఇరాన్ సంబంధిత విషయాలపై పని చేస్తున్నా. నాకు చాలా పనులున్నాయి. ఎలాన్ మస్క్ గురించి ఇప్పుడు ఆలోచించడం లేదు. ఆయన బాగుండాలని మాత్రమే కోరుకుంటున్నా" అని ట్రంప్ మీడియాకు బదులిచ్చారు. మస్క్‌కు ప్రభుత్వ కాంట్రాక్టులను రద్దు చేయాలనే ఆలోచనపై స్పందిస్తూ... "మేం అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకుంటున్నాం.

ఆయన (మస్క్) చాలా సబ్సిడీలు పొందారు. పెద్ద మొత్తంలో డబ్బులు అందుకున్నారు. దాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉంది. అంతా పారదర్శకంగానే జరిగిందా? అనేది చూడాలి. మస్క్ లేకపోయినా మా ప్రభుత్వం కొనసాగుతుంది. ఎవరు లేకపోయినా అమెరికాకు ఏం కాదు.. ఒక్క నేను తప్ప" అంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇక, మస్క్‌తో ప్రైవేటుగా మాట్లాడాలని ట్రంప్ ప్రయత్నిస్తున్నారంటూ వస్తోన్న కథనాలను కూడా అధ్యక్షుడు ఖండించారు.

చత్తీస్‌గఢ్‌లో ఆగని ఎన్‌కౌంటర్లు

(మొదటిపేజీ తరువాయి)

కలిగింది. గాలింపు సమయంలో మరికొందరు జవాన్లకు గాయాలయ్యాయి. మూడు రోజులుగా నేషనల్ పార్క్‌లో మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆపరేషన్ కొనసాగుతోంది. గడిచిన రెండు రోజుల్లో మావోయిస్టు అగ్రనేతలు సుధాకర్, భాస్కర్ మృతి చెందారు. సుధాకర్‌పై రూ.కోటి, భాస్కర్‌పై రూ.25 లక్షల రివార్డ్ ఉంది. 80 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న నేషనల్ పార్క్ అటవీ ప్రాంతాన్ని మావోయిస్టులు తమకు సురక్షిత ప్రాంతంగా భావించారు. ఈ విస్తీర్ణంలో ఒక్క పోలీస్ స్టేషన్ గానీ, క్యాంప్ గానీ లేదు. దాన్ని మావోయిస్టులు అవకాశంగా తీసుకుని ఇక్కడ స్థావరం ఏర్పాటు చేసుకున్నారు. నిఘా వర్గాల పక్కా సమాచారంతో పోలీసులు ఈ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. ఈ ఆపరేషన్‌లో డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, కోబ్రా దళాలు పాల్గొన్నాయి. కర్రెగుట్టల నుంచి మొదలుకొని అబూజ్‌మడ్ పర్వతాలతోపాటు నేషనల్ పార్కులో అణువణువూ జల్లెడ పడుతుండటంతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. కొద్దిరోజుల క్రితం పార్టీ దళపతి బసవరాజ్ ఎదురుకాల్పుల్లో మృతిచెందగా... నేషనల్ పార్కులో ఇప్పుడు అగ్ర కమాండర్లు మరణించారు. ఇదే ప్రాంతంలో భారత బలగాలకు మోస్ట్ వాంటెడ్ అయిన మావోయిస్టు నేత మడావి హిడ్మా కూడా ఉన్నట్లు సమాచారం. అతడిని లక్ష్యంగా చేసుకొని ఆపరేషన్ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా వరుస ఎన్‌కౌంటర్లతో దూసుకుపోతున్న పోలీస్ ఉన్నతాధికారులను కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం ప్రశంసించి... జ్ఞాపికలు అందజేశారు.

దార్శనికుడు కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి)

పాయింట్ ప్రెజెంటేషన్ కు కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి, కృష్ణాలో ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకే కేసీఆర్ కాలంతో పోటీపడి ప్రతిష్టాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును, సీతారామ ప్రాజెక్టును 90 శాతం పూర్తి చేశారని గుర్తు చేశారు. దశాబ్దాలపాటు సాగునీటి కోసం అల్లాడిన రైతులకు నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన దార్శనికులు కేసీఆర్ అంటూ కొనియాడారు. అనుమతి లేకుండా ఏపీ ప్రభుత్వం అనేక ప్రాజెక్టులు కడుతున్నా ముఖ్యమంత్రి, కాంగ్రెస్ మంత్రులు, బీజేపీ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని దుయ్యబట్టారు. కాళేశ్వరంలోని వంద కాంపోనెంట్లలో కేవలం ఒక్క చోట రెండు పిల్లర్లు కుంగితే ఏడాదిన్నరగా మరమ్మత్తు చేయకుండా రాద్ధాంతం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్ చెత్త బుట్టలో వేయడానికి తప్ప దేనికి పనికి రాదని ఎల్ అండ్ టీ సంస్థ తేల్చి చెప్పిందన్నారు. కాంగ్రెస్-బీజేపీ కలిసి తెలంగాణ రైతుల బొండిగె పిసికే కుట్ర చేస్తున్న నేపథ్యంలో జిల్లాల వరకూ వెళ్లి వాస్తవాలు చెబుతామన్నారు. మేడిగడ్డ పిల్లర్లకు మరమ్మతు చేసి రైతులకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉన్నా.. కుంటిసాకులతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సమాధానం చెప్పాలన్నారు.

ఉత్తమ్‌ది గోబెల్స్ ప్రచారం: హరీశ్‌రావు

హరీశ్ రావు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా కేవలం 11 టీఎంసీల నీటి మాత్రమే నిల్వ చేసే అవకాశం ఉండేదని కానీ కేసీఆర్ ముందు చూపుతో కాళేశ్వరం ద్వారా 141 టీఎంసీల నీరు నిల్వ ఉండేలా 16 రిజర్వాయర్ల నిర్మాణం జరిగిందని వివరించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, మేడారం, మల్కపేట, అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, బుస్సాపూర్, గంధమల్ల, కొండం చెరువు, భూంపల్లి, మోతె, ధర్మారావుపేట, కాటేవాడి, ముద్దోజివాడి, తిమ్మక్కపల్లి రిజర్వాయర్లలో 141 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉందని వివరించారు. ఒక్క మల్లన్న సాగర్‌లోనే 50 టీఎంసీల నీటి నిల్వ ఉంటుందని, ఎస్సారెస్పీకి నీళ్లు రానపుడు, కడెం నిండకుండా ఎల్లంపల్లికి కూడా నీళు రానప్పుడు, మేడిగడ్డలో నీళు ంటాయని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 20,33,572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదు అని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో 1,480 టీఎంసీల కేటాయింపులుంటే, తెలంగాణ వాటా 969 టీఎంసీలు ఉన్నాయన్నారు. వాస్తవంగా అందులో తెలంగాణ వాడకం ఏనాడూ 400 టీఎంసీలు మించలేదన్నారు. ఈ మధ్య ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రాణహిత చేవెళ్ల కోసం మేం రూ.10 వేల కోట్లు ఖర్చు పెట్టినం, ఇంకో రూ.20 వేల కోట్లు పెడితే అయిపోతుండె అన్నారని గుర్తు ... తాను లెక్కలన్నీ తీయిస్తే, రూ.3,700 కోట్లు మాత్రమే కాంగ్రెస్ ఖర్చు చేసినట్లు తేలిందని,ఉత్తమ్ ఎందుకీ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రాజెక్టు ఖర్చు పెరిగిందని దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు 2007లో రూ.17,875 కోట్లకు జీవో ఇచ్చి, ఏ పని చేయకుండానే ప్రాజెక్టు ఖర్చును రూ.38,500 కోట్లకు పెంచింది మీరు కాదా... ఆ తర్వాత కేంద్రానికి పంపినప్పుడు రూ.40,300 కోట్లకు పెంచింది వాస్తవం కాదా అంటూ నిలదీశారు.

ప్రణాళికాబద్ధంగా 'కొత్తగూడెం' అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో 15 డయాలసిస్ యూనిట్లు నడుస్తుండగా మరో ఐదింటికి ప్రతిపాదనలు... పాల్వంచ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చటానికి ప్రతిపాదనలు పంపామన్నారు. పాల్వంచ ఆస్పత్రిలో వివిధ విభాగాల పరికరాల కొనుగోలుకు రూ.80 లక్షలు వెచ్చించినట్లు చెప్పారు. కొత్తగూడెం కేంద్రంగా ఈఎస్ఐ హాస్పటల్ త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. అతి త్వరలోనే కొత్తగూడెంలో ఆగిపోయిన 76జీవో అమలకు, పాల్వంచలోని 444, 727, 817, 999 సర్వే నెంబర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం వస్తుందని భరోసా ఇచ్చారు. పాల్వంచ, కొత్తగూడెంలో రెండు పట్టణాల్లో ఆటోనగర్ ఏర్పాటు చేయటానికి ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. సీఎం సహాయక నిధి కింద రూ.2.61 కోట్లు ఆర్థిక సహాయాన్ని ప్రజలకు అందించామన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ కింద రూ.9.83 కోట్ల నిధులు మంజూరైనట్లు, 55.3 కోట్ల నిధుల కు ప్రతిపాదనలు పంపామన్నారు. ఐటీ హబ్, ఇండస్ట్రియల్ పార్కుల అతి త్వరలో ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు.

భవిష్యత్ గ్రీన్ పవర్‌దే

(మొదటిపేజీ తరువాయి)

విస్తీర్ణంలో ఒకే చోట సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీ ద్వారా 6,680 మెగావాట్ల గ్రీన్ పవర్ విద్యుత్ ఉత్పత్తి చేయడం ప్రపంచంలోనే మొదటిసారి అని పేర్కొన్నారు.

భవిష్యత్తులో ఇటువంటి ప్రాజెక్టులు పెద్ద ఎత్తున రావాల్సిన అవసరం ఉందన్నారు.తొలుత గ్రీన్ కో పవర్ ప్రాజెక్టును హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే చేశారు.

డిప్యూటీ సీఎం వెంట ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్ కో సీఎండీ హరీశ్, దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొన్నారు.

మంత్రివర్గ విస్తరణ నేడు

(మొదటిపేజీ తరువాయి)

వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. మంత్రి వర్గ విస్తరణకు ఏర్పాట్లు చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణలో ముగ్గురికి చోటు దక్కే అవకాశం ఉండగా... ఆ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. ఎస్సీ సామాజిక వర్గం, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు. ముదిరాజ్‌లకు కచ్చితంగా అవకాశం ఇస్తానని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. మైనార్టీలకు కూడా కేబినెట్‌లో చోటు లభించలేదు.

కమీషన్ల కోసమే బనకచర్ల జపం

(మొదటిపేజీ తరువాయి)

కోసం సనాతన ధర్మానికి మద్దతుగా మాట్లాడటం దుర్మార్గమన్నారు. నగరి వద్ద క్వారీల పేరుతో కొండల్ని తవ్వేస్తున్నారని, జిల్లావ్యాప్తంగా ఇదే తరహాలో కొండల్ని తవ్వేస్తున్నారని పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి సీపీఐ పోరాటాలు సాగించాలని నారాయణ పిలునిచ్చారు. ఆగస్టులో ఒంగోలులో జరిగే సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

ఈ మహాసభల లోపు శాఖ, మండల, జిల్లా మహాసభలు పెద్దఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు. ముందుగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిన్నం పెంచలయ్య ఇటీవల మృతి చెందిన నంబాల కేశవరావుతో పాటు మావోయిస్టులు, రైతు సంఘాల నాయకులకు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పి.హరినాథరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి.మురళి పాల్గొన్నారు.

ఐదు దశల్లో అక్రమాలు

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల్లో ఎలా రిగ్గింగ్ చేయాలి? అంటూ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. అందులో ఒక వార్తాపత్రికలో ప్రచురితమైన తాను రాసిన వ్యాసాన్ని అనుసంధానించారు. "ప్రజాస్వామ్య రిగ్గింగ్‌కు 2024లో జరిగిన మహారాష్ట్ర ఎన్నికలు ఒక ఉదాహరణ. ఎన్నికల కమిషన్ నియామకం, నకిలీ ఓటర్ల నమోదు, పోలింగ్‌లో అవకతవ కలు, ఆధారాలను దాయడం వంటి చర్యలకు పాల్పడ్డారు. బీజేపీ ఎందుకు అలా ప్రవర్తించిందో అర్థం చేసుకోవడం పెద్దకష్టం కాదు. రిగ్గింగ్ అనేది మ్యాచ్ ఫిక్సింగ్ లాంటిది. మోసం చేసే పార్టీ ఆటలో గెలవొచ్చు. కానీ అలాంటి గెలుపు వ్యవస్థలను దెబ్బతీస్తుంది. ఎన్నికల ఫలితాలపై ప్రజల విశ్వాసాన్ని నాశనం చేస్తుంది. ప్రజలంతా ఆధారాలను గమనించి సమాధానాల కోసం డిమాండ్ చేయాలి. ఎందుకంటే మహారాష్ట్ర తర్వాత బీహార్ ఎన్నిక లు ఉన్నాయి. ఆ తర్వాత బీజేపీకి ఓటమి భయం ఎక్కడుంటుందో అక్కడ ఇవే పునరావృతం అవుతా యి. మ్యాచ్ ఫిక్సింగ్ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి విషం లాంటివి" అని తీవ్రంగా విమర్శించారు. '2024లో మహా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ప్రజాస్వా మ్యాన్ని రిగ్గింగ్ చేయడానికి బ్లూప్రిం ట్ గా నిలిచాయి. అంచెలంచెలుగా ఇది ఎలా జరిగిందో నా వ్యాసం చూపిస్తుంది' అని ఆ పోస్ట్ లో వివరించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను పక్కదారి పట్టించడానికి బీజేపీ ఐదు దశల ప్రక్రియను అమలు చేసిందని రాహుల్ పేర్కొన్నారు. తమకు అనుకూలమైన ఎన్నికల కమిషనర్లను నియమించడానికి చట్టాలను సవరించింది. ఓటర్ల జాబితాలో నకిలీ ఓటర్లను చేర్చింది. ఈ విధంగా ఓటర్ల సంఖ్యను బాగా పెంచేసింది. బీజేపీ విజయం సాధించేలా బోగస్ ఓటింగ్ జరిగింది. ఇందుకు సంబంధించిన సాక్ష్యాలను మాయం చేసిందని రాహుల్ తెలిపారు. మహారాష్ట్రలో చేసిన విధంగానే, ఈ ఏడాది చివర్లో జరగనున్న బీహార్ ఎన్నికల్లోనూ బీజేపీ రిగ్గింగ్ చేయడానికి సిద్ధమైందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. 'బీజేపీ మహారాష్ట్ర ఎన్నికల్లో గెలవడానికే చట్టాన్ని సవరించింది. దీని ప్రకారం ఎంపిక కమిటీలో ప్రధానమంత్రి, కేంద్ర కేబినెట్ మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు ఉండాలి. ఈ ఎంపిక కమిటీ ప్రధాన ఎన్నికల కమిషనర్, కమిషనర్ల పేర్లను రాష్ట్రపతికి సిఫార్సు చేస్తుంది. వాస్తవానికి అంతకు ముందు కేబినెట్ మంత్రి స్థానంలో భారత ప్రధాన న్యాయమూర్తి ఉండేవారు. కానీ బీజేపీ కావాలనే భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించింది' రాహుల్ పేర్కొన్నారు. 'మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ భారీగా నకిలీ ఓటర్లను నమోదు చేయించింది. వీరు బీజేపీకి అనుకూలంగా ఓట్లు వేశారు. ఒక దశలో ఏకంగా 7.83 శాతం మేర అధికంగా ఓటింగ్ పెరిగింది. ఇదంతా బయటపడకుండా బీజేపీ సాక్ష్యాలను కనుమరుగుచేసింది. ఈ విధంగా కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఘన విజయం సాధించాల్సిన చోట, బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్ చేసి గెలుపొందింది' అని రాహుల్ వివరించారు.

బీజేపీ ఖండన

రాహుల్ గాంధీ ఆరోపణలను బీజేపీ ఖండించింది. ఎన్నికల సంఘం ఎన్నిసార్లు చెప్పినా, రాహుల్ గాంధీ ఇంకా దేశంలోని వ్యవస్థలను తప్పుపట్టే పనిలోనే ఉన్నారని మండిపడింది.

మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా ఐక్యసంఘటన విజయం సాధిస్తుందని వివిధ సర్వేలు చెప్పాయి. ఎగ్జిట్ పోల్స్ కూడా ఇంచుమించు ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చాయి. కానీ అనూహ్యంగా బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి మొత్తం 288 సీట్లలో 235 సీట్లు గెలుచుకుంది. ఇందులో ఒక్క బీజేపీకే 132 స్థానాలు రావడం గమనార్హం.

జనగణన జాప్యం కేంద్రం కుట్ర: స్టాలిన్

చెన్నై: దేశంలో జనగణన నిర్వహించనున్నట్లు కేంద్రం చేసిన ప్రకటనపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ స్పందించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని లెక్కలు వేసుకొని కావాలనే జనగణన, నియోజకవర్గాల పునర్విభజనను ఆలస్యం చేస్తోందని ధ్వజమెత్తారు. జనగణన ఆలస్యం దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం పన్నుతున్న దుష్టపన్నాగమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాల హక్కులను నిర్వీర్యం చేస్తోందని స్టాలిన్ విమర్శించారు. జనగణన ఆలస్యం అప్పటికప్పుడు తీసుకొన్న నిర్ణయం కాదని, నియోజకవర్గాల పునర్విభజన ప్రణాళిక యాదృచ్ఛికం కాదని వ్యాఖ్యానించారు. పునర్విభజన వల్ల ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య కొనసాగినా... 848కి పెంచినా జనాభాను నియంత్రించిన రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుందని పునరుద్ఘాటించారు.

కేజీ సుగర్ ఐదు వేలు, ఆయిల్ నాలుగు వేలు

(మొదటిపేజీ తరువాయి)

అక్రమంగా, అన్యాయంగా దాడులు చేస్తుందని పలస్తీనియన్లు ఇజ్రాయిల్‌ను ప్రశ్నిస్తున్నారు. పలస్తీనియన్ల వాదనలకు పూర్తి వ్యతిరేకంగా... హమాస్ చర్యల వల్లే తాము దాడులు చేస్తున్నట్లు ఇజ్రాయిల్ చెబుతోంది.

సోషల్‌మీడియాలో పోస్టులో తెలిపిన వివరాల ప్రకారం...పిల్లలు తినే పార్లే జి బిస్కెట్లు రూ.2,400, లీటర్ వంట నూనె రూ.4,177, కిలో చక్కెర రూ.4,914 పలుకుతోంది. కిలో పాలపొడి రూ.860, కిలో గోదుమ పిండి రూ.1,474, కిలో పాకెట్ ఉప్పు రూ.491, కిలో బెండకాయలు రూ.1,106, కిలో బాతు మాంసం రూ.737, కిలో టమాటా రూ.737, కిలో ఉల్లిపాయలు రూ.4,423, కిలో పొటాటో రూ.1,966, కిలో వంకాయలు రూ.860, కిలో నిమ్మకాయలు రూ. 1,474, కిలో పప్పుధాన్యాలు రూ.860, కప్పు కాఫీ రూ.4,423, ఒక బాక్సు మేక మాంసం రూ.4,914 పలుకుతున్నాయి. వీటిల్లో అమ్ముడుపోయిన వస్తువులు మళ్లీ అక్కడ మార్కెట్‌కి రాలేదు. వస్తువులు కూడా మార్కెట్లో అందుబాటులో లేవు.

భారత్‌లో బాగా తగ్గిన పేదరికం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలు ఉంటే... 2022 నాటికి 33.66 మిలియన్ల మందికి తగ్గారు. గడచిన 11 ఏళ్లలో గ్రామీణ తీవ్ర పేదరికం 18.4 శాతం నుండి 2.8 శాతానికి తగ్గింది. పట్టణ తీవ్ర పేదరికం 10.7 నుంచి 1.1 శాతానికి తగ్గింది. బహుముఖ పేదరికపు సూచిక (ఎంపీఐ) 2005-06లో 53.8 శాతంగా ఉంది. 2019-21 నాటికి 16.4 శాతానికి, 2022-23లో 15.5 శాతానికి తగ్గిందని ప్రపంచబ్యాంకు నివేదిక తెలిపింది.

పీఎం ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, జనధన్ యోజన, ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాలతోపాటు గృహ నిర్మాణం, ఇంధనం, బ్యాంకింగ్, ఆరోగ్య సంరక్షణకు సంబంధించి చర్యలు తీసుకోవడం వల్లే పేదరికం తగ్గిందని ప్రపంచబ్యాంకు పేర్కొంది.

బీజేపీ కూటమిలోకి పీఎంకే, డీఎండీకే

చెన్నై: బీజేపీ కూటమిలోకి పీఎంకే, డీఎండీకే వస్తాయనే నమ్మకం ఉందని బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం మదురై ఒత్తకడైలో జరగనున్న బీజేపీ సమావేశానికి హాజరవుతారు. సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను నయినార్ నాగేంద్రన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అమిత్ షా ఆదివారం మీనాక్షి అమ్మవారిని దర్శించుకుంటారని, అనంతరం రాష్ట్ర నాయకుల సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. మదురైలో అమిత్ షా పాల్గొనే సమావేశంలో కూటమి పార్టీలు పాల్గొనడం లేదన్నారు. అమిత్‌షా-అన్బుమణి భేటీపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. సామరస్యం అనే విషయమై తమకు నమ్మకం ఉందన్నారు. కానీ, రాందాస్-అన్బుమణి మధ్య జరుగుతున్న సామరస్య చర్చలతో తమకెలాంటి సంబంధం లేదన్నారు. డీఎంకేకు షా అంటే భయమని, మహారాష్ట్రలో బీజేపీ అధికారం చేపట్టడం వెనుక కేంద్రమంత్రి అమిత్ షా కృషి ఎంతో ఉందని నాగేంద్రన్ గుర్తు చేశారు.

4 శాతం వడ్డీకే రూ.3 లక్షల రుణం

(మొదటిపేజీ తరువాయి)

వ్యవసాయ అవసరాలు తీర్చుకునేందుకు ఉపయోగపడుతున్నట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకూ 465 లక్షలకు పైగా దరఖాస్తులు ఆమోదం పొందగా... రూ.5.7 లక్షల కోట్ల రుణాలు ఇచ్చినట్లు నిర్మలా సీతారామన్ వెల్లడించారు. రైతులు సకాలంలో ఈ రుణం తిరిగి చెల్లిస్తే... కేవలం 4 శాతం వడ్డీ రేటుతో రూ.3 లక్షల వరకు రుణం పొందవచ్చని తెలిపారు. సకాలంలో రుణ చెల్లింపునకు 3 శాతం అదనపు ప్రోత్సాహక వడ్డీ రాయితీ కూడా అందిస్తామన్నారు. దీని ఫలితంగా అన్నదాతలకు వడ్డీ రేటు 4 శాతానికి తగ్గుతుంది. ఈ నేపథ్యంలో ప్రతి రూ.లక్ష రుణంపై రైతులు ఏడాదికి రూ.9 వేల వడ్డీని ఆదా చేసుకుంటారు. ఈ స్కీమ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతో కూడిన కేసీసీ రుణ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచింది. దీంతో దాదాపు 7.7 కోట్ల రైతులు ప్రయోజనం పొందుతున్నారు.

ఎన్నికల సంఘాన్ని కించపరచడం సరికాదు

(మొదటిపేజీ తరువాయి)

సమయంలో రాజకీయ పార్టీలు నియమించిన వేలాది మంది ప్రతినిధులకు చెడ్డపేరు తెస్తుందని, ఈ భారీ కసరత్తు కోసం అవిశ్రాంతంగా పనిచేసే లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిని నిరుత్సాహపరుస్తుందని ఆ వర్గాలు తెలిపాయి. మహారాష్ట్ర ఓటర్ల జాబితాపై లేవనెత్తిన ఆధారాలు లేని ఆరోపణలు చట్ట నియమాలకు అవమానకరమని పేర్కొన్నాయి.

దిల్లీ సీఎంను బెదిరించిన వ్యక్తి అరెస్టు

న్యూఢిల్లీ: దిల్లీ సీఎం రేఖా గుప్తాను చంపేస్తామంటూ ఇటీవల బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని పోలీసులు శనివారం అరెస్టు చేశారు. అతడిని శ్లోక్ త్రిపాఠిగా గుర్తించారు. అతడో దుష్టుడు అని తెలిసింది. తరుచూ అతడు తన పేర్లను మారుస్తుంటాడని పోలీసులు వెల్లడించారు. అతడిని స్పెషల్ సెల్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ నుంచి 112 ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ ద్వారా గురువారం రాత్రి బెదిరింపులకు పాల్పడ్డాడు. దిల్లీ పోలీసులకు ఘజియాబాద్ పోలీసులు అలర్ట్ చేశారు. పంచవటి కాలనీకి పోలీసుల బృందాన్ని పంపించారు. అయితే అక్కడ నుంచి నిందితుడు తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు ఘజియాబాద్ ఏసీపీ తెలిపారు.

తేజస్వికి తృటిలో తప్పిన ప్రమాదం

పాట్నా : రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ) అగ్ర నాయకుడు, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌కు తృటిలో తీవ్ర ప్రమాదం తప్పింది. బీహార్‌లోని వైశాలి జిల్లాలో శనివారం తెల్లవారుజామున వేగంగా వస్తున్న ట్రక్కు... ఆయన కాన్వాయ్‌లోని రెండు వాహనాలను ఢీకొట్టగా, ముగ్గురు భద్రతా సిబ్బంది గాయపడ్డారని, తేజస్వి యాదవ్‌కు ఎటువంటి గాయాలు కాలేదని పోలీసులు తెలిపారు. గోరౌల్ సమీపంలోని పాట్నా-ముజఫర్‌పూర్ జాతీయ రహదారిపై టీ విరామం కోసం యాదవ్ కాన్వాయ్ అర్ధరాత్రి 12.30 గంటల ప్రాంతంలో ఆ ప్రమాదం జరిగిందన్నారు. వారు మాధేపురా నుంచి పాట్నాకు తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగిందని అధికారి తెలిపారు. 'ఈ ప్రమాదంలో యాదవ్ సురక్షితంగా బయటపడ్డారు. ముగ్గురు భద్రతా సిబ్బంది గాయపడగా వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వారి పరిస్థితి స్థిరంగా ఉంది. యాదవ్ కూడా ఆసుపత్రిని సందర్శించి గాయపడిన సిబ్బంది పరిస్థితి గురించి ఆరా తీశారు' అని పోలీసు అధికారి తెలిపారు. ఆసుపత్రిలో విలేకరులతో తేజస్వి యాదవ్ మాట్లాడుతూ 'మేము మాధేపుర నుంచి పాట్నాకు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గోరౌల్ సమీపంలో టీ బ్రేక్ కోసం ఆగి ఉన్నాము. వేగంగా వస్తున్న ట్రక్కు నా కాన్వాయ్‌లోని రెండు వాహనాలను ఢీకొట్టింది. ముగ్గురు భద్రతా సిబ్బంది గాయపడ్డారు. నేను వెంటనే జిల్లా పోలీసులకు, పాలనా యంత్రాంగానికి సమాచారం అందించాను.

ఈ ప్రమాదం నా వాహనానికి కేవలం ఐదు అడుగుల దూరంలోనే జరిగింది' అని తెలిపారు. పోలీసులు ట్రక్ డ్రైవర్‌ను అరెస్టు చేసి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారని అధికారి తెలిపారు.

THE VISAKHAPATNAM COOPERATIVE BANK LTD.,

(Regd. No. MSCS/CR/1101/2014) VISAKHAPATNAM **(MULTI STATE COOPERATIVE URBAN BANK)**

BALANCE SHEET AS AT 31st MARCH 2025

PARTICULARS	SCH.	As on 31-03-2025 (Current Year)	As on 31-03-2024 (Previous Year)
CAPITAL AND LIABILITIES			
Capital	1	389 58 29 537.00	352 64 10 960.00
Reserves & Surplus	2	346 98 61 232.69	316 45 72 337.01
Deposits	3	4354 72 88 819.23	4148 30 25 422.58
Borrowings (LTD Deposits)	4	48 46 22 139.00	48 73 51 263.00
Other Liabilities and Provisions	5	241 32 79 431.10	250 12 50 429.46
TOTAL		**5381 08 81 159.02**	**5116 26 10 412.05**
ASSETS			
Cash and Balances with Reserve Bank of India	6	28 30 18 461.00	33 46 77 230.00
Balances with Banks and Money at Call and Short Notice	7	195 00 05 835.65	187 34 93 271.05
Investments	8	1579 71 49 673.76	1561 77 66 906.51
Advances	9	3436 47 20 332.08	3199 24 42 309.17
Fixed Assets	10	44 90 40 647.95	34 82 75 913.29
Other Assets	11	96 69 46 208.58	99 59 54 782.03
TOTAL		**5381 08 81 159.02**	**5116 26 10 412.05**
Contingent Liabilities	12	16 18 83 952.95	12 68 79 480.86

PROFIT & LOSS ACCOUNT FOR THE YEAR ENDED 31st MARCH 2025

PARTICULARS	SCH.	As on 31-03-2025 (Current Year)	As on 31-03-2024 (Previous Year)
I INCOME			
Interest	13	444 21 77 939.51	441 41 67 941.75
Other Income	14	18 44 60 887.50	12 94 47 292.88
TOTAL		**462 66 38 827.01**	**454 36 15 234.63**
II EXPENDITURE			
Interest	15	292 28 17 717.05	264 73 10 140.67
Operating Expenses	16	73 86 39 470.07	65 62 59 215.72
Provisions and contingencies	17	24 74 93 021.00	36 21 30 890.20
TOTAL		**390 89 50 208.12**	**366 57 00 246.59**
III PROFIT			
Net Profit for the year		71 76 88 618.89	87 79 14 988.04
Profit brought forward		-	-
TOTAL		**71 76 88 618.89**	**87 79 14 988.04**
IV APPROPRIATIONS			
Transfer to Statutory Reserves (25%)		17 94 22 155.00	21 94 78 747.00
Transfer to Unforeseen Losses (10%)		7 17 68 862.00	8 77 91 499.00
Transfer to Cooperative Education Fund (1%)		71 76 886.00	87 79 150.00
Transfer to Cooperative Rehabilitation, Reconstruction & Development Fund (1%)		71 76 886.00	87 79 150.00
Transfer to IFR		0.00	0.00
Transfer to Bad debts reserve		0.00	0.00
Transfer to Proposed Dividend		0.00	38 79 77 980.00
Transfer to Other		0.00	15 50 00 000.00
Balance Available after Statutory appropriations / Balance Carried to Balance Sheet		45 21 43 829.89	1 01 08 462.04
TOTAL		**71 76 88 618.89**	**87 79 14 988.04**
Significant Accounting Policies	18		
Notes to Accounts	19		

The schedules referred to above form an integral part of the Balance Sheet and Profit & Loss Account.
For and on behalf of the Board of Directors of The Visakhapatnam Cooperative Bank Ltd.

Sd/-CH. Raghavendra Rao, *Chairman* — Sd/-A. Rama Krishna Rao, *Executive Director* — Sd/-U. Parvathi Devi, *Director* — Sd/-V.V.B. Varalakshmi, *Chief Executive Officer-I/C*

Date : 10th May 2025, Place : Visakhapatnam

For **M/s. RAO AND KUMAR**
Chartered Accountants
Sd/-**CA. C.M. RAVI PRASAD**, *Partner*
FRN No. 003089S, Membership No. 211322
UDIN : 25211322BMJBRM3893

SCHEDULES TO BALANCE SHEET AND PROFIT & LOSS ACCOUNT

PARTICULARS	As on 31-03-2025 (Current Year)	As on 31-03-2024 (Previous Year)
SCHEDULE 1 - SHARE CAPITAL		
I) Authorised Capital		
Regular Members Rs. 1,00,00,000/- Shares of Rs. 500/- each	**500 00 00 000.00**	**500 00 00 000.00**
Associate Members & Nominal Members 1,00,000/- Shares of Rs. 5/- each	**5 00 000.00**	**5 00 000.00**
II) Subscribed Capital		
i) Share Capital - Regular Members	389 54 71 500.00	352 60 91 000.00
ii) Share Capital - a) Associate Members	3 58 037.00	3 19 960.00
Total	**389 58 29 537.00**	**352 64 10 960.00**
SCHEDULE 2 - RESERVES & SURPLUS		
I **Statutory Reserves**		
Opening Balance	197 12 69 240.26	166 39 84 994.26
Additions during the year	25 44 81 045.00	30 72 84 246.00
Deductions during the Year	0.00	0.00
TOTAL (I)	**222 57 50 285.26**	**197 12 69 240.26**
II **Revenue and Other Reserves**		
Opening Balance	44 94 70 179.46	38 41 19 934.11
Additions during the year	24 23 20 284.74	15 45 46 853.35
Deductions during the Year	3 86 56 823.95	8 91 96 608.00
TOTAL (II)	**65 31 33 640.25**	**44 94 70 179.46**
III **Balance in Profit & Loss account**	**59 09 77 307.18**	**74 38 32 917.29**
GRAND TOTAL: (I+II+III)	**346 98 61 232.69**	**316 45 72 337.01**
SCHEDULE 3 - DEPOSITS		
I **Demand Deposits**		
i. From Banks	0.00	0.00
ii. From Others	24 86 21 994.87	28 59 79 770.85
	24 86 21 994.87	**28 59 79 770.85**
II **Savings Bank Deposits**	731 29 56 453.60	740 28 16 993.07
	731 29 56 453.60	**740 28 16 993.07**
III **Term Deposits**		
i. From Banks	0.00	0.00
ii. From Others	3598 57 10 370.76	3379 42 28 658.66
	3598 57 10 370.76	**3379 42 28 658.66**
GRAND TOTAL: (I+II+III)	**4354 72 88 819.23**	**4148 30 25 422.58**
SCHEDULE 4 - BORROWINGS		
I Reserve Bank of India	0.00	0.00
II Other Banks	0.00	0.00
III Other Institutions & Agencies	0.00	0.00
IV Others (Long Term Deposits)	48 46 22 139.00	48 73 51 263.00
GRAND TOTAL (I+II+III+IV)	**48 46 22 139.00**	**48 73 51 263.00**
SCHEDULE 5 - OTHER LIABILITIES & PROVISIONS		
I Bills Payable	75 21 997.49	1 96 66 899.07
II Inter-Office Adjustment (Net)	0.00	0.00
III Interest Accrued	5 40 44 526.00	4 83 42 246.00
IV Others (Including Provisions)	235 17 12 907.61	243 32 41 284.39
GRAND TOTAL: (I+II+III+IV)	**241 32 79 431.10**	**250 12 50 429.46**
SCHEDULE 6 - CASH BALANCES		
I Cash on Hand	23 09 18 461.00	28 26 77 230.00
II Balance with Reserve Bank of India		
a) In Current Account	5 21 00 000.00	5 20 00 000.00
b) In Other Accounts	0.00	0.00
GRAND TOTAL: (I+II)	**28 30 18 461.00**	**33 46 77 230.00**
SCHEDULE 7 - CURRENT DEPOSITS/ BALANCES WITH BANKS AND MONEY AT CALL AND SHORT NOTICE		
I Balances with Banks		
a) In Current Account	195 00 05 835.65	187 34 93 271.05
b) In Other Accounts	0.00	0.00
II Money at Call and Short Notice		
a) With Banks	0.00	0.00
b) With Other Institutions	0.00	0.00
GRAND TOTAL: (I+II)	**195 00 05 835.65**	**187 34 93 271.05**
SCHEDULE 8 - INVESTMENTS		
I Government Securities	1106 06 15 379.86	1197 75 04 981.61
II Other Approved Securities	0.00	0.00
III Shares	87 93 213.00	87 93 213.00
IV Debentures and Bonds	0.00	0.00
V Subsidiaries &/or Joint Ventures	0.00	0.00
VI Others	472 77 41 080.90	363 14 68 711.90
GRAND TOTAL: (I+II+III+IV+V+VI)	**1579 71 49 673.76**	**1561 77 66 906.51**
SCHEDULE 9 - ADVANCES		
I i. Bills Purchased and Discounted	0.00	0.00
ii. Cash credits, Overdrafts and Loans repayable on Demand	1262 63 02 821.75	1062 49 96 948.10
iii. Term loans	2173 84 17 510.33	2136 74 45 361.07
	3436 47 20 332.08	**3199 24 42 309.17**
II i. Secured by Tangible assets	3240 12 58 061.35	3017 32 80 241.78
ii. Covered by bank/Government Guarantees	0.00	0.00
iii. Unsecured	196 34 62 270.73	181 91 62 067.39
	3436 47 20 332.08	**3199 24 42 309.17**
III i. Priority Sectors	2395 09 17 169.62	2277 84 17 053.37
ii. Public Sector	0.00	0.00
iii. Banks	0.00	0.00
iv. Others	1041 38 03 162.46	921 40 25 255.80
	3436 47 20 332.08	**3199 24 42 309.17**

PARTICULARS	As on 31-03-2025 (Current Year)	As on 31-03-2024 (Previous Year)
SCHEDULE 10 - FIXED ASSETS		
I **Premises**		
a **Land**		
At Cost as on 01-04-2024	12 67 53 959.00	6 47 32 499.00
Additions During the year	4 80 16 725.00	6 20 21 460.00
Deductions During the year	0.00	0.00
Total (a)	**17 47 70 684.00**	**12 67 53 959.00**
b **Buildings**		
At Cost as on 01-04-2024	19 22 21 501.59	18 83 83 337.60
Additions During the year	1 95 75 007.44	38 38 163.99
Deductions During the year	0.00	0.00
	21 17 96 509.03	**19 22 21 501.59**
Less: Depreciation	11 59 46 717.23	10 52 96 738.23
Total (b)	**9 58 49 791.80**	**8 69 24 763.36**
Total I (a+b)	**27 06 20 475.80**	**21 36 78 722.36**
II **Other Fixed Assets (Incl. Furniture and Fixtures)**		
At Cost as on 01-04-2024	37 16 94 734.30	35 04 12 486.64
Additions During the year	6 96 09 888.12	2 14 12 747.66
Deductions During the year	23 42 093.00	1 30 500.00
	43 89 62 529.42	**37 16 94 734.30**
Less: Depreciation	26 25 08 400.07	23 70 97 543.37
Total II	**17 64 54 129.35**	**13 45 97 190.93**
III Capital Work in Progress	19 66 042.80	0.00
Total (I + II + III)	**44 90 40 647.95**	**34 82 75 913.29**
SCHEDULE 11 - OTHER ASSETS		
I Inter - Office Adjustments (net)	0.00	0.00
II Interest Accrued	33 68 83 843.14	31 67 81 378.55
III Tax paid in advance/Tax deducted at source	17 68 70 943.11	25 40 08 158.58
IV Stationery and Stamps	31 25 280.00	26 42 884.00
V Non-banking assets acquired in Satisfaction of Claims	83 66 750.00	83 66 750.00
VI Others	44 16 99 392.33	41 41 55 610.90
TOTAL (I+II+III+IV+V+VI)	**96 69 46 208.58**	**99 59 54 782.03**
SCHEDULE 12 - CONTINGENT LIABILITIES		
I Guarantees given on behalf of Constituents	3 49 26 841.00	1 08 26 841.00
II Other Items for Which Bank is Contingently Liable (DEAF)	12 69 57 111.95	11 60 52 639.86
TOTAL (I+II)	**16 18 83 952.95**	**12 68 79 480.86**
SCHEDULE 13 - INTEREST EARNED		
I Interest / Discount On Advances / Bills	328 60 44 715.14	328 89 27 606.52
II Income On Investments	83 71 19 576.37	87 96 05 373.83
Less: Amortization of Premium on HTM Category Investments	- 15 33 949.00	- 15 57 703.00
III Interest on balances with RBI and Other Inter-bank funds	31 35 39 612.00	23 79 65 374.40
IV Others	70 07 985.00	92 27 290.00
TOTAL : (I+II+III+IV)	**444 21 77 939.51**	**441 41 67 941.75**
SCHEDULE 14 - OTHER INCOME		
I Commission, Exchange and Brokerage	1 81 18 904.57	1 88 47 988.23
II Profit on Sale of Investments	1 47 09 473.00	0.00
Less: Loss on Sale of Investments	- 64 56 147.75	- 39 24 671.00
III Profit on Revaluation of Investments	0.00	0.00
Less: Loss on Revaluation of Investments	0.00	0.00
IV Profit on Sale of assets	66 77 681.15	26 477.00
Less: Loss on Sale of assets	- 41 235.85	0.00
V Miscellaneous Income	15 14 52 212.38	11 44 97 498.65
TOTAL : (I+II+III+IV+V)	**18 44 60 887.50**	**12 94 47 292.88**
SCHEDULE 15 - INTEREST EXPENDED		
I Interest on Deposits	292 27 96 654.69	264 72 85 864.78
II Interest on RBI/Inter-bank borrowings	21 062.36	24 275.89
GRAND TOTAL : (I + II)	**292 28 17 717.05**	**264 73 10 140.67**
SCHEDULE 16- OPERATING EXPENSES		
I Payments and Benefits to Employees	31 80 30 864.08	28 71 38 107.70
II Rents , Taxes & Lighting	5 09 78 594.13	5 17 65 805.46
III Printing and Stationary	1 95 39 968.24	1 83 20 193.14
IV Advertisement and Publicity	41 47 123.30	38 14 427.64
V Depreciation	3 78 51 356.00	3 13 39 121.00
VI Directors Allowances	40 52 925.10	41 32 106.00
VII Auditors' Fees And Taxes related Expenses	42 88 175.00	28 72 970.00
VIII Law Charges	62 89 303.00	45 20 429.61
IX Postage & Telephone	21 95 879.82	16 04 984.52
X Repairs and Maintenance	1 27 86 388.49	1 29 95 401.34
XI Insurance	9 04 15 143.48	8 10 41 561.69
XII All Other Expenditure	18 80 63 749.43	15 67 14 107.62
GRAND TOTAL : (I to XII)	**73 86 39 470.07**	**65 62 59 215.72**
SCHEDULE 17 - PROVISIONS & CONTINGENCIES		
Provision for Income Tax	15 85 00 000.00	25 04 33 715.20
Provision for Standard Assets	82 35 000.00	75 00 000.00
Provision for Loans (NPA)	1 00 00 000.00	0.00
Overdue Interest Reserve	- 55 343.00	55 343.00
Provision for Gratuity	1 02 96 006.00	1 96 22 759.00
Provision for Bonus/Ex-gratia to Staff	3 40 00 000.00	4 08 95 053.00
Provision for Technology Upgradation	50 00 000.00	50 00 000.00
Fund for Implementation of IT/ Cyber Security Project	0.00	2 25 00 000.00
Povision for leave encashment	2 06 42 108.00	1 61 24 020.00
Other Provisions	8 75 250.00	0.00
Total	**24 74 93 021.00**	**36 21 30 890.20**

3. INVESTMENTS - a) Composition of Investment Portfolio

(Amount in Rs. Crore)

PARTICULARS	Held to Maturity 31-3-2025	Held to Maturity 31-3-2024	Available for Sale 31-3-2025	Available for Sale 31-3-2024	Held for Trading 31-3-2025	Held for Trading 31-3-2024	Total Investments 31-3-2025	Total Investments 31-3-2024	Less: Prov. for non-performing Investments 31-3-2025	Less: Prov. for non-performing Investments 31-3-2024	Less: Prov. for depreciation and NPI 31-3-2025	Less: Prov. for depreciation and NPI 31-3-2024	Net 31-3-2025	Net 31-3-2024
Investments in India														
Government Securities	966.18	932.96	139.88	264.79	0.00	0.00	1106.06	1197.75	0.00	0.00	0.00	0.00	1106.06	1197.75
Other Approved Securities	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0
Shares	0	0	0.88	0.88	0	0	0.88	0.88	0	0	0.51	0.51	0.37	0.37
Debentures and Bonds	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0
Subsidiaries and/or joint ventures	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0
Others	472.77	363.15	0	0	0	0	472.77	363.15	9.91	9.91	0	0	462.86	353.24
Total investments in India	1438.95	1296.11	140.76	265.67	0	0	1579.71	1561.78	9.91	9.91	0.51	0.51	1569.29	1551.36
Investments outside India	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0	0
ప్రపంచంలోనే అత్యధిక ధనాన్ని అప్పు తీసుకుంటారు. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడానికి ట్రంప్ శ్రద్ధపెట్టారు. నాటో నుంచి ప్రభుత్వ వ్యయాన్ని గణనీయంగా తగ్గించడానికి సిద్ధపడ్డారు. వాతావరణ మార్పు సంస్థ, బహుళపక్ష వాణిజ్యవ్యవస్థ మొదలైన వాటినుంచి ఉపసంహరించుకునేందుకు కూడా వెనుకాడలేదు. ఇందుకు పెద్ద కారణాలు కూడా లేవు. అతిపెద్ద కాలుష్యాన్ని విడుదల చేస్తూ నియమ రహితమైన వాతావరణ పరిస్థితులకు ట్రంప్ బాధ్యులవుతున్నారు. అభివృద్ధిచెందిన దేశాలు అత్యధిక కాలుష్యాన్ని కలిగిస్తున్నాయి. వాయు కాలుష్యం కారణంగా ఎండలు మండిపోతున్నాయి. రెండు ధ్రువప్రాంతాలలో మంచు వేగంగా కరిగి పోతోంది. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో నీటి వనరుల స్థాయి పెరిగి సముద్రతీర ప్రాంతాల్లో ప్రజలు జీవనానికిసైతం ముప్పు కలుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయానికి ముప్పు కలుగుతోంది. తప్పనిసరి నీటి అవసరం ఉన్నప్పుడు మాత్రం వర్షాలు ఉండటంలేదు. కాలుష్యం పెరుగుతుండటంతో అలవికాని వ్యాధులు పెచ్చుమీరుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు ప్రపంచవ్యాప్తంగా మెరుగైన సామాజిక ఆరోగ్యాన్ని కోల్పోతున్నారు.ఈ తరుణంలో అమెరికా ఇతర ప్రపంచ దేశాలకు దూరంగా వెళ్లగలదా? ప్రపంచ ఆరోగ్యసంస్థను కూడా అమెరికా పెద్దగా గుర్తించడంలేదు.

రెండో ప్రపంచయుద్ధం తరువాత (1939-45) కంప్యూటర్లు, రోబోట్‌లు ఎక్కువ ఉత్పత్తి జరిగింది. స్వయంచాలక యంత్రాలు రావడంతో తక్కువమందికి పనులు లభించాయి. కార్మికులకు వేతనాలు చెల్లించనవసరం లేకపోవడంతో ఆయా ఉత్పత్తుల యాజమాన్యాలకు లాభాలు పెరిగాయి. అభివృద్ధిచెందిన దేశాలకు అనేక

యూరోపియన్ యూనియన్ అమెరికాపైన ఆధారపడబోమని, స్వతంత్రంగా ఉంటామని ప్రకటించింది. కొన్ని నెలలు చైనా అమెరికాతో సుంకాల విషయంలో తలపడింది. పోరాటానికి తామువెనుకాడబోమని చైనా ఆ తరువాత ప్రకటించింది. అమెరికా చైనా వస్తువులపైన 145శాతం సుంకాలను విధించింది. అనంతరం సుంకాలను 115శాతం నుంచి 30శాతానికి తగ్గించారు.

ఉత్పత్తుల అవసరం ఏర్పడింది. ఈ దేశాలు ప్రపంచంలోని అన్ని మార్కెట్లకు చేరుతున్నాయి. ఆనాడు అతి తక్కువ పన్నులను విధించారు. అందువల్ల ఎగుమతులకు పెద్ద ఆటంకాలులేవు. దీనిని బహుళపక్ష స్వేచ్ఛా వాణిజ్యవ్యవస్థ అని అభివర్ణించారు. సుంకాలులేని వాణిజ్యవ్యవస్థ ఉన్నప్పట కీ అభివృద్ధిచెందిన పెట్టుబడీదారీ దేశాలు ప్రపంచమార్కెట్‌ను అధిగమించాయి. 1994లో ఆనాటి అమెరికా అధ్యక్షుడు క్లింటన్ చిన్నచిన్న దేశాలను బెదిరించాడు. ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యుటీఓ) లో చిన్నచిన్న దేశాలు చేరకపోతే వాటిపైన వాణిజ్య ఆంక్షలను విధిస్తామని బెదిరించాడు. చైనాతో సహా చిన్నచిన్న దేశాలకు తక్కువ ఆదాయం గల పేద దేశాలలో మార్కెట్‌లను ఆక్రమించుకునేందుకు అమెరికాకు అవకాశం కలగలేదు. అంతేకాదు, అమెరికాకు వ్యతిరేకంగా మిగులు ఆదాయాన్ని చిన్న దేశాలు సంపాదించాయి. ఇప్పటికీ నిరంతరాయంగా లోటు బడ్జెట్‌ను కొనసాగిస్తున్నది. ఈ నేపథ్యంలో ట్రంప్ ఆగ్రహానికి గురవుతున్నారు.

సుంకాలు విధించి వసూలు చేయడానికి పూనుకోవడంతో అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి. అవి 1.సుంకాల నుంచి కొంత వెసులుబాటు పొందడానికి అమెరికాతో చర్చలు జరిపేందుకు అనేక చిన్న దేశాలు సిద్ధపడ్డాయి. 2. ఇండియా ఈ అంశంపై మౌనంగానే ఉంది. ఫలితంగా అనిశ్చితిలో కొనసాగింది. ఇటీవల భారతప్రభుత్వం చైనా వస్తువులను బహిష్కరించే అవకాశం ఉందని తెలిపింది. అయితే దీన్ని అమలు చేయడానికి బదులు చెప్పడం సులువే. విద్యుత్ టర్బయిన్‌లను చైనా ఉత్పత్తి చేస్తుంది. మోటార్‌సైకిళ్ల ఉత్పత్తి కంపెనీ చైర్మన్ ఒకరు చైనా పరికరాలు మంచి నాణ్యతగలవి. సాంకేతికంగా మెరుగైనవి. వ్యాపార పద్ధతులు కూడా చాలు మేలుగాఉంటాయి. అందువల్ల ఈ ఫ్రేమ్‌వర్క్‌ను మార్పు చేయవలసిన అవసరం లేదు అన్నారు. ఈ కారణాల వలన ఇండియా పరిశ్రమ చైనా సాంకేతికతపై ఆధారపడి ఉంటోంది. అమెరికా ఆర్థికవ్యవస్థ ప్రపంచ పెట్టుబడీదారీ వ్యవస్థకు చిహ్నం. అమెరికా 30.51 ట్రిలియన్ డాలర్లు జీడీపీని నమోదు చేస్తుండగా, ఇండియా జీడీపీ 4.18 ట్రిలియన్ డాలర్లు మాత్రమే. అంటే ఇండియా కంటే 7.3శాతం జీడీపీని అమెరికా పొందుతోంది. అమెరికా 98.27 లక్షల చదరపు కిలోమీటర్లు ఉండగా, ఇండియా 3.2లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణం మాత్రమే కలిగిఉంది. 3శాతం భూ విస్తీర్ణం అధికంగా ఉంది. అమెరికా జనాభా 34.01కోట్లుకాగా, ఇండియా జనాభా 143.81 కోట్లు. అంటే అమెరికా కంటే ఇండియా 29రెట్లు ఎక్కువ జనాభాకలిగి ఉంది. అమెరికా దేశ విస్తీర్ణం ఎక్కువగా ఉన్నప్పటికీ జనాభా తక్కువ. విశాలప్రాంతంలో వనరులు ఎక్కువగా ఉన్నాయి. అయినప్పటికీ అమెరికా అన్ని దేశాల కంటే అప్పులు కలిగిఉంది.

ఈ నేపథ్యంలోనే ట్రంప్ సుంకాలపేరుతో అభివృద్ధి ఆలోచన చేశారు. ప్రభుత్వ రుణం తగ్గించే అవకాశం సుంకాలవల్ల కలగదు. సుంకాలు వసూలు చేసినా రుణం లేకుండాపోదు. నూతన పరిస్థితుల్లో వాణిజ్య భాగస్వాములకు సహాయపడటం జరగదు. ద్రవ్యపరమైన, వాణిజ్యం, వ్యవసాయం, పరిశ్రమలు నూతన పరిస్థితులకు అనుగుణంగా మారబోవు. యూరోపియన్ యూనియన్ అమెరికాపైన ఆధారపడబోమని, స్వతంత్రంగా ఉంటామని ప్రకటించింది. కొన్ని నెలలు చైనా అమెరికాతో సుంకాల విషయంలో తలపడింది. పోరాటానికి తామువెనుకాడబోమని చైనా ఆ తరువాత ప్రకటించింది. అమెరికా చైనా వస్తువులపైన 145శాతం సుంకాలను విధించింది. అనంతరం సుంకాలను 115శాతం నుంచి 30శాతానికి ట్రంప్ తగ్గించారు. ఇంతవరకు ట్రంప్ చేసిన ప్రకటనలు ప్రపంచ ఆర్థిక సంస్థలు, ఏజన్సీలు అంటే డబ్ల్యుటీఓ, నాటోలకు, వాతావరణానికి హాని కలగచేస్తాయి. అమెరికాకు 192 ద్వైపాక్షిక ఒప్పందాలు ఉన్నాయి. ఇండియాకు కూడా 192 ఒప్పందాలు ఏర్పాటు చేసుకోవాలి. అన్ని దేశాలు కూడా ఇదే విధమైన ఒప్పందాలు చేసుకున్నట్లయితే అమెరికాతో తలపడవచ్చు. ప్రతి ఒప్పందంలోను కొన్ని రహస్య క్లాజులు ఉంటాయి. రెండు దేశాల మధ్య కుదరిన ఒప్పందాల రహస్యాలు మూడో దేశానికి తెలియవు. అమెరికాతో ఒప్పందాలు కలిగిన అట్లాంటిక్, పసిఫిక్ దేశాలు అమెరికా నుంచి సహాయాన్ని కోరవచ్చు. అందుకు అమెరికా తిరస్కరించడానికి లేదు. వ్యవసాయ రంగానికి అమెరికా అధిక సబ్సిడీలను ఇస్తుంది. ప్రసిద్ధి చెందిన హార్వర్డ్ యూనివర్సిటీతో తగువ పెట్టుకున్నాడు. అనేకమంది విదేశీ విద్యార్థులు ఈ యూనివర్సిటీకి వస్తున్నారని వారికి స్వేచ్ఛాయుతమైన ఆలోచనలు, భావవ్యక్తీకరణలు ఉంటాయని ట్రంప్ అన్నారు. యూనివర్సిటీ ట్రంప్ పైన కోర్టుకు వెళ్లింది. అనేక శతాబ్దాలుగా అమెరికా ప్రజాస్వామ్యానికి, సామ్రాజ్య వాద వ్యతిరేకతకు, నిరంకుశ సమాజానికి వ్యతిరేకమైనదిగా పేరు కలిగిఉంది. మళ్లీ అమెరికా గొప్పదేశంగా తయారు చేస్తానన్న ట్రంప్ సుంకాల విధింపునకు పూనుకున్నాడు. కెనడాను పూర్తిగా తమ దేశంలో కలుపుకుంటానని ట్రంప్ చెబుతున్నాడు. వ్యూహాత్మక కారణాలద్వారా గ్రీన్‌లాండ్ తమకు అప్పగించాలని, గాజా స్ట్రిప్‌లో ప్రజలను తరిమివేయడమేకాక, ఇజ్రాయిల్ ద్వారా 55వేల మందికిపైగా ప్రజలను పొట్టన పెట్టుకున్నారు. గాజాను ఖాళీచేయించిన తరువాత అక్కడ రిసార్టులను నిర్మించుకునేందుకు నిర్ణయించాడు. ట్రంప్ నిర్ణయాలన్నీ అలజడి సృష్టించేవిగానే ఉన్నాయి.

ప్యాసింజర్ రైళ్ల పునరుద్ధరణ ఎప్పుడు?



కె. రామాంజనేయులు

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

స్వాతంత్ర్యోద్యమ కాలం నుంచి రైళ్లు ప్రజల జీవితాలతో ముడిపడి ఉండేవి. రోడ్డు మార్గాలు, రవాణా సాధనాలు అంతంతమాత్రంగా ఉన్న రోజుల్లో పేద, మధ్య, ఎగువ తరగతి ప్రజలకు ప్రయాణసాధనం రైలు మాత్రమే. దీంతో రైల్వే శాఖ నిరంతరం ప్రజలకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో పనిచేసేది. కాలక్రమేణా ఆధునికత సంతరించుకున్న రైల్వే శాఖ సేవామార్గాన్ని విస్మరించి లాభార్జనే పరమావధిగా పనిచేసున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కరోనా ప్రత్యేక పరిస్థితుల కారణంగా రైళ్లను రద్దు చేసింది రైల్వే శాఖ. పరిస్థితులు మళ్లీ సాధారణ స్థాయికి చేరుకున్నప్పటికీ పాసింజర్ రైళ్లను, నిలిపివేసిన రాయితీలను ఇప్పటికీ పునరుద్ధరించక పోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కరోనా లాక్‌డౌన్ తర్వాత ఇండియన్ రైల్వేస్.. ప్యాసింజర్ రైళ్ల పేర్లను మార్చడం ప్రారంభించింది. ఆ పేర్లకు తగ్గట్టుగా ఛార్జీలు వసూలు చేస్తుండటంతో ఆర్డినరీ ఛార్జీలు పూర్తిగా మాయమయ్యాయి. ప్యాసింజర్ రైళ్లను రద్దుచేసి, వాటిని ఎక్స్‌ప్రెస్‌లుగా మర్చుచేయడంతో పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రయాణం భారంగా మారింది. ఒకనాడు అధికంగా కనిపించే ప్యాసింజర్ రైళ్లు క్రమేణా కనుమరుగయ్యాయనే చెప్పవచ్చు. ఎక్కడో కొన్ని మార్గాల్లో మినహా ప్యాసింజర్ రైళ్లు అనేవి కనిపించని పరిస్థితి నెలకొంది.

కర్నూలు జిల్లాలో మొట్టమొదటి రైలు మార్గం 1870లో ప్రారంభమైంది. ముంబై, చెన్నైను కలుపుతూ ఏర్పడిన ఈ రైలు మార్గం జిల్లాలోని ఆలూరు, ఆదోని, మంత్రాలయం ప్రాంతాల మీదుగా 97 కి.మీ. మేర ఉంటుంది. దీంతో ఎగుమతులు, దిగుమతులకు ఆదోని కేంద్రంగామారి ఈ ప్రాంతానికి రెండో బాంబేగా పేరు వచ్చింది. 1909లో కర్నూలు-డోన్,1930లో కర్నూలు-హైదరాబాద్‌కు రాకపోకలు ప్రారంభమయ్యాయి. బ్రిటిష్ పరిపాలనలోనే ప్రారంభమయిన రైలు మార్గం లో 1921 సెప్టెంబర్ 29న స్వాతంత్ర్య పోరాటం సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ రైలులోనే కర్నూలుకు వచ్చారు. హుబ్లీ నుంచి బళ్లారి, గుంతకల్, డోన్, నంద్యాల మీదుగా గుంటూరు వరకు మీటర్ గేజ్ రైల్వేలైన్ ద్వారా రాకపోకలు ప్రారంభమయి గూడ్స్ రైళ్లు, ప్యాసింజర్ రైళ్లు నడిచాయి. నిరంతరం కరవులతో అల్లాడుతూ అత్యంత వెనుక బడిన రాయలసీమ జిల్లాల్లో ఆనాడు రోడ్డు సౌకర్యం చాలా తక్కువ. ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల సౌకర్యం ప్రధానంగా ప్రజలకు ఉపయోగపడేలా రైల్వేశాఖ రైళ్లను నడిపి ప్రజలను ఆదుకున్నది. దశాబ్దాల క్రితమే హుబ్లీ, గదగ్ నుంచి గుంతకల్, డోన్, నంద్యాల మీదుగా గుంటూరు వరకు, డోన్ నుంచి కర్నూలు వరకు ప్రతిరోజు ఆరు ప్యాసింజర్, గుంటూరు వరకు 6ప్యాసింజర్ రైళ్లు నడిచేవి. గుంటూరు నుంచి హుబ్లీ వరకు, సికింద్రాబాద్ నుంచి బెంగళూరు వరకు, గుంతకల్, డోన్, అనంతపురం, ధర్మవరం, పాకాల మీదుగా తిరుపతి వరకు ఎక్స్‌ప్రెస్ రైళ్లు మీటర్‌గేజ్ లైన్ ద్వారానే గత 50 సంవత్సరాలుగా నడిచాయి. పీవీ నరసింహారావు ప్రధానిగా నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రాతినిత్యం వహించడంతో హుబ్లీ, బెంగళూరు నుంచి గుంతకల్, డోన్, నంద్యాల మీదుగా గుంటూరు, డోన్ నుంచి కర్నూల్ మీదుగా సికింద్రాబాద్ వరకు అప్పటి వరకు మీటర్‌గేజ్‌గా ఉన్న ఈ మార్గం బ్రాడ్‌గేజ్‌గా 1992 తర్వాతనే మారి దేశంలోని అన్ని ప్రాంతాలను కలుపుతూ ప్రజలకు రవాణా సౌకర్యం ఏర్పడింది.

కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం కొనసాగినంత వరకు కేంద్రంలో రైల్వే శాఖ ప్రత్యేకంగా బడ్జెట్ ప్రవేశపెట్టేది ప్రతి ఏటా ఏనాడు రైల్వేలో నష్టాలు లేవు. దీనికి ప్రధాన కారణం రైల్వే శాఖకు వచ్చే ఆదాయం వస్తువుల రవాణా ద్వారానే తప్ప ప్యాసింజర్ రైల్ ద్వారా కాదనేది బహిరంగ సత్యం. ప్రజలు, ప్రజాప్రతినిధులు ముఖ్యంగా పార్లమెంట్ సభ్యుల విజ్ఞప్తుల మేరకు రైల్వే శాఖ ప్రజలకు అనుకూలమైన సమయాల్లో రైలు నడపడం అనేక పర్యాటక ప్రాంతాలను కలుపుతూ ట్రైలర్ నడిపి ప్రజలకు సౌకర్యం కలిగించింది. కానీ బీజేపీ నేతృత్వంలో నరేంద్ర మోదీ అధికారంలో వచ్చిన తర్వాత ప్రజల సౌకర్యంకోసం రైలు నడిపే విధానానికి స్వస్తి చెప్పింది. రైల్వేశాఖ ప్రత్యేక బడ్జెట్ పెట్టే పద్ధతిని అంతమొందించి ప్రభుత్వంలోనే రైల్వే శాఖను విలీనం చేసుకొని రైల్వే శాఖ అధికారులు ప్రజలు విజ్ఞప్తులు కేవలం చేసుకొని రైలు విలీనం చేసుకొని రైల్వే శాఖ అధికారులు ప్రజల విజ్ఞప్తులపై కేవలం ప్రతిపాదనలు మాత్రమే పంపుతున్నారు. దానిపై నిర్ణయం తీసుకునే అధికారం కేంద్ర ప్రభుత్వానిదే. ముఖ్యంగా దేశంలో రైల్వే శాఖ తరపున ప్రారంభాలు, శంకు స్థాపనలు మొత్తం ప్రధాని స్వయంగా చేస్తున్నారు తప్ప మంత్రులు ప్రారంభించిన సంఘటనలు చాలా తక్కువ. అందుచేతనే కరోనా విపత్తు సందర్భంగా రద్దు చేసిన ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను, నాలుగు సంవత్సరాలు గడిచినప్పటికీ నేటికీ పునరుద్ధరించ లేదు. ప్రత్యేకించి హుబ్లీ, బెంగళూరు నుంచి విజయవాడకు రాకపోకలు ఉన్న నాలుగు ప్యాసింజర్ రైళ్లను, గుంతకల్ నుంచి కర్నూలు ఉదయం ఐదు గంటలకు, తిరిగి కర్నూలు నుంచి 8 గంటలకు బయలుదేరే గుంతకల్ -బళ్లారి డెమో రైలును నేటికి పునరుద్ధరించలేదు.

లాభాల బాటలో ఉన్న రైల్వే శాఖలో 200 రైళ్లను 200 రైల్వేస్టేషన్ల నిర్మాణాన్ని, నిర్వహణను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలు అప్పగించింది. రైలు మార్గాల్లో తమ ప్రాంతాలతో పాటు సాధారణ ప్రజలందరికీ సౌకర్యం కల్పించేందుకు నడిచే రైళ్ల స్థానంలో వందే భారత్ రైలును, రాజధాని సూపర్ స్పెషాలిటీ ట్రైన్‌లను నడుపుతూ సాధారణ ప్రజల అవసరాలను, సౌకర్యాలను ఉద్దేశ పూర్వకంగానే విస్మరిస్తున్నది. ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల లాభాల కోసమే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పనిచేస్తున్నది. నిరంతరం కరవు కాటకాలతో బాధపడుతూ అత్యంత వెనుకబడిన రాయలసీమ జిల్లాల్లో పూర్వ ఆంధ్ర ప్రదేశ్ రాజధాని కర్నూలు నుంచి నేటి రాజధాని విజయవాడకు కోస్తా, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు సౌకర్యంగా వెళ్లే విధంగా నడుస్తున్న రైళ్లను కరోనా సందర్భంగా రద్దుచేసి నేటికీ పునరుద్ధరించకపోవడంతో ప్రతిరోజు విధులు నిర్వహించే ఉద్యోగులు ఉపాధిపొందే చిరు వ్యాపారులు, చదువుకునే విద్యార్థులు, యువకులు, రైతులు, వ్యవసాయ వలస కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత రాజధానిలో సాధారణ, మధ్య తరగతి ప్రజలు హైకోర్టు విషయమైనా, సచివాలయానికి వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు సౌకర్యంగా, సక్రమంగా లేనందున రైల్వేశాఖ ఏర్పడి దశాబ్దాలుగా నడుస్తున్న ప్యాసింజర్ రైళ్లు, ఎక్స్ ప్రెస్ రైళ్లను రద్దు చేయడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉమ్మడి రాష్ట్రం విడిపోయి 11 సంవత్సరాలు గడిచినప్పటికీ వివిధ జిల్లాల నుంచి రాజధాని అమరావతికి సౌకర్యం కలిగించే రైళ్లను నేటికీ నడపడం లేదు.

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత నైనా మార్పులు వస్తుందని ఆశించినప్పటికీ ఎలాంటి మార్పు లేదు. ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని, నూతన రైలు నడపాలని రైల్వే శాఖ అధికారులకు, టీడీపీకి చెందిన పార్లమెంటు సభ్యులకు, బీజేపీకి చెందిన రాజ్యసభ మాజీ సభ్యులకు, రాష్ట్ర మంత్రులకు వినతి పత్రం ఇచ్చి రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించేందుకు నూతన రైళ్లు నడిపేందుకు కృషి చేయాలని కోరినా ఫలితం లేదు. జూన్ 6, 9 తేదీల్లో సీపీఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ రైల్వేస్టేషన్లో ఎదుట ధర్నాలు చేసి మరొకసారి రైల్వే శాఖ దృష్టికి తీసుకొని వెళ్తున్నది. అందుకే ఇప్పటికైనా బెంగళూరు, హుబ్లీ నుంచి పగటివేలల్లో విజయవాడకు, విజయవాడ నుంచి సాయంత్రం హుబ్లీ, బెంగళూరులకు గుంతకల్‌కు నడిచే డెమో రైళ్లను పునరుద్ధరించడంతోపాటు 23 రైల్వే సమస్యలపై సీపీఐ ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తున్నది ఇప్పటికైనా రైల్వే శాఖ మంత్రి తోపాటు రైల్వే అధికారులు స్పందించాలి.

రేపు మండల కేంద్రాల వద్ద ధర్నాలు జయప్రదం చేయండి

ఈశ్వరయ్య

విశాలాంధ్ర-ఒంగోలు: ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు సకాలంలో సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, పంట రుణాలు, కౌలు గుర్తింపు కార్డులు ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు జూన్ 9, సోమవారం రాష్ట్రవ్యాప్తంగా మండల కార్యాల యాల వద్ద ధర్నాలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. శనివారం ఒంగోలు మల్లయ్య లింగం భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ... రైతులు, కౌలు రైతులకు 90% సబ్సిడీతో నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలని, కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు, బ్యాంకులు పంట రుణాలు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకం రూ.20 వేలు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని, కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం ఎంఎస్‌పీ ధరలు పెంచి చట్టబద్ధత చేయాలని, రైతులందరికీ పంటల బీమా వర్తింపజేయాలని కోరారు. వివిధ డిమాండ్ల సాధన కోసం జూన్ 9న మండల కార్యాలయాల దగ్గర చేయ తలపెట్టిన ధర్నాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీ హనుమారెడ్డి కే వీరారెడ్డి, రైతు నాయకులు చెరుకూరి వాసు, గద్దల రవి తదితరులు పాల్గొన్నారు.

బనకచర్లపై అఖిలపక్ష సమావేశం

సీపీఎం నేత శ్రీనివాసరావు డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి: గోదావరి- కృష్ణా అనుసంధానం పేరుతో పోలవరం నుంచి బనకచర్ల వరకు రూ.82 వేల కోట్లతో చేపట్టబోయే అతి భారీ ప్రాజెక్టుపై తక్షణం అఖిలపక్ష సమావేశం జరిపి పూర్తి వివరాలు వెల్లడించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు ప్రతిపాదన వచ్చిన నాటి నుంచి ఇంజినీర్లు, రైతు సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, మేధావులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అయినా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి సంతృప్తికరమైన వివరణ రాలేదు. తాజాగా ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టును హైబ్రిడ్ యాన్యూటీ (హమ్) స్కీమ్ కింద చేపట్టబోతున్నట్లుగా చేసిన ప్రకటన ఈ అనుమానాన్ని మరింతగా బలపరుస్తున్నది. ఈ ప్రాజెక్టు ఎవరి కోసం చేపట్టనున్నారు అనేది మౌలికమైన ప్రశ్నగా ముందుకు వచ్చింది. ప్రాజెక్టును బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టి నీటిని కార్పొరేటీకరణ చేయటానికే ఈ ప్రాజెక్టు ఉద్దేశించబడినట్లుగా కనిపిస్తున్నది. నీటిని అమ్ముకొని ప్రాజెక్టు నిర్మాణ ఖర్చుతో సహా ఆయా కంపెనీలు లాభాలు పిండుకొనే అవకాశం ఉంది. రైతులు, మంచినీరు వాడుకునే సామాన్య ప్రజలపై నీటి చార్జీల భారం పడనున్నది. రాష్ట్రానికి, ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేని బనకచర్ల ప్రాజెక్టును పక్కన పెట్టి వెనుకబడిన ప్రాంతాల ప్రాజెక్టులకు తక్షణ ప్రాధాన్యనిచ్చి, నిధులు కేటాయించి పూర్తి చేయాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

వైద్యరంగంలో 8,619 నియామకాలు

మంత్రి సత్యకుమార్

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: రాష్ట్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పాటైన ఏడాది కాలంలో వైద్య ఆరోగ్యశాఖలో 8,619 నియామకాలకు నోటిఫికేషన్లు జారీ చేసి... 2,362 మంది వైద్యులను, 209 మంది ఇతర సిబ్బందిని నియమించినట్లు ఆ శాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఏడాది పాలనలో వైద్య ఆరోగ్యశాఖ సాధించిన ప్రగతిని విజయవాడలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ గణనీయంగా పెరిగిందని మంత్రి సత్యకుమార్ చెప్పారు. ప్రైమరీ హెల్త్‌కేర్, క్రిటికల్ కేర్, డయాగ్నోస్టిక్ సెంటర్లు కొత్తగా నిర్మించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల వద్దకే వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. రాష్ట్రంలో కోటి 63 లక్షల కుటుంబాలకు 25 లక్షల రూపాయల బీమా సదుపాయం తీసుకొస్తున్నామని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద పేదలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. విజయవాడ, విశాఖ, తిరుపతిలో నూతన డయాగ్నోస్టిక్ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రభుత్వాసుపత్రుల సేవల పట్ల ప్రజల్లో సానుకూల అభిప్రాయం ఉన్నట్లు ఐవీఆర్‌ఎస్ సర్వేల్లో వెల్లడైందన్నారు. గుండెపోటు వచ్చిన వారికి అత్యంత కీలకమైన మొదటి గంటలో టెనెక్టిప్లేస్ అనే ఇంజక్షన్ ఇచ్చి స్టెమీ ప్రోగ్రాం కింద 2,650 మంది విలువైన ప్రాణాలు రక్షించినట్లు మంత్రి వివరించారు.

ఏ పంటకూ గిట్టుబాటు ధరలేదు

వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదని మాజీమంత్రి, వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త కారుమూరి నాగేశ్వరరావు విమర్శించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పొగాకు కొనుగోళ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. రైతులను ఆదుకునే చర్యలు శూన్యమని విమర్శించారు. పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ నెల 11న పొదిలిలో పర్యటిస్తారని చెప్పారు. మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాటలకే పరిమితమయ్యారన్నారు. ధాన్యం కొనుగోళ్ల సొమ్ము నేటికీ జమ చేయలేదని చెప్పారు. వ్యవసాయం దండుగ అనే రీతిలోనే చంద్రబాబు వైఖరి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల వేదన అరణ్య రోదనగా మిగిలిపోతోందన్నారు. రాష్ట్రంలో దళారీ వ్యవస్థను పెంచిపోషిస్తున్నారని దుయ్యబట్టారు.

శభాష్... గ్రీన్ కో

- తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- కర్నూలు జిల్లాలో విద్యుత్ ప్రాజెక్టు సందర్శన

విశాలాంధ్ర-పాణ్యం: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన పిన్నాపురం గ్రామ సమీపంలోని గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్టును సందర్శించారు. దేశ వ్యాప్తంగా విద్యుత్ వినియోగం, కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని, థర్మల్ పవర్ ప్రాజెక్టు వల్ల కూడా ఖర్చు, కాలుష్యం పెరుగుతుందని తెలిపారు. దేశంలోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు గ్రీన్ కో ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఆయా రాష్ట్రాల్లో జీడీపీని పెంచుకుంటున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఇక్కడి ప్రాజెక్టును సందర్శించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రీన్‌కో పవర్ ప్రాజెక్టుకు సంబంధించిన అనేక విషయాలను ప్రాజెక్టు చైర్మన్ చలమశెట్టి అనిల్‌ను అడిగి తెలుసుకున్నామని అన్నారు. ప్రాజెక్టు నుంచి ఎంత విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు, ఎలా చేస్తున్నారనే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించినట్లు చెప్పారు. ప్రాజెక్టును పూర్తిచేసిన గ్రీన్‌కో యాజమాన్యాన్ని అభినందిస్తూ... 'శభాష్ గ్రీన్ కో' పవర్ ప్రాజెక్టు అని కితాబిచ్చారు. లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసి పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఒప్పందాలు చేసుకున్నామని, 2025వ సంవత్సరంలో గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్టును ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా ద్వారా రాష్ట్ర జీడీపీ గణనీయంగా పెంచుకుంటామని తెలిపారు. 2029-30 సంవత్సరానికి తెలంగాణాలో 20 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన అన్నారు. ప్రాజెక్టు చైర్మన్ చలమశెట్టి అనిల్ మాట్లాడుతూ పిన్నాపురం గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్టు ద్వారా 4 వేల మెగావాట్ల విద్యుత్, విండ్ హైడ్రా ద్వారా 2 వేల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేస్తున్నట్లు చెప్పారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, టీడీపీ నాయకుడు ఏరాసు ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీ నరసింహ, లబ్బి వెంకటస్వామి, తెలంగాణ ఎమ్మెల్యేలు, తెలంగాణ రాష్ట్ర ఎనర్జీ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్‌కో సీఎండీ హరీష్, గ్రీన్ కో ప్రాజెక్టు డైరెక్టర్ సీహెచ్ శ్రీనివాస నాయుడు, గ్రీన్ కో ప్రతినిధులు మహేష్, ప్రభాకర్ రావు, కిరణ్, ప్రభాకర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్ దిగుమతి సుంకం

40 శాతానికి పెంచాలి

రైతు సంఘం, పామాయిల్ రైతుల ఐక్య వేదిక డిమాండ్

విశాలాంధ్ర-ఏలూరు: ముడి పామాయిల్ దిగుమతి సుంకాన్ని 40 శాతానికి పెంచాలని వక్తలు డిమాండ్ చేశారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న ముడి పామాయిల్ సుంకాన్ని తగ్గించడాన్ని వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, పామాయిల్ రైతుల ఐక్య వేదిక అధ్వర్యంలో స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం శనివారం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సోమశేఖరాచార్యులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరయిన ఏపీ మాజీ డీజీపీ ఏబీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశం నూనె గింజల ఉత్పత్తిలో వెనుకంజలో ఉందని, దానికి కారణం కేంద్ర ప్రభుత్వం పామాయిల్ రైతాంగానికి తగిన ప్రోత్సాహకాలను అందించకపోవడమేనని తెలిపారు. రైతులు మిల్లర్లకు, దళారులకు వ్యవసాయ ఉత్పత్తులను అమ్మకం చేసుకున్న తర్వాత ప్రభుత్వాలు ధర నిర్ణయించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పామాయిల్ రైతుల వల్ల ప్రభుత్వానికి విదేశీ మారకద్రవ్యం పెరుగుతుందని, అందువల్ల పామాయిల్ రైతులను దేశ పాలకులు అభినందించి, ప్రోత్సాహకాలు అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి దేగా ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు, పామాయిల్ రైతు సంఘం సీనియర్ నాయకులు మామిళ్లపల్లి వసంతరావు, కొమ్మన నాగేశ్వరరావు, మొలగలంపాడు సర్పంచ్, పామాయిల్ రైతు రాజేశ్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చలసాని రామారావు, సీపీఐ ఏలూరు జిల్లా సమితి కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న ముడి పామాయిల్‌పై సుంకం తగ్గించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో 5 లక్షల ఎకరాలలో 2 లక్షల మంది రైతులు పామాయిల్ సాగు చేస్తున్నారని తెలిపారు. దిగుమతి సుంకం తగ్గింపు వల్ల ఎకరానికి రూ.24 వేలు పామాయిల్ రైతు నష్టపోతున్నాడని అన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల పామాయిల్ రైతులతో పాటు కౌలు రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. సగటున రూ.70 వేల నుంచి లక్ష వరకు కౌలు చెల్లిస్తున్నారని తెలిపారు.

ఏటా 19 మెట్రిక్ టన్నుల పామాయిల్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. టన్ను పామాయిల్‌కు రూ.22 వేలు మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధత కల్పించాలని, ముడి పామాయిల్ దిగుమతి సుంకం 40 శాతానికి పెంచి, పది సంవత్సరాల పాటు స్థిరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెదవేగి పామాయిల్ ఫ్యాక్టరీని ఆధునీకరించాలని, కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఒత్తిడి చేయాలన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంత కృష్ణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, కె.బుచ్చిబాబు, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య, ఉపాధ్యక్షులు గోలివే బాల యేసు,చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కన్వీనర్ కడుపు కన్నయ్య, పామాయిల్ రైతు నాయకులు జంగా రామచంద్రారెడ్డి, కోసరాజు రాధాకృష్ణ, చలసాని నరేంద్ర, కె.నాగేశ్వరరావు, ఎ.విఘ్నేశ్వరరావు, రైతు సంఘం నాయకులు నిమ్మగడ్డ నరసింహ, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, జిల్లా నాయకులు పి.కిషోర్, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఎం.క్రాంతి కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు కె.వరప్రసాద్, ది జోనల్ మునిసిపల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎ.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకూ అన్నదాత సుఖీభవ పథకం

ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులకు ఇచ్చిన రోజునే భూమిలేని కౌలు రైతులకు కూడా అమలు చేసి పెట్టుబడి సహాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.కాటమయ్య, పి.జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పీఎం కిసాన్‌తో పాటు అన్నదాత సుఖీభవ పథకాన్ని కలిపి మూడు విడతల్లో అందజేస్తున్నామని, మొదటి విడత జూన్ 20న ఇస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారన్నారు. వాస్తవంగా సాగులో ఉన్న కౌలు రైతులకు మాత్రం అక్టోబరులో ఇస్తున్నామని చెప్పటం బాధాకరమని అన్నారు. కౌలు రైతులు పంట వేసిన తర్వాత ఈ-పంటలో నమోదు చేసి, కౌలు రైతులను గుర్తించి ఆ తర్వాత ఇస్తామని చెప్పటం సమంజసం కాదని కూటమి ప్రభుత్వ నిర్ణయంపై ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 80 నుంచి 90 శాతం పంటలు పండిస్తున్నది కౌలు రైతులేనని, వారి పట్ల వివక్షత చూపడం సరికాదన్నారు. కౌలు రైతుల్లో ఎక్కువ మంది పేదవారేనని, సాగుకు పెట్టుబడి మొత్తం అధిక వడ్డీలకు తెచ్చుకోవాలని, బ్యాంకులు కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వటం లేదనే విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయడంలో ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. నూతన కౌలు చట్టం తీసుకొస్తామని ఏడాది కాలం నుంచి మభ్యపెడుతూ గుర్తింపు కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ఈ జాప్యానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. సొంత భూమి కలిగి సాగు చేసే రైతులకు ఇస్తున్న సందర్భంలోనే భూమిలేని కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేసి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

మాజీ ఎమ్మెల్యే

పల్లా సింహాచలం మృతి

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావుకు పితృ వియోగం కలిగింది. ఆయన తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం (93) శనివారం మృతి చెందారు. కొంతకాలంగా పల్లా సింహాచలం అనారోగ్య సమస్యతో కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పల్లా సింహాచలం మృతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. విశాఖపట్నం-2 ఎమ్మెల్యేగా 1994లో గెలిచి నియోజకవర్గ అభివృద్ధికి సింహాచలం కృషి చేశారని కొనియాడారు. పల్లా కుటుంబ సభ్యులకు సీఎం ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మంగినపూడి బీచ్‌కు జాతీయ స్థాయి గుర్తింపు తెస్తాం

- రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర
- మంత్రముగ్ధుల్ని చేస్తున్న మసులా బీచ్ ఫెస్ట్
- పర్యాటకుల కేరింతలతో సందడి
- తెల్లవారుఝాము నుంచే రాక

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: మంగినపూడి బీచ్‌లో జరుగుతున్న మసులా బీచ్ ఫెస్ట్ పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తోంది. తెల్లవారుఝాము నుంచే సందర్శకులు తమ తమ వాహనాల్లో తరలివస్తున్నారు. శనివారం ఉదయం బీచ్ వద్ద అడ్వెంచర్ స్పోర్ట్స్‌ను రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, శాప్ చైర్మన్ రవి నాయుడు, ఆర్టీసీ చైర్మన్ కొనకొళ్ల నారాయణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర స్పోర్ట్స్, బైక్ రైడింగ్, పారా గ్లైండింగ్ చేశారు. బీచ్ ఫెస్ట్-2025 వేడుకల్లో భాగంగా మూడవ రోజు శనివారం మంత్రి కొల్లు రవీంద్ర, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవి నాయుడు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు తదితరులు బీచ్‌లో పర్యటించారు. అనంతరం మంత్రి రవీంద్ర మాట్లాడుతూ మంగినపూడి బీచ్‌లో మసులా ఫెస్ట్-2025 కు సందర్శకులు లక్షలాదిగా తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన వాటర్ స్పోర్ట్స్, పారాగ్లైండింగ్, హెలిరైడింగ్, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్ పోటీలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. సాయంత్రం సమయంలో సాంస్కృతిక కార్యక్రమాలను ఆనందంతో తిలకించడం గర్వంగా ఉందన్నారు. పారాగ్లైండింగ్ అనుభవం ఎంతో బాగుందని, విహంగ వీక్షణంలో బీచ్ అందాలు మరింత శోభయామనంగా ఉన్నాయన్నారు. మంగినపూడి బీచ్‌ను దేశంలోనే గుర్తింపు గల బీచ్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. బీచ్‌లో రక్షణ ఏర్పాట్లపై అధికారులు తీసుకుంటున్న శ్రద్ధ అభినందనీయమని, ట్రాఫిక్ ఇబ్బందులు సైతం తలెత్తకుండా పోలీసులు తీసుకుంటున్న ముందస్తు చర్యలు బాగున్నాయని తెలిపారు. అనంతరం కయాకింగ్ పోటీలను మంత్రి తిలకించారు. ఈ సందర్భంగా అర్జున అవార్డు గ్రహీత, కయాకింగ్ కోచ్ జయంత్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కయాకింగ్ క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. ఇకపై ప్రతి సంవత్సరం కయాకింగ్ తదితర వాటర్ స్పోర్ట్స్ నిర్వహిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జాతీయ, అంతర్జాతీయ పోటీలను సైతం మంగినపూడి బీచ్‌లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించి మందులు అందుబాటులో ఉన్నాయా అని సిబ్బందిని ప్రశ్నించగా వారు ఉన్నాయని చెప్పడంతో మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రాన్ని పర్యాటక, క్రీడా హబ్‌గా తీర్చిదిద్దాలన్న సీఎం ఆదేశాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. వాటర్ స్పోర్ట్స్‌కు హబ్‌గా మంగినపూడి బీచ్‌ని తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ ప్రాంతంలో వాటర్ స్పోర్ట్స్ క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని, వారిలో ప్రతిభను వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామన్నారు. క్రీడల పట్ల ప్రజలు చూపుతున్న ఆదరణ మరువలేనిదని రవి నాయుడు అన్నారు. ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అన్ని రంగాలు కుదేలయ్యాయని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెట్టడంతో మన రాష్ట్రానికి పెట్టుబడులు తరలివస్తున్నాయని తెలిపారు. మంగినపూడి బీచ్ పేరు దేశమంతా మారుమ్రోగేలా ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. మచిలీపట్నం నుంచి బీచ్ వరకు ఉచిత బస్సులు ఏర్పాటు చేశామని, ఈ అవకాశాన్ని సందర్శకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాయంత్రం 6 గంటల నుంచి సాంప్రదాయ నృత్య ప్రదర్శనతో స్టేజ్ ఈవెంట్స్ జరిగాయి. 7 గంటలకు ప్రముఖ కమెడియన్ హైదర్ అలీ కామెడీ స్కిట్స్, అనంతరం సంగీత విభావరి తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

వెబ్ కౌన్సెలింగ్ వద్దంటూ

ఉపాధ్యాయుల మెరుపు ధర్నా

విశాలాంధ్ర-పార్వతీపురం: సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలను మాన్యువల్ కౌన్సెలింగ్ ద్వారానే నిర్వహించాలనిపార్వతీపురం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు శనివారం మెరుపు ధర్నాకు దిగారు. ఉపాధ్యాయులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహనరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలతో చర్చలలో విద్యాశాఖ అధికారులు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు వెబ్ కౌన్సెలింగ్ కాకుండా మాన్యువల్ పద్ధతిలోనే బదిలీల కౌన్సెలింగ్ నిర్వహిస్తామని హామీనిచ్చారని, కానీ ఆ హామీని తుంగలోతొక్కి మళ్లీ వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించడానికి సన్నాహాలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. బదిలీలలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ ప్రధానంగా మాన్యువల్ కౌన్సెలింగ్ కోసం సంఘాలన్నీ పట్టుపడితే అధికారులు అంగీకరించారని గుర్తుచేశారు. తమ ఉద్యమానికి అధికారులే కారణమని చెప్పారు. తక్షణమే అధికారులు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ఎస్జీటీ ఉపాధ్యాయులకు మాన్యువల్ పద్ధతిలో బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉమ్మడి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయాన్ని ఉపాధ్యాయులు ముట్టడిస్తారని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే స్పందించాలని, ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో సోమవారం పార్వతీపురం వస్తున్న మంత్రి లోకేశ్‌కు నిరసన తెలియజేస్తామన్నారు. ఉపాధ్యాయ నాయకులు విజయ్ కుమార్, ఎం.బాలకృష్ణారావు, కూర్మినాయుడు, ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

మహిళలకు 'సాక్షి' క్షమాపణ

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: అమరావతి 'దేవతల రాజధాని కాదు.. అది వేశ్యల రాజధాని. ఆ ప్రాంతంలో ఎయిడ్స్ రోగులు ఎక్కువగా ఉన్నారు' అంటూ సాక్షి చానల్ చర్చలో యాంకర్‌లు, జర్నలిస్టులు కలిసి అమరావతి ప్రాంత మహిళలను అసభ్య పదజాలంతో దూషించడాన్ని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండించింది. మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసేలా మాట్లాడే వారి ప్రసారాలను ప్రోత్సహిస్తున్న సాక్షి యాజమాన్యం అమరావతి మహిళలకు క్షమాపణ చెప్పాలని సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మెత్స దుర్గాభవాని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సాక్షి టీవీ చానల్‌లో యాంకర్‌లుగా, విశ్లేషకులుగా, జర్నలిస్టులుగా ఉన్న వారు ప్రజా రాజధాని అమరావతిని వేశ్యల రాజధానిగా పేర్కొనడం క్షమించరాని నేరమని అన్నారు. రాజధానిపై నోటికొచ్చినట్లు దూషణలు చేయటం పాత్రికేయ వృత్తికే కళంకమన్నారు. ఒక ప్రాంతాన్ని వేశ్యల ప్రాంతంగా మాట్లాడటం పైశాచిక ఆనందానికి నిదర్శనమన్నారు.

డీజీపీకి రఘురామకృష్ణరాజు ఫిర్యాదు

అమరావతి రాజధానిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన జర్నలిస్ట్ కృష్ణంరాజు, డిబేట్‌లో అతని వ్యాఖ్యలను ఖండించకుండా వంతపాడిన సాక్షి న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుపై చర్యలు తీసుకోవాలని శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన డీజీపీకి శనివారం ఫిర్యాదు చేశారు. ఆయన వ్యాఖ్యలు అమరావతి ప్రాంతాన్ని, మహిళలను కించపరిచే విధంగా ఉండటంతో పాటు జర్నలిజం విలువలకు భంగం కల్గించేలా ఉన్నాయని పేర్కొన్నారు. ఫిర్యాదుతో పాటు ఆ వీడియో పెన్‌డ్రైవ్‌ను డీజీపీకి పంపిన రఘురామకృష్ణరాజు... దీనికి సాక్షి టీవీ యాజమాన్యం బాధ్యత వహించాలన్నారు.

నారా లోకేశ్ ఖండన

అమరావతి మహిళలపై సాక్షి చానల్ చర్చలో ఓ రాజకీయ విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలను మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా తప్పుబట్టారు. అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి మీడియాలో వచ్చిన వార్తలపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి స్పందించారు. రాజధాని మహిళలను అవమానిస్తే కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని హెచ్చరించారు. మహిళలను ఇంత ఘోరంగా అవమానిస్తారా అంటూ విరుచుకుపడ్డారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. మహిళలను ఇంత ఘోరంగా సాక్షిలో అవమానిస్తారా జగన్ అని ప్రశ్నించారు. అమ్మల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం దిగజారుడుతనానికి పరాకాష్ట అని మండిపడ్డారు. ఆకాశంపై ఉమ్మేయాలనుకుంటే... అది మీ మీదే పడుతుందన్నారు. అమరావతిపై విషం చిమ్మాలనుకుంటే అది తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుందన్నారు. భూములు త్యాగాలు చేసిన అమ్మల అమరావతి అని అన్నారు.

ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలను శనివారం ఇంటర్ మీడియట్ బోర్డు విడుదల చేసింది. మే 12 నుంచి 20వ తేదీ వరకు ఈ పరీక్షలు జరిగాయి. విద్యార్థులు ఈ ఫలితాలను సంబంధిత వెబ్‌సైట్ ద్వారా లేదా మనమిత్ర వాట్సాప్ ద్వారా 9552300009 పొందవచ్చని తెలిపింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 1,35,826 మంది, రెండో ఏడాది పరీక్షలకు 97,963 మంది విద్యార్థులు హాజరుకాగా, లక్షా 91 వేల 743 మందికి మార్కులు పెరిగాయని ఇంటర్ మీడియట్ బోర్డు పేర్కొంది. ఇంటర్ సప్లమెంటరీ ఫలితాల తర్వాత మొదటి సంవత్సరం విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 82.16 కాగా, కాగా ద్వితీయ సంవత్సరం 93.35 శాతంగా నమోదయింది. రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కి ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించింది. రీ వెరిఫికేషన్ కోసం సబ్జెక్ట్‌కు రూ.1300 ఫీజు నిర్ణయించగా, రీ కౌంటింగ్ కోసం సబ్జెక్టుకు రూ.260 ఫీజుగా ఇంటర్ మీడియట్ బోర్డు నిర్ధారించింది.

విశాలాంధ్ర హైదరాబాద్

ముస్లింల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర - శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ప్రజలందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని సాయినగర్ ఈద్గా, మాదాపూర్ డివిజన్ పరిధిలోని కనమేట్, భిక్షపతి నగర్, సుభాష్ చంద్రబోస్‌నగర్ నందు నిర్వహించిన ప్రార్థనలో పాల్గొని ప్రజలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వరాష్ట్రంలో పేద ముస్లింలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, అన్ని కులాలు, మతాలను సమానభావంతో చూస్తున్న సెక్యులర్ నాయకుడు సీఎం ఏ.రేవంత్ రెడ్డి అని, ఈరోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయినగర్ ఈద్గా నందు ప్రభుత్వం తరపున సమాజ్ పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సయ్యద్ గౌస్, సయ్యద్ తహెర్, లాలూ పటేల్, ముజీబ్, నుమాన్ బీన్ సయ్యద్, ఎస్‌కె యూసుఫ్, సయ్యద్ పాషా, ఎండి యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్‌లో ఘనంగా బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర - మేడిపల్లి: త్యాగానికి, విశ్వాసానికి, మానవతా విలువలకు, మత, సామాజిక ఐక్యతను పెంపొందించే బక్రీద్ పండుగను మేడ్చల్ మాల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. నగరంలోని ప్రఖ్యాత కుతుబ్షాహీ అలంగీర్ మస్జీద్ నందు ముస్లింలు ప్రత్యేక ఈద్ అల్ అధా ప్రార్థనలు నిర్వహించారు. ఖుర్బానీ అంటే బలిదానం ఇవ్వడం, త్యాగం అనే అర్థాలున్నాయని ముస్లీం పెద్దలు అన్నారు. ఖుర్బానీ ఇవ్వడానికి హజరత్ ఇబ్రహీం అనే ప్రవక్త త్యాగమే కారణమని చెప్పారు. బక్రీద్ రోజున మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదలకు, రెండో భాగం బంధువులకు, మరో భాగం తన కుటుంబం కోసం వినియోగించడం ఆనవాయితీ అని ముస్లీం సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ తాజుద్దీన్, మహబూబ్ అలీ, ఖాదర్, హమీద్, పాషా, షఫీ, ఉరూజ్, ఫిరోజ్, అబ్బాస్, నిజాం, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంటల్ స్క్రీనింగ్ క్యాంప్

విశాలాంధ్ర - మల్కాజిగిరి : పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల నోటికి సంబంధించిన క్యాన్సర్ నిరోదించేందుకు డెంటల్ స్క్రీనింగ్ పరీక్షలను మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జవహర్‌నగర్ ఆర్మీ డెంటర్ కళాశాల వారి సంయుక్తా ఆధ్వర్యంలో నేరేడ్‌మెట్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ ప్రత్యేక డెంటల్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి ఆదేశాల మేరకు ఈ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శోభారాణి మాట్లాడుతూ నోటి, దవడలకు సంబంధించిన క్యాన్సర్ వ్యాధులకు ప్రజలు గురి కాకుండా ఉండేందుకు ఈ అవగాహన కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడుతాయని ఆమె తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించి ప్రజలకు పొగాకు ఉపయోగంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఏపిఓ, సిఈఏ డా.వినోద్, జవహర్‌నగర్ ఆర్మీ డెంటర్ కళాశాల అధికారి డా.మృణాళిని పర్యవేక్షణలో ఈ క్యాంపు నిర్వహించారు. దీనిలో దాదాపు 110 మందికి పరీక్షలు నిర్వహించారు. ఇంత మందిలో ఒక్కరికి క్యాన్సర్‌కు సంబంధించిన లక్షణాలు గుర్తించినట్లు డాక్టర్లు తెలిపారు. భవిష్యత్తులో పొగాకు ఉత్పత్తులు వాడకుండా ఉండేలా తాము ఈ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శంకరమ్మకు నివాళులు అర్పించిన కొలను

విశాలాంధ్ర-కుత్బుల్లాపూర్: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి (పిఏ) నార్లకంటి రాజు యాదవ్ తల్లి శంకరమ్మ గత 9 సంవత్సరాల నుంచి క్యాన్సర్ అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ శుక్రవారం తెల్లవారుజామున ఆరోగ్యం క్షీణించి మరణించారు. విషయం తెలుసుకున్న వెంటనే కొలను హన్మంత్ రెడ్డి 131 డివిజన్ ద్వారక నగర్ కుత్బుల్లాపూర్‌లో నివాసం ఉంటున్న రాజు యాదవ్ ఇంటికి చేరుకొని శంకరమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరారు. అదే విధంగా ఆ కుటుంబానికి మనోధైర్యం చెప్పి వారికీ ఎల్లప్పుడు ఆయన అండగా ఉంటానని భరోసా కల్పించి రాజు యాదవ్‌ను పరామర్శించారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు : ఇద్దరు మృతి

విశాలాంధ్ర - ఘట్ కేసర్: విద్యుత్ స్తంభాన్ని కారు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడిక్కడే మృతి చెందగా మరొక్కరికి తీవ్ర గాయాలు అయిన సంఘం ఘట్ కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎదులాబాద్లో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సైనిక్ పురికి చెందిన వర్షిత్, కుంట్లూరుకు చెందిన భార్గవ్ యాదవ్, ఓల్డ్ అల్వాల్కు చెందిన ప్రవీణ్, వైజాగ్‌కు చెందిన దినేష్‌లు మిత్రులు, వీరు ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరు ఎదులాబాద్ సమీపంలోని విహారి ఫామ్ హౌస్లో విందు ఏర్పాటు చేసుకొని మరింత ఆహార పదార్థాల కోసం అర్ధరాత్రి సమయంలో నలుగురు వ్యక్తులు ప్రయాణిస్తున్న కారు ఎదులాబాద్ నుండి మాదారం క్రాస్ వద్ద విద్యుత్ స్తంభాన్ని ఢీకొనగా వర్షిత్, భార్గవ్ యాదవ్‌లు అక్కడికక్కడే మృతి చెందగా కారు నడుపుతున్న ప్రవీణ్‌కు తీవ్రగాయాలు అయినట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రవీణ్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పరశురాం తెలిపారు.

పరిమిత సంఖ్యలో ఆటోలకు అనుమతులు

మంత్రి పొన్నం

విశాలాంధ్ర - హైదరాబాద్ : ఓఆర్ఆర్ లోపల కొత్త ఆటో రిక్షాల అనుమతి సడలిస్తూ పరిమిత సంఖ్యలో అనుమతి ఇస్తూ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ వాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలో గత కొంతకాలంగా కొత్త ఆటో రిక్షాలకు పరిమితి ఉండగా తాజాగా కొత్త ఆటో రిక్షాలు పర్మిట్లు ఇవ్వడానికి లేదు అని జీఓను విడుదల చేశారు. ఆ పరిమితిని సడలిస్తూ జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ లోపల పరిమిత సంఖ్యలో ఎలక్ట్రిక్, సిఎన్జీ, ఎల్పీజీ ఆటో రిక్షాలకు అనుమతి ఇస్తూ జీవో నెంబర్ 263 విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించారు. హైదరాబాద్ నగరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా కాలుష్యాన్ని తగ్గించడానికి ఈ నిర్ణయం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు జనాభా పెరుగుదల, ఓఆర్ఆర్ లోపల ఏర్పడిన కొత్త లేఅవుట్ల, అపార్ట్మెంట్లు ఫలితంగా పట్టణీకరణ, వివిధ సవాళ్లు తలెత్తాయి. నగరంలో జనాభాలో అపారమైన పెరుగుదల కారణంగా ఆటో రిక్షా పర్మిట్లకు డిమాండ్ పెరిగింది.

ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని, హైదరాబాద్ నగరంలో వాయు, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడానికి, ప్రజా రవాణా మెరుగుపరచడానికి ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ ఆటో రిక్షాలను అనుమతించడం అవసరమని ప్రభుత్వం భావించింది. ఓఆర్ఆర్ లోపల కొత్తగా 20 వేల ఎలక్ట్రిక్ ఆటో రిక్షాలకు అనుమతి 10 వేల కొత్త సీఎన్జీ ఆటో రిక్షాలకు అనుమతి 10 వేల కొత్త ఎల్పీజీ ఆటో రిక్షాలకు అనుమతి ఇవ్వనున్నారు. డీజిల్, పెట్రోల్ వాహనాలకు సంబంధించిన ఆటోలకు రేటిరోఫీట్మెంట్ చేసి వాటి ఇంజన్‌ను ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీలాగా మార్చుకోవడానికి 25 వేల వాహనాలకు అనుమతి ఇస్తూ జీవో విడుదల చేయడం జరిగింది. ఇప్పటి వరకు ఉన్న డీజిల్, పెట్రోల్ ఆటో రిక్షాల ట్రాన్స్‌ఫర్ లేదా డీజిల్ పెట్రోల్, కొత్త ఆటో రిక్షాలకు ఓఆర్ఆర్ పరిధిలో అనుమతించబడవని స్పష్టం చేశారు. ఈ ఎలక్ట్రిక్ వాహనాలు సీఎన్జీ, ఎల్పీజీ తీసుకురావడానికి రెండు ప్రధాన కారణాలున్నాయి. ఓఆర్ఆర్ లోపల ప్రజా రవాణాను మెరుగుపర్చడంతో పాటు ఎలక్ట్రిక్, సీఎన్జీ, ఎల్పీజీ ఆటోలకు అనుమతి ఇచ్చి నగరంలో కాలుష్యాన్ని తగ్గించవచ్చు. ఈ ప్రభుత్వ ఆదేశాల ద్వారా దాదాపు 65 వేల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు.

నేటి నుండి చేప ప్రసాదం పంపిణీ

ప్రారంభించనున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

విశాలాంధ్ర - హైదరాబాద్ : ఎంతో కాలంగా ప్రసిద్ధి చెందిన చేపమందు పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎప్పటిలాగే ఈసంవత్సరం కూడా నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో చేపమందు పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేసింది. మృగశిర కార్తె సందర్భంగా ఆదివారం నుండి చేప మందు పంపిణీ చేసేందుకు సిద్ధం అవుతున్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తారు. అయితే కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్‌తో పాటు శ్రీధర్‌బాబు, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు కూడా హాజరు కానున్నారు. ఆస్తమా రోగులకు బత్తిన సోదరులు ప్రతీ ఏటా ఉచితంగా సరఫరా చేసే చేప ప్రసాదం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా ఆదివారం నుండి రెండు రోజుల పాటు జరిగే చేప ప్రసాదం పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ తెలిపారు. చేప ప్రసాదం నిర్వాహకుడు బత్తిని గౌరీశంకర్ గౌడ్‌తో కలిసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. రోగులు, వారి సహాయకుల కోసం భోజనం, వసతి, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. ఇప్పటికే హైదరాబాద్ ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు కావాల్సిన సలహాలు సూచనలు చేవారు. చేపప్రసాదం పంపిణీ సందర్భంగా ఇప్పటికే వివిధ రాష్ట్రాల నుండి భారీ ఎత్తున రోగులు రాష్ట్రానికి చేరుకున్నారు. తరుచు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, బీహార్, ఉత్తర ప్రదేశ్, ఒడిసా, చత్తీస్‌ఘడ్ తదితర రాష్ట్రాల నుంచి అస్తమా బాధితులు వస్తుంటారు. చేప మందు తీసుకునేందుకు ఇప్పటికే ఎగ్జిబిషన్ మైదానానికి ఉబ్బస వ్యాధి గ్రస్తులు రావడం మొదలు కాగా వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆర్ అండ్ బీ అధికారులు షెడ్లు, ఫ్లడ్ లైట్లు, క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచారు. జీహెచ్ఎంసీ అధికారులు శానిటేషన్, జలమండలి మంచినీటి సరఫరా ఏర్పాట్లకు సన్నాహాలు చేస్తున్నారు. చేప ప్రసాదం పంపిణీని దివంగత బత్తిన హరినాథ్ గౌడ్ కుమారుడు అమర్ నాథ్ గౌడ్, సోదరుడు గౌరీశంకర్‌లు పంపిణీ చేయనున్నారు.

ఐటీసీ ఆశీర్వాద్ ఆటా నూతన టీవీసీ ఆవిష్కరణ

విశాలాంధ్ర - నల్గొండ: భారతదేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్‌గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో 'నాణ్యత హామీ'ని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్, అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. నాణ్యత హామీ పేరుతో నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహాను తమ బ్రాండ్ అంబాసిడర్‌గా పునః పరిచయం చేసిందన్నారు. దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు. ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగదారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్‌తో అందజేస్తున్నామన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు. ఆశీర్వాద్‌తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్టత ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియచేస్తుందన్నారు. గోధుమపిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్ ప్రోటీన్‌తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించబడుతుందని చెప్పారు.

ఆపరేషన్ కగార్ నిలిపివేసి, శాంతి చర్చలు జరపాలి

విశాలాంధ్ర - హైదరాబాద్ : చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నరమేధం ఇంకెంత కాలం కొనసాగిస్తారని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటి పాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. మావోయిస్టు పార్టీ నాయకత్వం కేంద్ర ప్రభుత్వంతో శాంతి చర్చలకు సిద్ధమని పదేపదే ప్రకటించినప్పటికీ చర్చలకు సరైన వాతావరణం కల్పించకుండా పెడచెవిన పెట్టి దారుణ మారణకాండకు పాల్పడడం దుర్మార్గమన్నారు. వివిధ రాజకీయ పార్టీలు, వామ పక్ష పార్టీలు ప్రజా సంఘాలు మేధావులు అనేకమంది కేంద్ర ప్రభుత్వానికి ఆపరేషన్ కగార్ నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేసిన కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత బాధ్యతా రాహిత్యమన్నారు. ఇటీవల కాలంలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావుతో సహా వందలాది మందిని, మొన్న కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్‌ను, నిన్న తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు భాస్కర్‌లను ఎన్‌కౌంటర్ పేరుతో కాల్చి చంపారని, ప్రతినిత్యం ఎన్‌కౌంటర్ వార్తలు వస్తూనే ఉన్నాయన్నారు. మృతదేహాలను సైతం కుటుంబ సభ్యులకు అంత్య క్రియలు నిర్వహించుకోవడానికి ఇవ్వడం లేదంటే ఇంతకంటే దారుణం ఇంకేమి ఉంటుందన్నారు. ఏ సమస్యలకైనా కాల్చి చంపడం పరిష్కార మార్గం కాదని, చర్చల ద్వారానే ఎంతటి సమస్యలైన పరిష్కారం అవుతాయన్నది చరిత్ర నేర్పిన సత్యమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరిని వీడి కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో చర్చలు జరిపేందుకు ముందుకు రావాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

విజయవంతమైన యంగ్ లీడర్స్ ప్రోగ్రాం

విశాలాంధ్ర - శేరిలింగంపల్లి: భారతదేశంలోని ప్రాచుర్యం పొందిన పాఠశాల విద్య మార్పు సంస్థ అయిన లీడ్ గ్రూప్... తన యంగ్ లీడర్స్ ప్రోగ్రాం (వైఎల్‌పీ) విజయవంతంగా ముగిసిందని ప్రకటించింది. లీడ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైఎల్‌పీ 14 రాష్ట్రాల నుంచి 53 మంది ఏడో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు చదివే అసాధారణ విద్యార్థులను కలిపింది. మన దేశంలోని విద్యా రంగంలో ఉన్న వాస్తవ ప్రపంచ సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి వివిధ ప్రాంతాలను అనుసంధానం చేయడానికి మరింత అవకాశం అందించింది. దాదాపు 10 ప్రధాన ప్రాజెక్టులలో పనిచేసిన లీడ్ వైఎల్‌పీ విద్యార్థులు.. వ్యాపార, విద్యా రంగంలోని వాస్తవ ప్రపంచ సవాళ్ల పరిష్కారానికి ప్రాజెక్టులు రూపొందించడానికి పరిశ్రమ నిపుణులు వారికి మార్గనిర్దేశం అందించారు. ఈ ప్రక్రియలో, వారు 21వ శతాబ్దానికి అవసరమైన నైపుణ్యాలను - విమర్శనాత్మక ఆలోచన, సహకారం, కమ్యూనికేషన్, సృజనాత్మకతలను అభివృద్ధి చేశారు. నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్‌సీఎఫ్) 2023లో దీన్ని సిఫార్సు చేశారు. ప్రతి వైఎల్‌పీ విద్యార్థి టీమ్, పాఠశాలలు, ఉపాధ్యాయులు, ఎడ్ టెక్ సంస్థలు, విధాన సృష్టికర్తలు అమలు చేసే అంశాలను అభివృద్ధి చేయడానికి బాధ్యులైనది. మొదటి బ్యాచ్ లీడ్ వైఎల్‌పీ విద్యార్థులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, బిహార్, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, గుజరాత్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల నుంచి వచ్చారు. వీళ్లంతా మన దేశ విద్యావ్యవస్థకు సంపూర్ణంగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

రాజీవ్ స్వగృహ, హౌసింగ్ బోర్డు ఫ్లాట్లు, స్థలాలు విక్రయం

వివాదాలు లేని ఆస్తుల కొనుగోలుకు చక్కటి అవకాశం

హౌసింగ్ బోర్డు కమిషనర్ గౌతం

విశాలాంధ్ర - హైదరాబాద్ : అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి అవసరమైన నిధుల సమీకరణలో భాగంగా పలు ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాలు, ఫ్లాట్లను బహిరంగ వేలం వేయాలని హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ సంస్థలు నిర్ణయించాయి. ఇందుకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి డా. జ్యోతి బుద్ధ ప్రకాశ్, హౌసింగ్ బోర్డు కమిషనర్ వి.పి.గౌతంలు, సిద్ధం చేసిన ప్రతిపాదనలకు వనరుల సమీకరణలపై ఏర్పాటైన మంత్రి వర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ఈ నెల 20వ నాటికి ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పలు జిల్లాలలోని 11 ప్రాంతాల్లో ఇప్పటికే పూర్తి అయిన, పాక్షికంగా పూర్తి అయిన అపార్ట్‌మెంట్ల ఫ్లాట్లతో పాటు, ఓపెన్ ప్లాట్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలోని నాలుగు ప్రాంతాల్లోని ఓపెన్ ప్లాట్లు, ఖాళీ స్థలాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. ఎటువంటి వివాదాలు లేని భూములు, అందుబాటులో ఉండే ధరలతో నిర్మించిన అపార్ట్మెంట్లు-ఫ్లాట్లను కొనుగోలు చేసుకునేందుకు ఆసక్తి ఉన్నవారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గృహనిర్మాణ సంస్థ కమిషనర్ వి.పి.గౌతం విజ్ఞప్తి చేశారు. ఈ విక్రయాలతో వచ్చిన ఆదాయంతో, ఓఆర్ఆర్ పరిసరాల్లోనూ, ఇతర జిల్లాల్లోనూ సాధారణ ప్రజలకు అందుబాటు లో ఉండేలా హౌసింగ్ పథకాలను చేపట్టాలని భావిస్తున్నారు. వీటిని బహిరంగ వేలం ద్వారా విక్రయించేందుకు అదికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాజీవ్ స్వగృహకు సంబంధించినంత వరకు గాజుల రామారం, పోచారం, ఖమ్మం పోలేపల్లి ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్న టవర్లలో (ఒక్కో దానిలో సుమారు 100 నుంచి 150 వరకు ఫ్లాట్లు ఉన్న టవర్‌ను యూనిట్‌గా) ఏక మొత్తంగా విక్రయించను న్నారు. బిల్డర్లు, ఒక గ్రూప్‌గా ఏర్పడి కొనుగోలు చేయాలనుకున్న వారితో పాటు, హౌసింగ్ కార్యక్రమాలు నిర్వహించే సంస్థలు, బహుళ అంతస్తుల భవనాల అవసరం ఉన్న సంస్థల, వంటి వారు తీసుకునేందుకు వీలు కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు.

వేలం వేయనున్న వాటి వివరాలు...

రంగారెడ్డి జిల్లా తొర్రూరులో 514, కుర్మల్ గూడలో 20, చందానగర్‌లోని 3 ఒపెన్ ఫ్లాట్లు, బండ్లగూడలో 159 పూర్తి అయిన ఫ్లాట్లు, మేడ్చల్-మల్కాజ్ గిరి గాజులరామారంలోని 5 టవర్లలోని పూర్తి కాని కట్టడాలు, పోచారంలోని పూర్తి అయిన 601 ఫ్లాట్లు, అసంపూర్తిగా ఉన్న 6 టవర్లలోని వివిధ రకాల ఫ్లాట్లు, బహదూర్ పల్లిలోని 69 ఓపెన్ ప్లాట్లు ఉన్నాయి. అలాగే మహబూబ్ నగర్ జిల్లాలోని పోతులమడుగులో 111, అమిస్తపూర్‌లోని 45 ఓపెన్ ప్లాట్లను విక్రయించడానికి నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఖమ్మం జిల్లాలో పోలేపల్లిలో అసంపూర్తిగా ఉన్న 8 టవర్లతో పాటు, 3.38ఎకరాల ఖాళీ స్థలాన్ని కూడా బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు.

హౌసింగ్ బోర్డు స్థలాలు...

కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ (కెపిహెచ్‌బి)-4వ ఫేజ్‌లో ఖాళీగా ఉన్న 7ఎకరాల 33 గుంటల విస్తీర్ణంలో ఖాళీ భూములను, అదేకాలనీలో ఉన్న రెండు ఓపెన్ ప్లాట్లును (4598 చదరపు గజాల విస్తీర్ణం, 2420 చదరపు గజాల స్తీర్ణం) ఈ-ఆక్షన్ ద్వారా విక్రయించనున్నారు. అలాగే నాంపల్లిలోని 1148 చదరపు అడుగుల విస్తీర్ణంలోని ఖాళీ స్థలాన్ని, సంజీవరెడ్డినగర్‌లో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్‌కు చెందిన 2605 చదరపు గజాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సంజీవరెడ్డి నగర్‌లోని కమ్యూనిటీ హాల్ (సెల్లార్, స్టిల్ట్, జి+1) 22,285 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 37,070 చదరపు అడుగుల పార్కింగ్ స్థలంతో పూర్తి అయ్యే స్థితిలో ఉండగా ఈ భూములను ఫంక్షన్ హాల్ నిర్వహణ కోసమే వేలం వేయనున్నారు.

అతిపెద్ద జైన వ్యాపార సమ్మేళనానికి రంగం సిద్ధం

విశాలాంధ్ర - శేరిలింగంపల్లి: భారతదేశంలో అతిపెద్ద జైన వ్యాపార సమ్మేళనానికి రంగం సిద్ధమైంది. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జితో) ఆధ్వర్యంలో 'జితో కనెక్ట్ 2025' పేరుతో హైటెక్స్, హెచ్ఐసీసీలో అక్టోబర్ 3 నుంచి 5వ తేదీ వరకు ఈ సమ్మేళనం జరగనుంది. అందులో భాగంగా మాదాపూర్లో గల నోవాటల్ లో కర్టెన్ రైజర్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాషన్ షోతో పాటు 'బ్రైడల్ స్టోరీ' నిర్వహించారు. ఫ్యాషన్ షోకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. మోడల్స్ ర్యాంప్ పై చేసిన వాక్ ప్రేక్షకులను కట్టిపడేసింది. ఈ వేడుకలో జితో బిజినెస్ నెట్‌వర్క్ కింద బిజ్ కనెక్ట్, జితో గోల్ఫ్ కప్, జైన్ పావిలియన్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టాళ్ల బుకింగ్‌లు, స్పాన్సర్‌షిప్ అవకాశాలను అధికారికంగా ప్రారంభించారు. జితో హైదరాబాద్ చాప్టర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాజెక్ట్ 'ది బ్రైడల్ స్టోరీ'ని ప్రారంభించారు. జితో లేడీస్ వింగ్ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక వివాహ ప్రదర్శన ప్రపంచవ్యాప్తంగా పర్యటించనుంది. ఇందులో డిజైనర్లు దీప్తి రెడ్డి, ప్రికీ అంగ్రిష్, రోజీ అహ్లువాలియా, పల్లవి జైపూర్ తమ డిజైన్‌లను ప్రదర్శిస్తున్నారు. జితో కనెక్ట్ గేమ్-చేంజింగ్ వేడుకగా నిలవనుంది. ఈ కార్యక్రమానికి హాలిడే బజార్ టైటిల్ స్పాన్సర్‌గా, శివరాజ్ లక్ష్మీచంద్ జువెల్లర్స్ జువెలర్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నాయి. ఈ సమ్మేళనం యువత, ఆవిష్కరణ, భవిష్యత్తు అనే థీమ్ ఆధారంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జితో అపెక్స్ చైర్మన్ పృథ్వీరాజ్ ఎస్ కొఠారి మాట్లాడుతూ ఎనిమిది లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ సమ్మేళనం జరగనుందన్నారు. వెయ్యికి పైగా వ్యాపార స్టాల్స్ ఉంటాయన్నారు.

రెండు లక్షలకు పైగా సందర్శకులు విచ్చేయనున్నారన్నారు. యాభై వేలకు పైగా చేంజ్‌మేకర్స్ పాల్గొననున్నారని వివరించారు. అంతర్జాతీయ స్థాయి స్పీకర్లు, స్టార్టప్ ప్రదర్శనలు, నెట్‌వర్కింగ్ ఫోరమ్‌లు, సాంస్కృతిక కార్యక్రమాలు ఈ సమ్మేళనాన్ని ప్రత్యేకంగా మలిచేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆర్థిక సుస్థిరత, విద్య, సేవ అనే మూడు విభాగాలపై దృష్టి సారిస్తున్నామన్నారు.

ఎదుగుదలను ఓర్వలేక కుట్రలు : ఎంపీ కృష్ణయ్య

విశాలాంధ్ర - బషీర్ బాగ్: బయో డీజిల్ అయిన ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల పర్యావరణానికి ఎలాంటి ప్రమాదం లేదని జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, భూపేష్ సాగర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ ఆర్.కృష్ణయ్య మాట్లాడుతున్న గద్వాల జిల్లా రాజోలు మండలం ధన్ వాడ గ్రామం దగ్గర ఉన్న ఇథనాల్ పరిశ్రమపై ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనాల కోసం కొంత మంది నాయకులు ప్రజలను రెచ్చగొట్టి దాడులు చేయించడం సరైంది కాదన్నారు. అడ్డుకుంటున్న నాయకులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల ద్వారా యువతకు ఉపాధి దొరుకుతుందని అన్నారు. ఫ్యాక్టరీ వల్ల విషగాలులు వెలువడి, కాలుష్యం అవుతుందని రకరకాల దుష్ ప్రచారం కల్పించి ఫ్యాక్టరీని అడ్డుకోవద్దని అన్నారు. 99 శాతం పరిశ్రమలు అగ్ర కులస్థులకే ఉన్నాయని, బ్యాంక్ లోన్లు సైతం ఎగ్గొడుతున్నారని ఆరోపించారు. ఇథనాల్ పరిశ్రమ బీసీ అయినందుకే అక్కసుతో ఆ ఫ్యాక్టరీపై దాడులకు తెగబడుతున్నారని అన్నారు. కొంత మంది రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను రెచ్చగొట్టి ఆ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అన్నారు. కేంద్రం ప్రభుత్వం భవిష్యత్తులో కాలుష్య రహిత బయో డీజిల్ డీజిల్ ప్రాజెక్టులను ప్రోత్సహిస్తూ సబ్సిడీలు కల్పిస్తుందని గుర్తు చేశారు. పండించిన వివిధ ధ్యాన్యాలను కొనుగోలుదారులు లేక నేలపాలు, సముద్రం పాలు చేస్తున్నారని ఇలాంటి ఫ్యాక్టరీలతో రైతులకు సైతం ఉపాధి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు గ్రేటర్ హైదరాబాద్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు నీరడి భూపేష్ సాగర్, నీలవెంకటేష్, రాజేందర్, చంద్రశేఖర్ అనంతయ్య, జక్కుల వంశీ నిమ్మల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

కాచిగూడ రైల్వే స్టేషన్ ముఖ ద్వార

విద్యుత్ దీపాలంకరణను జాతికి అంకితం చేయనున్న కేంద్ర మంత్రి

విశాలాంధ్ర - హైదరాబాద్ : కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, కాచిగూడ రైల్వేస్టేషన్‌లో ఆదివారం కాచిగూడ రైల్వేస్టేషన్ ముఖద్వార విద్యుత్ దీపాలంకరణను జాతికి అంకితం చేస్తారు. ఈ కార్యక్రమంలో ఇతర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు. వీరితోపాటు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, ఇతర సీనియర్ రైల్వే అధికారులు కూడా హాజరవుతారు. నగరంలోని ఎక్కువ మంది రైలు వినియోగదారులకు సేవలను అందిస్తున్న కాచిగూడ రైల్వే స్టేషన్ హైదరాబాద్ జంట నగరాల్లోని ప్రధాన టెర్మినల్స్‌లో ఒకటి. ఇది హైదరాబాద్ డివిజన్‌లోని ఒక ముఖ్యమైన స్టేషన్ 5 ప్లాట్‌ఫారమ్‌లను కలిగి ఉంది. ఇందులో ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలు కల్పించబడ్డాయి. ఈ స్టేషన్ రోజుకు సగటున 103 రైళ్లు, సగటున 45,000 మంది ప్రయాణీకులకు సేవలను అందిస్తూ ఇప్పటి వరకు లక్షలాది మంది రైలు వినియోగదారులకు ఉత్తమ అనుభవాన్ని అందించడంలో 100 కంటే ఎక్కువ ఫలప్రదమైన సంవత్సరాలను పూర్తి చేసుకుంది. పర్యాటక అనుకూల కార్యక్రమాలలో భాగంగా, కాచిగూడ రైల్వే స్టేషన్ ముఖ ద్వారాన్ని విద్యుత్ దీపాలంకరణను రూ.2.23 కోట్ల అంచనా వ్యయంతో ప్రకాశవంతం చేయాలనే ప్రతిపాదనను పర్యాటక మంత్రిత్వ శాఖ ఆమోదించగా సదరు పనిని దక్షిణ మధ్య రైల్వేలోని హైదరాబాద్ డివిజన్ అమలు చేసింది. ఈ కార్యక్రమం నిర్మాణ సౌందర్యాన్ని సృష్టించడం, ఇండో-సార్సెనిక్/ ఇండో గోతిక్ నిర్మాణ శైలిని, దాని గొప్ప వారసత్వాన్ని సరైన ప్రకాశంతో హైలైట్ చేయడం ప్రధాన లక్ష్యం. ఈ అలంకరణలో వివిధ రంగుల నేపథ్యాలను ఉపయోగించి దీపాలను అలంకరించడం వలన స్థానిక, జాతీయ, అంతర్జాతీయ సందర్భాలు, కార్యక్రమాల ఉత్సాహం పెరుగుతుంది. ఇది ప్రయాణీకులకు, ప్రజలకు, పర్యాటకులకు రాత్రిపూట దృశ్యమానమైన వాతావరణాన్ని అందిస్తుంది. ఈ అలంకరణలో విద్యుత్ పరికరాలు అవుట్ డోర్ టైప్ ఆర్.జి.బి., ఎల్.ఈ.డి, ఐ.పి 66 వంటి తాజా ఆధునిక పరికరాలతో తయారు చేయబడ్డాయి. అందువలన ఇవి వివిధ లైటింగ్ పథకాలకు అనువైన 512 డి.ఎం.ఎక్స్ కంట్రోల్ సిస్టమ్, సెకండరీ ఆప్టిక్స్‌కు మద్దతు ఇచ్చే అంతర్నిర్మిత డి.ఎం.ఎక్స్ డీకోడర్‌తో ఐ.పి 66 రేట్ చేయబడ్డాయి. లైటింగ్ పర్యావరణ పరంగా సురక్షితమైనది, కాంతి కాలుష్య రహితం, లూమినైర్‌లు, ఎలక్ట్రికల్ ఉపకరణాలు సాధారణ ప్రజలకు అందుబాటులో లేకుండా నిర్మాణాత్మకంగా సురక్షితమైన మౌంటు ఏర్పాట్లు చేయబడ్డాయి. అధిక సర్జ్ వోల్టేజ్‌ల నుండి నిరోధించడానికి బహుళ ప్రదేశాలలో తగిన రేటింగ్, అంకితమైన రాగి ప్లేట్ ఎర్తింగ్‌తో కూడిన సర్జ్ ప్రొటెక్షన్ పరికరం అందించబడింది. మొత్తం వ్యవస్థ యొక్క రక్షణ, భద్రత, శక్తి సామర్థ్యంపై కీలక దృష్టితో స్టేషన్ యొక్క వారసత్వ నిర్మాణాన్ని మెరుగైన రంగులతో అలంకరించడం ఈ విద్యుత్ దీపాలంకరణ లక్ష్యం.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

విశాలాంధ్ర - అమనగల్లు : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు వీటాయిపల్లిలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పర్వతాలు, రవీందర్, గాస్య నాయక్ శనివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం లబ్దిదారులకు ప్రొసీడింగ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లబ్దిదారులు నిబంధనల మేరకు ఇళ్లు నిర్మించుకోవాలని అన్నారు. ప్రజాపాలనలో ఇల్లు లేని నిరుపేదలకు ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని స్పష్టం చేశారు. నియోజకవర్గానికి మొదటి విడతగా 3,500 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. దశల వారీగా అర్హులందరికీ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధికి, పేదరిక నిర్మూలనకు సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ప్రజా ప్రభుత్వం కులమతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, పర్వతాలు, రాగ్య నాయక్, శారద, వెంకటేశ్వర రెడ్డి, తిరుమలేష్, జంగయ్య, కీమా నాయక్ రాజేష్ తదితరులున్నారు.

బికోటను విడుదల చేసిన బేయర్

విశాలాంధ్ర - కరీంనగర్ : వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ వంటి జీవ శాస్త్ర రంగాలలో అత్యున్నత సామర్థ్యాలు కలిగిన ప్రపంచ సంస్థ అయిన బేయర్, కాండం తొలుచు పురుగులను సమర్థవంతంగా నివారించడంలో వరి రైతులకు సహాయపడటానికి రూపొందించిన కొత్త ఉత్పత్తి బికోటను విడుదల చేసినట్లు బేయర్ క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు తెలిపారు. బేయర్ ఆధ్వర్యంలో పలు ఆవిష్కరణల తర్వాత బికోటను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ హానికరమైన కీటకాల నుండి మెరుగైన రక్షణను అందించడానికి బికోట బేయర్ ప్రత్యేకమైన ఆవిష్కరణను మిళితం చేస్తుంది. జూన్ 2025 నుండి పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, పశ్చిమ యుపి, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో సహా వరి పండించే కీలక రాష్ట్రాలలో బికోట అందుబాటులో ఉంటుందన్నారు. కాండం తొలుచు పురుగులు వరి పంటలకు అత్యధిక స్థాయి నష్టాన్ని కలిగిస్తాయి, దీని వలన దిగుబడి తగ్గుతుంది. దీర్ఘకాలిక పంట రక్షణను అందిస్తుందన్నారు. ఒకే ఒక సారి వినియోగంతో, రైతులు మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇతర పరిష్కారాలతో పోలిస్తే ఎక్కువ కాలం పాటు అదనపు రక్షణను పొందవచ్చు. అదనంగా, ఇది మెరుగైన వేర్లు పిలకలు అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. మొత్తం పంట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులలో కాండం తొలుచు పురుగుల ఉధృతిని నియంత్రించడంలో కీలక సవాలును పరిష్కరించడానికి సహాయపడుతుంది. అధిక దిగుబడిని నిర్ధారిస్తూనే ఉంటుందని తెలిపారు.

గ్రావ్టన్ మోటార్స్‌తో వ్యూహాత్మక ఒప్పందం

విశాలాంధ్ర - శేరిలింగంపల్లి: హైపర్ ఎలక్ట్రిక్ వచ్చే 24 నెలల్లో 10,000 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయడానికి హైపర్ ఎలక్ట్రిక్ గ్రావ్టన్ మోటార్స్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం, భారత దేశం అంతటా స్థిరమైన చివరి మైలు డెలివరీ ఫ్లీట్లను విస్తరించాలనే హైపర్ దీర్ఘకాలిక లక్ష్యానికి బలమైన మద్దతును ఇస్తుంది. గ్రావ్టన్ మోటార్స్ భారతదేశపు తొలి పూర్తి స్థాయి ఈవీ టెక్నాలజీ కంపెనీగా గుర్తింపు పొందింది. వారి ఎలక్ట్రిక్‌వాహనాలు అధిక పనితీరుతో, అగ్ని నిరోధకంగా దృఢంగా ఉంటాయి. ఇవి ప్రత్యేకంగా భారతీయ రహదారులకు గిగ్ వర్కర్ల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడ్డాయి. హైపర్ అవసరాలకు ఇవి బాగా సరిపోవడంతో గ్రావ్టన్ ఉత్తమ భాగస్వామిగా మారింది. గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకుడు పరశురామ్ పాకా మాట్లాడుతూ "గ్రావ్టన్‌లో మేము కేవలం ఈవీలు తయారు చేయడం కంటే ఎక్కువ చేస్తాము, భద్రత, విశ్వసనీయత నిజమైన భారతీయ ఆవిష్కరణల ద్వారా నమ్మకాన్ని నిర్మిస్తామన్నారు. హైపర్‌తో మా భాగస్వామ్యం పూర్తిగా భారత్‌లో తయారైన, మన్నికైన అధిక పనితీరు గల ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా చివరి మైలు రైడర్లను శక్తివంతం చేయాలనే మా భాగస్వామ్య లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది." అని చెప్పారు. హైపర్ ఎలక్ట్రిక్ సీఈఓ తల్లూరి సాయి రాహుల్ మాట్లాడుతూ, "గ్రావ్టన్ మోటార్స్‌తో మా భాగస్వామ్యం నాణ్యతతో కూడిన స్కేలింగ్‌కు మాకు విశ్వాసాన్ని అందిస్తోంది.

తుర్కయంజాల్‌ను స్వచ్ఛంగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర - తుర్కయాంజల్ : తుర్కయాంజల్ పురపాలక సంఘాన్ని స్వచ్ఛ తుర్కయాంజల్‌గా తీర్చిదిద్దే బాధ్యత మనందరిపైన ఉందని మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి అన్నారు. పుర ప్రజలందరూ తడి పొడి హానికర చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోలకి మాత్రమే ఇవ్వాలని అన్నారు. స్వచ్ఛ ఆటోలు రానిచో మా దృష్టికి తీసుకురావాల్లని ఎవరు కూడా బహిరంగ ప్రదేశాలలో చెత్తను చేయరాదని, బహిరంగంగా చెత్త వేసిన పలువురికి జరిమానా విధించి హెచ్చరించినట్లు ఆయన తెలిపారు. పలు కాలనీలో తడి పొడి హానికర చెత్తను గురుంచి వివరించి వేరుచేయాల్సిన ఆవశ్యకతను గురుంచి తెలియజేసారు. అలాగే పలు దుకాణ సముదాయాలను తనిఖీలు చేసి ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు.

అలస్కా ప్లే స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ

విశాలాంధ్ర-దుండిగల్: ప్లేస్కూల్స్ పిల్లల శ్రేయస్సు, విద్యాభివృద్ధికి చాలా ఉపయోగపడతాయని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గం 130 - సుభాష్ నగర్ భాగ్యలక్ష్మి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన "అలస్కా ప్లే స్కూల్"ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ పిల్లల విద్యా ప్రారంభంలో ఆడుతూ పాడుతూ విద్యను అభ్యసింపచేయడంలో ప్లే స్కూల్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ హేమలతా సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, భాగ్యలక్ష్మి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాగర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంటి మల్లేష్, యాదగిరి, నరేందర్ రెడ్డి, ఆనంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న మంత్రి కోమటిరెడ్డి

విశాలాంధ్ర - నల్లగొండ బ్యూరో : ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రార్థించారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి పుట్ట మండపాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లా ప్రజలు ఎల్లప్పుడు సుఖః శాంతులతో, పాడిపంటలతో వర్ధిల్లాలని, ప్రజలు అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు పొంది ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. అమ్మవారి దేవాలయ అభివృద్ధితోపాటు, ధర్వేశిపురం, కనగల్లు అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని అన్నారు. ధర్వేశిపురంలో ప్రత్యేకించి సిసి రోడ్ల నిర్మాణం, సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్, ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు నల్గొండతో పాటు, చుట్టుపక్కల జిల్లాల నుంచి సైతం పెద్ద సంఖ్యలో వస్తున్నారని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దశలవారిగా దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి వెల్లడించారు.

దళిత జర్నలిస్టులపై వివక్షత సరికాదు : పాల్ రాజ్

విశాలాంధ్ర-భద్రాచలం : జర్నలిస్టులుగా వృత్తిపట్ల నిబద్ధతతో పని చేస్తున్న కొందరు దళిత జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని కొత్తగూడెం జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ అన్నారు. భద్రాచలం మాల మహానాడు పట్టణ కమిటీ సమావేశం బర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఏఎంసి కాలనీలో ఏర్పాటు చేసారు. ఇందులో పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ నిజాలు రాస్తున్న దళిత జర్నలిస్టులను అక్రమ కేసుల ద్వారా భయపెట్టడం తగదన్నారు. స్థానిక ఆలయంలో జరుగుతున్న పరిణామాలపై కథనాలు ప్రచురించిన కొంతమంది దళిత జర్నలిస్టులను ఇబ్బంది పెట్టే విధంగా కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఆలయంలో ఏదైనా పొరపాటు జరిగితే సరిదిద్దుకోవాల్సిన అధికారులు మత ప్రాతిపదికన నోటీసులు పంపించి కక్ష పూరిత వైఖరి అవలంభిస్తే మాల మహానాడు నాయకత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఇకనుంచి ఇలాంటి ధోరణి మానకపోతే మాల మహానాడు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపడుతామన్నారు.

ఎర్ర జెండాలను అంతం చేయడం ఎవరి తరం కాదు...

విశాలాంధ్ర బ్యూరో-పెద్దపల్లి: నిరుపేద ఉన్నంతకాలం కమ్యూనిస్టులు ఉంటారని ఎర్రజెండాలను అంతం చేయడం ఎవరి తరం కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎస్ఎస్ గార్డెన్లో సిపిఐ మండల పట్టణ పదవ మహాసభలు నిర్వహించడం జరిగింది. మహాసభల సూచకంగా ఎర్రజెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ హాజరై మాట్లాడుతూ కులాలు మతాలు పేదరికం, ఉన్నంత కాలం కమ్యూనిస్టులుంటరాని అన్నారు.ఈనెల పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎంబి గార్డెన్‌లో 28న జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అమిత్‌షా వామ పక్ష పార్టీలతో పాటు మావోయిస్టు పార్టీలు దేశంలో ఉండవద్దని 2026 మార్చి 31 నాటికి మావోయిస్టులను లేకుండా చేస్తామని ప్రకటించడం, మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటులతో కర్రెగుట్టలో నరమేదాన్ని సృష్టిస్తున్నారన్నారని, ఇప్పటికే మావోయిస్టులను 500 మందికి పైగా బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో కాల్చి చంపారని, దుర్మార్గమైనటువంటి పరిస్థితిని ఈ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పాషవికంగా వ్యవహరిస్తున్న తీరును మేము ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా కాగార్ ఆపరేషన్ ని నిలిపివేయాలని మావోయిస్టులతో చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ పెద్దపల్లిలో పార్టీ నూతన శాఖలు పార్టీని మరింత బలోపేతం చేయాలని రాబోయే కాలంలో పార్టీ ప్రజాసంఘాల నిర్మాణంలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ ప్రజాప్రతినిధులుగా పోటీ చేసి గెలవాలన్నారు.

త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్ : ఎమ్మెల్యే కూనంనేని

విశాలాంధ్ర - కొత్తగూడెం అర్బన్ : త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం పట్టణ పరిధిలోని బొడగుట్ట ఈద్గా మైదానంలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారతదేశంలో అన్ని పండుగలకు కులమతాలకతీతంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. రాగద్వేశాలు వీడనాడి ప్రతి ఒక్కరు సామరస్యా భావాలతో కలిసి మెలిసి జీవించినప్పుడే సమాజంలో శాంతిని, ప్రగతి ఏర్పడతాయన్నారు. పేద, ధనిక తారతమ్యం లేకుండా పండుగ ఉత్సవాలను అందరూ జరుపుకోవాలన్నారు. పండుగలు జరుపుకునే స్థితిలో లేని పేదలకు తమవంతు కర్తవ్యంగా తోడ్పాటును అందించి వేడుకల్లో భాగస్వామ్యం చేయడం అభినందనీయమన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్, బిజెపి శ్రేణులు ముస్లిం మైనార్టీలను దేశద్రోహులుగా ముద్రిస్తూ వెలివేసే కుట్రలకు పాల్పడుతోందన్నారు. ముస్లిం వ్యతిరేఖ చట్టాలను తీసుకువస్తూ ముస్లిం మైనార్టీలను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నట్లు ఆరోపించారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బంగడుపుకునే నీచ రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. భారత జాతి ప్రజలంతా ఆర్ఎస్ఎస్, బిజెపి కుట్రలను తిప్పి కొట్టాలని కూనంనేని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా, సబ్ డివిజన్ పోలీస్ అధికారి రహమాన్, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి, నాయకులు వాసిరెడ్డి మురళి, అన్వర్ అలీ, అమీర్ ఖాద్రి, అయుబ్, ఇస్మాయిల్ ఖాన్, అబ్దుల్ రబ్, ఆబిద్ హుస్సేన్, కరీం పాషా, జావేద్, తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా వాసా స్మారక పురస్కారాల ప్రదానోత్సవం

విశాలాంధ్ర - చిక్కడపల్లి: కిన్నెర ఆర్ట్ థియేటర్స్-వాసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత్రి వాసా ప్రభావతి జయంతిని త్యాగరాయ గానసభలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పూర్వ సలహాదారుడు డా. కేవీ.రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పెద్దలను స్మరించుకునే వారికి భగవంతుని కృప ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆచార్య అనుమాండ్ల భూమయ్యకు డాక్టర్ వాసా ప్రభావతి జీవన సాఫల్య ప్రతిభా పురస్కారం ప్రదానం చేశారు. అమెరికాకు చెందిన వాసా ఫౌండేషన్ సాహితీ కిరణం మాసపత్రిక సంయుక్తంగా నిర్వహించిన కథల పోటీలో సాక్షి విశ్రాంత పాత్రికేయుడు సీహెచ్.శర్మ రాసిన పెళ్లికాని ప్రసాద్ కథకు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖుల సాహితీవేత్త ఓలేటి పార్వతీశం, కిన్నెర సంస్థ ప్రతినిధి మద్దాలి రఘురాం, సాహితీ కిరణం సంపాదకులు సుబ్బారావు, పాలపిట్ట సంపాదకులు గుడిపాటి వెంకటేశ్వర్లు, రచయిత్రి శైలజా మిత్ర, ప్రకాష్ మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యం

విశాలాంధ్ర - కారేపల్లి : రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవారు సగౌరవంగా బ్రతికే విధంగా, వారికి ఇల్లు నిర్మించి ఇవ్వడం, అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని పథకాలను వర్తింపజేయడం, అన్ని వర్గాల వారిని బాగు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వైరా శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని భాగ్యనగర్ తండా, పోలంపల్లి, సూర్యతండ, రావోజీ తండా, అప్పాయిగూడెం గ్రామాలలో స్థానిక నాయకులతో ఎమ్మెల్యే కలిసి ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్లు త్వరగా నిర్మించుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రజలకు అందరూ అభివృద్ధి చెందే విదంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతున్నట్టు తెలిపారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ నియోజకవర్గంలోని అన్ని మండలాల కెల్లా సింగరేణి మండలాన్ని అభివృద్ధి బాటలో ముందు బాగాన ఉంచుతానని చెప్పారు. కార్యకర్తలు సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకుపోవాలని సూచించారు. ఇదే సభలో 55 మందిఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్, హౌసింగ్ బోర్డు ఏఈ డి నాగేందర్, గ్రామ కార్యదర్శి నెహ్రు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు పాల్గొన్నారు.

ఘనంగా బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర - అమనగల్లు: ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్, మాడుగుల, మండల కేంద్రాల్లో, తదితర గ్రామాల్లో బక్రీద్ పండుగ పర్వదిన వేడుకలను శనివారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయాన్నే నూతన దుస్తులు ధరించి దగ్గర్లోని ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం ఒకరికి ఒకరు అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మత గురువు మౌలానా అబ్దుల్ వాహేద్ బక్రీద్ దేశాన్ని వివరించారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకుంటారని, త్యాగనిరతికి బక్రీద్ పండగనిదర్శమన్నారు.ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా మైనారిటీలందరూ భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకున్నారు. బక్రీద్ విశిష్టతలో భాగమైన ఖుర్బానీని నిరుపేదలకు దానంగా అందజేశారు. అనంతరం కబరుస్థాన్లో చనిపోయిన బంధుమిత్రుల సమాధులపై పూలు వేసి వారి ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థిం చారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజాప్రతినిధులు, నాయకులు ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమనగల్లు పట్టణంలో మసీదులో బక్రీద్ను పురస్కరించుకొని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రార్థనలు చేసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ సమీపంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

జూన్ 29న ఫెమి-9 బ్యూటీ ఫ్యాషన్ మీట్

విశాలాంధ్ర-బషీర్ బాగ్ : ఈనెల 29న బేగంపేట్ ఫ్యామిలీ వరల్డ్‌లో ఫెమి-9 బ్యూటీ ఫ్యాషన్ మీట్ కార్యక్రమాన్ని ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు నిర్వహిస్తున్నట్లు ఫెమి-9 ఉమెన్స్ క్లబ్ అధ్యక్షురాలు అనూష పేర్కొన్నారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌లను ముఖ్య అతిథి ఆలె దేవితో కలసి ఆవిష్కరించి మాట్లాడారు. ఇది బ్యూటీ, ఫ్యాషన్ ఇండస్ట్రీలను ఇష్టపడే వాళ్ళను ఒక్కచోట కలిపేందుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేకుండా రూపొందించిన కార్యక్రమం అన్నారు. అంటే ఇందులో భాగంగా సెల్ఫ్ మేకప్, నేయిల్ ఆర్ట్, పాలిష్, డాన్స్, ఫైర్ లెస్ కుకింగ్, హెయిర్ స్టైల్ కాంపిటేషన్స్, ప్లస్ సైజ్, మదర్, డాటర్, కపుల్, పెట్, కిడ్స్ ఫ్యాషన్ షో కార్యక్రమాలతో పాటు సెమినార్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా సెల్ హెల్త్ అధినేత్రి సి.ప్రవీణ, బ్రిలియంట్ స్కూల్ అధినేత్రి రూపరెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఫ్యాషన్ రంగానికి చెందిన వారే కాకుండా ప్రజలు కూడా హాజరు కావచ్చన్నారు. సంస్థ కార్యదర్శి విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు హేమ వర్మ, రాజేష్ పాల్గొన్నారు.

ఫ్లెమింగ్ ల్యాబొరేటరీ కార్మికులకు అండగా ఉంటా

విశాలాంధ్ర-దుండిగల్ : ఫ్లెమింగ్ ల్యాబరేటరి కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి షాపూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఫ్లెమింగ్ ల్యాబరేటరీ కార్మికులు మర్యాదపూర్వకంగా కలిసి కార్మిక ఒప్పంద అగ్రిమెంట్‌కు కృషి చేసిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యేని శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలకు, కార్మిక కర్షకులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు. ఈ సమాజ మనుగడ శ్రామిక లోకంతో ముడిపడి ఉందన్నారు. రాజనీతిజ్ఞుడిగా ప్రజలకు సేవచేస్తూ, కార్మిక నాయకుడిగా కార్మికుల సమస్యలపై పోరాడుతనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్వైసర్ మల్లేశం, జనరల్ సెక్రెటరీ వెంకటేశ్వరరావు, కార్మిక సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రహమత్‌నగర్, ఎస్పీఆర్ హిల్స్ ఈద్గాలో

ముస్లిం సోదరుల నమాజ్

విశాలాంధ్ర - జూబ్లీహిల్స్ : బక్రీద్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదరులు రహమత్ నగర్ డివిజన్‌లోని ఎస్‌పిఆర్ హిల్స్, క్రీడ మైదానంలో కార్పొరేటర్ సియ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తాత్కాలిక ఈద్గాలో పెద్ద ఎత్తున సమాజు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ ప్రార్ధనలకు ఇస్లాం బోధకులు నక్ష బంధీ ముస్లిం సోదరులకు నమాజ్ చదివించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధేయతకు, సోదరభావానికి బక్రీద్ పండుగ నిదర్శనంగా నిలుస్తున్నారు. ప్రవక్త ఇబ్రహీం తన కుమారుడైన ఇస్మాయిల్‌ను బలి ఇచ్చే సమయంలో అల్లాహ్ హు ఆజ్ఞను పాటించినందుకు ప్రేమ విధేయతకు నిలిచిందన్నారు. ప్రతి మానవ సోదరులందరూ సోదరా భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్‌నగర్, రెహమత్ నగర్, ఎస్పిఆర్ హిల్స్ కార్మికనగర్ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొని ప్రార్థనలను భక్తిశ్రద్ధలతో చేశారు.

మావోయిస్ట్ నాయకులను వెంటనే కోర్ట్‌లో హాజరు పరచాలి

విశాలాంధ్ర - హైదరాబాద్ : ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవి ప్రాంతంలోని ఒక గ్రామంలో శుక్రవారం మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ మెంబర్ సుధాకర్, తెలంగాణ రాష్ట్ర కమిటీ మెంబెర్ మైలారపు ఆడేళ్ళు ఏ భాస్కర్, బండి ప్రకాష్, నేషనల్ పార్క్ కార్యదర్శి దిలీప్, మద్దెడు ఏరియా కార్యదర్శి సీటు, రామన్న డిసి మెంబర్, మున్నా, సునీత, మహేష్‌లతో పాటు పది మంది మావోయిస్ట్ నాయకులను పోలీసులు ప్రాణాలతో పట్టుకొన్నారు. సుధాకర్‌ను ఎన్కౌంటర్ పేరున హత్య చేశారు. అలాగే శనివారం సాయంత్రం భాస్కర్‌ను కూడా ఎన్కౌంటర్ పేరున హత్య చేశారు. ఇంకా వారి అదుపులోని బండి ప్రకాష్, మిగతా మావోయిస్టు నాయకులను ఎన్కౌంటర్ పేరున హత్య చేసే ప్రమాదముందని, వారికి ఎలాంటి హాని తల పెట్టకుండా వెంటనే కోర్టులో హాజరు పరచాలని తెలంగాణ పౌరహక్కుల సంఘం అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రాణాలతో దొరికిన మావోయిస్టు నాయకులను ఎన్కౌంటర్ పేర హతమార్చడం చట్ట వ్యతిరేకమని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామికవాదులు, ప్రతిపక్ష పార్టీలు దీన్ని ముక్త కంఠంతో ఖండించాలని కోరారు. మావోయిస్ట్ పార్టీ ప్రకటించినట్లుగా కేంద్ర ప్రభుత్వం కూడా కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్ట్ పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు.

‘విశాఖ’ బ్యాంక్ నికర లాభం రూ.71.77 కోట్లు

- 2025-26 లావాదేవీల లక్ష్యం రూ.8,600 కోట్లు
- ఈ ఏడాది మరో 5 కొత్త బ్రాంచ్‌ల ప్రారంభం
- చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు

విశాలాంధ్ర – విశాఖ:
విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు (వీసీబీ) 2023–24, మార్చి 31 నాటికి రూ.71.77 కోట్లు నికర లాభం ఆర్జించిందని చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు తెలిపారు. ద్వారకానగర్‌లోని బ్యాంకు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 55 బ్రాంచిలు, 1,11,593 మంది సభ్యులు ఉన్నట్లు వివరించారు. వీసీబీలో షేరు ధనం రూ.389.55 కోట్లు, డిపాజిట్లుగా రూ.4,354.73 కోట్లు ఉన్నాయన్నారు. రూ.3,436.47 కోట్లు రుణాలు అందించినట్టు తెలిపారు. ఇందులో 95 శాతం కోటి రూపాయల కంటే తక్కువ మొత్తం అందజేశామని పేర్కొన్నారు. సామాన్యులకు ప్రాధాన్యమిస్తూ లక్షా 30 వేల మంది రుణగ్రహీతలకు వారి అవసరాలకు తగినట్లుగా సేవలందిస్తూ వివిధ వర్గాల మన్ననలు పొందుతున్నట్లు పేర్కొన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి దాదాపు రూ.7,800 కోట్లకు ఆర్థిక లావాదేవీలు చేరుకున్నాయన్నారు. ఆరోగ్య బీమా పథకం ద్వారా వీసీబీ సభ్యులకు వైద్య బీమా అందిస్తున్నామని చెప్పారు. మరణించిన సభ్యుల కుటుంబాలకు వారి షేరు ధనానికి సమానంగా కనిష్ఠంగా రూ.5 వేలు, గరిష్ఠంగా రూ.లక్ష వరకు ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ప్రమాదంలో మరణించిన సభ్యుల కుటుంబాలకు రూ.50 వేలు అదనంగా చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. సభ్యుల పిల్లలకు విద్యా పురస్కారాలు అందజేస్తున్నామని వివరించారు. 2025–26 ఆర్థిక సంవత్సరాంతానికి రూ.8,600 కోట్లకు ఆర్థిక లావాదేవీలు లక్ష్యం కాగా ఈ ఏడాది మరో ఐదు బ్రాంచిలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది చివరినాటికి నూజివీడు, తెనాలి, అమలాపురం, హైదరాబాద్, విశాఖపట్నంలలో కొత్త బ్రాంచిలను ప్రారంభించి, మొత్తం బ్రాంచిల సంఖ్య 60కి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వివరించారు. భవిష్యత్‌లో నంద్యాల, అన్నమయ్య, సత్యసాయి, ఖమ్మం, నల్గొండ, వరంగల్ ప్రాంతాల్లోనూ బ్యాంకు సేవలను విస్తరించాలని భావిస్తున్నామని అన్నారు. నాన్ షెడ్యూల్డ్ హోదాలో ఉన్న తమ బ్యాంకుకు షెడ్యూల్డ్ హోదా కల్పించేందుకు వీలుగా ఆర్‌బీఐకి ప్రతిపాదనలు పంపనున్నట్టు చెప్పారు. షెడ్యూల్డ్ హోదా ఉన్న బ్యాంకులతో పోల్చుకున్నా తమ బ్యాంకు అనేక అంశాల్లో మెరుగైన పనితీరును కనబరుస్తుందని వివరించారు. చోడవరంలో స్థలాన్ని కొనుగోలు చేసి కొత్తగా బ్రాంచిని ప్రారంభించిందన్నారు. గాజువాకలో బ్రాంచికు సొంత భవన నిర్మాణం ప్రారంభమైందన్నారు. గోపాలపట్నంలో 900 గజాల స్థలాన్ని కొనుగోలు చేశామని, త్వరలో నిర్మాణం ప్రారంభమవుతుందన్నారు. అమరావతి రాజధాని దృష్ట్యా విజయవాడ కేంద్రంగా కూడా బ్రాంచిలను ఏర్పాటు చేసేందుకు భవనాలను నిర్మించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నామన్నారు. మద్దిలపాలెం కాకతీయ కన్వెన్షన్ హాలులో ఆదివారం జరగనున్న 110వ మహాజన సభలో డివిడెండ్ ప్రకటించనున్నట్టు తెలిపారు. డైరెక్టర్లు సూరపనేని నాగభూషణ చౌదరి, ఏజే స్టాలిన్, నామాన కామరాజు, వి. చంద్రశేఖర్, జేవీ సత్యనారాయణమూర్తి, గుళ్లపల్లి జనార్దనరావు, సిహెచ్. ఆదినారాయణ శాస్త్రి, పి. వెంకట రమణారావు, కె. ప్రసాదరావు, ఉప్పలపాటి పార్వతిదేవి, సి. కోటేశ్వరరావు, సి. కృష్ణమోహనరావు, ఎ.రామకృష్ణారావు, ఈమని అవని, పి.వి. నరసింహమూర్తి, సిహెచ్. రామారావు, ఎన్. అంజయ్య, డైరెక్టర్ (కో ఆప్టెడ్) డా. రామమూర్తి వైద్యనాథన్, సీఈఓ వి.వి.బి. వరలక్ష్మి పాల్గొన్నారు.

సీపీఐ నేతలతో పలస్తీనా రాయబారి భేటీ

న్యూఢిల్లీ:
భారత్‌లో పలస్తీనా రాయబారి అబ్దుల్లా అబు షావేష్ శనివారం సీపీఐ ప్రధాన కార్యాలయం అజయ్‌భవన్‌ను సందర్శించారు. ఆయనకు సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు పల్లవ్‌సేన్‌గుప్తా, రామ కృష్ణ పాండా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నేతలు పలస్తీనా ప్రజలు, వారి న్యాయమైన డిమాండ్లకు సంఘీభావాన్ని పునరుద్ఘాటించారు. భారత దీర్ఘకాల విదేశాంగ విధాన సంప్రదాయానికి అనుగుణంగా, పలస్తీనాకు మద్దతుగా ప్రజాభిప్రాయాన్ని బలోపేతం చేయడంపై సమావేశంలో చర్చించారు.

ఆయిల్ పామ్ రైతుల్ని ఆదుకోండి

ప్రధానికి ఏఐకేఎస్ బహిరంగ లేఖ

న్యూఢిల్లీ:
కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల తీవ్ర సంక్షోభ పరిస్థితుల్ని ఎదుర్కొంటున్న ఆయిల్‌పామ్ రైతుల్ని ఆదుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అఖిలభారత కిసాన్ సభ (ఏఐకేఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏఐకేఎస్ అధ్యక్షులు రాజన్ క్షీర్‌సాగర్, ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి బహిరంగ లేఖ రాశారు. వంట నూనెల ధరల్ని అరికట్టే లక్ష్యంతో ముడి పామాయిల్ (సీపీఓ) పై దిగుమతి సుంకాలను 27.5% నుండి 10% కి తగ్గించడం దేశీయ నూనెగింజల ధరల పతనానికి దారితీసిందని, ఆయిల్‌పామ్ రైతులను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేసిందని పేర్కొన్నారు.
దీంతోపాటు భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందాల కింద సుంకం లేని దిగుమతుల పెరుగుదలతో పరిస్థితి మరింత తీవ్రమవుతుందని పేర్కొన్నారు. నూనె గింజల ధర పతనం, క్రషర్ మూసివేతలు, మార్కెట్ వైఫల్యాలు, విధాన వైరుధ్యాలు, అప్పుల ఊబిలో చిక్కుకున్న రైతులు, వ్యవసాయ సంక్షోభం తదితర అంశాలను లేఖ ద్వారా ప్రధాని దృష్టికి తీసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా ఆయిల్ మిల్లులు ప్రతికూల మార్జిన్ల కారణంగా కార్యకలాపాలను నిలిపివేస్తున్నాయని దీనివల్ల రైతులు తమ పంటను అమ్ముకోలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సంక్షోభ నివారణకు తక్షణం చేపట్టాల్సిన చర్యల్ని వివరించారు. ఇందులో ముఖ్యంగా దిగుమతి సుంకాలను పునరుద్ధరణ ఒకటి. దేశీయ, అంతర్జాతీయ ధరల మధ్య సమానత్వాన్ని నిర్ధారించడానికి సీపీఓ సుంకాలను 25%–30%కి పునరుద్ధరించాలి. ఎంఎస్‌పీతో పంటల సేకరణ అమలు చేయాలి. ఆయిల్ మిల్లులు రియల్–టైమ్ ధర పర్యవేక్షణతో పామాయిల్ గెలలు క్వింటాలుకు రూ.4,892ల వద్ద సేకరించేలా ఆదేశించాలి. వాణిజ్య వలయాన్ని నివారించడానికి నేపాల్ నుండి శుద్ధి చేసిన చమురు దిగుమతులపై సుంకాలను విధించాలి. సరఫరా–గొలుసు అంతరాలను తగ్గించడానికి ఎస్‌ఎంఈఓ–ఓపీ కింద గ్రామ–స్థాయి ఆయిల్ పామ్ శుద్ధి యూనిట్లకు సబ్సిడీలను వేగవంతం చేయాలి. ఇక ఆయిల్ పామ్ రైతుల రుణాలపై పూర్తి రుణ విముక్తి ప్యాకేజీని ప్రకటించాలని ప్రధానిని ఏఐకేఎస్ నేతలు కోరారు.

ప్రజా ఉద్యమాలే ఊపిరిగా సీపీఐ

- నల్లూరి వెంకటేశ్వర్లు
- సీపీఐ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం కరపత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర–ఒంగోలు:
ప్రజా సమస్యలే ఎజెండాగా, సమస్యల పరిష్కారమే ఊపిరిగా ఉద్యమాలు నిర్మించి పేద ప్రజలకు అండగా నిలిచే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సీపీఐ 28వ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు(అన్న) పేర్కొన్నారు. స్థానిక మల్లయ్య లింగం భవనంలో సీపీఐ 28వ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో నల్లూరి మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన సీపీఐ... ఒంగోలులో తొలిసారిగా రాష్ట్ర మహాసభలు నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. స్వతంత్ర పోరాటం నుండి నేటి వరకు అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించిందన్నారు. అనేక కార్మిక చట్టాలను సాధించడంతోపాటుగా, రైతాంగ ఉద్యమాల ద్వారా పంటలకు గిట్టుబాటు ధరలు సాధించిన పార్టీ అన్నారు. ప్రకాశం జిల్లా అభివృద్ధికి ఎనలేని పోరాటాలు చేసిందన్నారు. రాష్ట్ర మహాసభల నిర్వహణకు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆహ్వాన సంఘం ముఖ్య సలహాదారు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ఆగస్టు 20 నుండి 25వరకు జరిగే సీపీఐ రాష్ట్ర మహాసభలలో వెయ్యికి మంది కి పైగా ప్రతినిధులు, వలంటీర్లు, ఆహ్వానితులు, ప్రత్యేక ఆహ్వానితులు పాల్గొంటారని తెలిపారు. 23న జరిగే ర్యాలీ, బహిరంగ సభకు రాష్ట్ర నలుమూలల నుండి కార్మిక, కర్షక, విద్యార్థి యువజన, ఉద్యోగ వర్గాలకు చెందిన ప్రజలే కాకుండా వామపక్ష పార్టీల అభిమానులు, ప్రజలు వేలాది మంది పాల్గొంటారని పేర్కొన్నారు. రాష్ట్రంలో నూతన ప్రత్యామ్నాయ రాజకీయ వేదికకు ఈ మహాసభలు కీలకమవుతాయని పేర్కొన్నారు. మహాసభల నిర్వహణకు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు, వ్యాపార, ఉద్యోగ వర్గాలు, ప్రజలు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ మహాసభలలో భాగంగా ఆగస్టు 20 నుండి 22 వరకు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో దాదాపు వెయ్యి మంది కళాకారులు, సినీ ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధి కోసం రూ. 10 వేల కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆహ్వాన సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్.వెంకట్రావు, కోశాధికారి కె.వెంకటేశ్వర్లు, కార్యదర్శులు కే వీరారెడ్డి, శ్రీరామ్ శ్రీనివాసులు, గద్దల రవి, నూనె జగన్మోహనరావు, ఆదినారాయణ, బోడపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

శాతవాహన కళాశాల కూల్చివేత దుర్మార్గం

- గత దౌర్జన్యాలపై గగ్గోలుపెట్టిన చంద్రబాబు ఈ ఘటనపై స్పందించాలి
- ఆస్తులు కొట్టేయడానికి మీ నేతల అరాచకాలు గమనించండి
- అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న పోలీసులు
- విచారణ జరపండి: రామకృష్ణ డిమాండ్

విశాలాంధ్ర–విజయవాడ:
ఘన చరిత్ర ఉన్న శాతవాహన కళాశాలను కొంతమంది దొంగలమాదిరిగా వచ్చి అర్ధరాత్రి అక్రమంగా కూల్చివేయడం దుర్మార్గమైన చర్యని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మండిపడ్డారు. కూల్చివేసిన కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించేందుకు శనివారం పార్టీ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావుతో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని లోపలికి వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు నిరాకరించారు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. వేలాది మంది పిల్లలకు భవిష్యత్తు ఇచ్చిన కళాశాలను కూల్చివేస్తుంటే పోలీసులు ఏంచేస్తున్నారు... నిద్రపోతున్నారా లేక అక్రమార్కులకు కొమ్ము కాస్తున్నారా...దీనికి సమాధానం చెప్పాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దౌర్జన్యాలు పెరుగుతున్నాయని, ప్రజాస్వామ్యం లేదని ... ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు గగ్గోలు పెట్టాడని, ఇప్పుడు జరుగుతున్న సంఘటనలపై ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. అధికార పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చేస్తున్న అరాచకాలను ఒకసారి గమనించాలని చంద్రబాబుకు సూచించారు. విజయవాడ నడిబొడ్డున ఉన్న ఆస్తులను కొట్టేయడానికి మీ నాయకులు చేస్తున్న అకృత్యాలు అన్నీఇన్నీ కావని, ఇలా రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఘటనలు జరుగుతున్నాయని చెప్పారు. మీ నాయకులు సింగిల్ అజెండాతో పనిచేస్తున్నారని, స్థలాలు కొట్టేయడం, అక్రమ దందాలు చేపట్టడం వంటి కార్యకలాపాలు చేపట్టి సంపాదనే లక్ష్యంగా పనిచేస్తూ మీ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ అక్రమాలపై ముఖ్యమంత్రితో పాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మరింతగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే రోజుల్లో విద్యా విధానంలో 100 శాతం గొప్ప మార్పులు తీసుకువస్తామని, ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని, యూనివర్సిటీలకు మంచి వైస్‌చాన్స్‌లర్లను నియమిస్తామని గొప్పలు చెపుతున్న మంత్రి... రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను గమనించాలని సూచించారు. విద్యాలయాల ఆస్తులను కొట్టేయడానికి మీ నాయకులు చేస్తున్న దౌర్జన్యాలు... కార్యలపాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకుని ప్రైవేట్ విద్యాలయాలను కాపాడాలని డిమాండ్ చేశారు. శాతవాహన కళాశాలను అక్రమంగా కూల్చివేసిన ఘటనపై విచారణ చేపట్టాలని, కళాశాలను స్వాధీనం చేసుకుని ప్రభుత్వం నిర్వహించాలని కోరారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ వేలాదిమంది విద్యార్థులకు విద్యనందించిన శాతవాహన కళాశాలను నిర్వీర్యం చేసేందుకు యాజమాన్యం విద్యార్థులను తగ్గించుకుంటూ వచ్చిందన్నారు. యాజమాన్యంలో ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్సీ బాధ్యతగా వ్యవహరించకుండా భూములను కాజేసేందుకు ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. శారద, సప్తగిరి, సర్దార్ గౌతులచ్చన్న, జ్యోతి కాలేజీ, అప్పలస్వామి కాలేజీలను ఇదే తరహాలో కొట్టేయడానికి కుట్రలు జరుగుతున్నాయని, ప్రభుత్వం దృష్టి పెట్టి కాపాడాలని సూచించారు. సీపీఐ నాయకులు కనకారావు, శేషు, కళాశాల పూర్వ విద్యార్థులు మోతుకూరి అరుణ కుమార్, నరేంద్ర, కిరణ్ పాల్గొన్నారు.

ట్రంప్ విధానాలపై ప్రపంచవ్యాప్త వ్యతిరేకత

ప్రొఫెసర్ కేఎస్ చలం

విశాలాంధ్ర–తిరుపతి:
ట్రంప్ విధానాల పట్ల భారత్‌తో పాటు అనేక దేశాలలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని ద్రవిడ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కేవీ చలం పేర్కొన్నారు. శనివారం సాయంత్రం తిరుపతిలోని ఓ ప్రైవేట్ హోటల్ లో సీపీఐ అధ్వర్యంలో ‘ట్రంప్ విధానాలు భారత దేశంలో ప్రభావం’ అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లా డుతూ... సరళీకరణ, ప్రపంచీకరణలో భాగంగా స్వేచ్ఛాయుత వాణిజ్యం కొనసాగిస్తున్న తరుణంలో ట్రంప్ సుంకాలు పెంచడంతో ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. సేవా రంగాన్ని అభివృద్ధి చేసే క్రమంలో అసంఘటిత రంగ కార్మికుల సంఖ్య విపరీతంగా పెరుగుతోందని... దీంతో ఉత్పత్తిరంగం దెబ్బతిని సంఘటిత కార్మికుల సంఖ్య తగ్గిపోతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిరుద్యోగ సమస్య పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత అమెరికా ఆయుధాలను తయారీకి ప్రాధాన్యత చూపడంతో తరచుగా యుద్ధాలు వస్తున్నాయన్నారు. రెండు దేశాల మధ్య ఘర్షణలు సృష్టించి ఇరుదేశాలకు ఆయుధాలను అమ్ముతున్నారని పేర్కొన్నారు. ఉక్రెయిన్, ఇజ్రాయిల్, ఆఫ్ఘనిస్థాన్‌లకు ఆయుధాలు సరఫరా చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఇలాంటి ట్రంప్ చర్యలను భారతదేశ ప్రజలు వ్యతిరేకిస్తున్నప్పటికీ ప్రధాని మోదీ మాత్రం ట్రంప్ కు దాసోహం అన్నట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రపంచం వ్యతిరేకిస్తున్న ట్రంప్ విధానాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు.

ఆర్టికల్ 370 రద్దుతో కశ్మీర్ ప్రజలకు ఇబ్బందులు: నారాయణ

అనంతరం ‘కశ్మీర్ సమస్య బీజేపీ వైఖరి’ అనే అంశంపై సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ మాట్లాడుతూ... ఇటీవల పహల్గాం ఉగ్రదాడిని ప్రస్తావించారు. మోదీ విధానాలు గమనిస్తే ఉగ్రవాదుల అణచివేత కన్నా రాజకీయ లబ్ధి కోసమే మాట్లాడుతున్నారని విమర్శించారు. మోదీ ప్రభుత్వం 370 ఆర్టికల్ రద్దు చేసిన నేపథ్యంలో కశ్మీర్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంబానీ, అదానీ వందలాది ఎకరాల భూములు కొనుగోలు చేశారని తద్వారా స్థానిక ప్రజల ఉపాధి, సంస్కృతులు పూర్తిగా కనుమరుగైందని చెప్పారు. ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించాల్సిందే కానీ పాకిస్థాన్‌తో యుద్ధం వల్ల సాధారణ పౌరులు చనిపోతారని, ఇరుదేశాలకు నష్టమే జరుగుతుంది కనుక యుద్ధాన్ని వ్యతిరేకించామని పేర్కొన్నారు. దీనిని బీజేపీ రాజకీయం చేసి సీపీఐపై అభాండాలు మోపిందన్నారు. కానీ ట్రంప్ యుద్ధాన్ని ఆపాలని చెప్పగానే ఆపివేశారని, తదనంతరం సీపీఐ చేసిన సూచన సరైందేనన్న ప్రశంసలు వచ్చాయని గుర్తు చేశారు. టెర్రరిస్టులను, మావోయిస్టులను అంతం చేశామని ప్రకటించిన మోదీ... బీహార్ లో ఇంకా అయిపోలేదు ఈ పరంపర కొనసాగుతుందని చెప్పడం కేవలం ఎన్నికల లబ్ధి కోసమేనని విమర్శించారు. ఈ సదస్సుకు సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి అధ్యక్షత వహించగా, నగర కార్యదర్శి విశ్వనాథ్ వందన సమర్పణ చేశారు.

అక్రమ తవ్వకాలు ఆపకుంటే తీవ్ర పరిణామాలు

నారాయణ హెచ్చరిక

విశాలాంధ్ర–పుత్తూరు:
గ్రావెల్ అక్రమ తవ్వకాలు ఆపకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ సంబంధిత యజమానులను హెచ్చరించారు. యంత్రాలు ధ్వంసం చేయడానికి కూడా వెనుకాడబోమన్నారు. చిత్తూరు జిల్లా నగరి రూరల్ మండలం, గుండ్రాజు కుప్పం దళితవాడ ఆనుకుని ఉన్న గ్రావెల్ క్వారీలో పరిమితికి మించి మైనింగ్ చేస్తూ... జాతీయ రహదారుల పనులు కంటూ సాకులు చెబుతూ తమిళనాడుకు తరలించి డబ్బులు దండుకుంటున్నారు. ఇష్టానుసారంగా బాంబ్ బ్లాస్టింగ్ చేయడంతో దళితవాడలోని ఇళ్లకు పగుళ్లు ఏర్పడుతున్నాయి. ఈ ప్రాంత ప్రజానీకం భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రిపూట కూడా భారీ యంత్రాలతో తవ్వకాలు చేపట్టడంతో చిన్న పిల్లలు, వృద్ధులు అస్వస్థతకు గురవుతున్నారన్నారు ఈ క్రమంలో శనివారం బాధితుల పక్షాన సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ గ్రావెల్ తీస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికార పార్టీ, అధికారుల అండదండలతో అక్రమంగా క్వారీ నడుపుతున్న యజమానులు తక్షణమే ఆపేయాలన్నారు. సంబంధిత రెవెన్యూ, మైనింగ్ అధికారులు అక్రమ గ్రావెల్ క్వారీని మూసేందుకు చర్యలు చేపట్టాలని లేకపోతే తాము బాధితులతో కలిసి యంత్రాలను పగలగొట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, చిత్తూరు జిల్లా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, సీపీఐ నగరి పట్టణ కార్యదర్శి వేలన్, ఏఐటీయూసీ నాయకులు బాషా, రాజేంద్రన్, స్థానిక యువకులు వేణుగోపాల్, నేతాజీ, దిలీప్, ఏజీ ప్రశాంత్, నరేష్, సురేష్, కుమరేశ్, రాజకోటి తదితరులు పాల్గొన్నారు.

బాధితులు, దుష్టులు ఒక్కటి కాదు

పాక్‌పై జైశంకర్ ధ్వజం

న్యూఢిల్లీ:
పాకిస్థాన్‌పై విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ విరుచుకుపడ్డారు. దుష్టులు బాధితులతో ఎప్పటికీ సమానం కాదని, భారత్ ఉగ్రవాదాన్ని ఎన్నటికీ సహించబోదని అన్నారు. బ్రిటన్ విదేశాంగశాఖ మంత్రి డేవిడ్ లామీతో ఆయన దిల్లీలో శనివారం భేటీ అయ్యారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన బ్రిటన్ ప్రభుత్వానికి జైశంకర్ ధన్యవాదాలు తెలిపారు. ‘ఉగ్రవాదాన్ని మేం ఎన్నటికీ సహించబోం. ఉగ్రవాదాన్ని సహించకూడదనే విధానాన్ని భారత్ అనుసరిస్తోంది. చెడుకు పాల్పడే వారిని, దానివల్ల బాధితులయ్యే వారిని సమానంగా చూస్తామంటే మేం ఎన్నటికీ అంగీకరించబోం. ఇది మా భాగస్వామ్య దేశాలు కూడా అర్థం చేసుకోవాలని ఆశిస్తున్నాం’ అని జైశంకర్ అన్నారు. భేటీ సందర్భంగా రెండుదేశాల ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యపరమైన చర్చలు జరిపినట్లు జాతీయ మీడియా పేర్కొంది. ఇదిలాఉండగా... పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన మారణహోమాన్ని ప్రపంచ దేశాలు ఖండించాయి. భారత్‌కు మద్దతు ప్రకటించాయి. ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలిపాయి. ఈ ఘటన తర్వాత భారత్ ‘ఆపరేషన్ సిందూర్’ పేరుతో పాకిస్థాన్‌పై దాడులు చేసింది. కాల్పుల విరమణ అనంతరం పాకిస్థాన్ ప్రాయోజిత తీవ్రవాదం, ఆపరేషన్ సిందూర్‌పై వివిధ దేశాలకు వివరించడానికి అఖిలపక్ష బృందాలు ఆయా దేశాలకు వెళ్లిన సంగతి తెలిసిందే.

ముంబై ఐసీటీకి అంబానీ రూ.151 కోట్ల విరాళం

ముంబై:
రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ... తాను చదువుకున్న ముంబైలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీకి (ఐసీటీ)కి రూ.151 కోట్లు విరాళంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. విఖ్యాత రసాయన శాస్త్రవేత్త, ప్రొఫెసర్ ఎంఎం శర్మ జీవిత చరిత్ర ఆధారంగా రూపుదిద్దుకున్న ‘డివైన్ సైంటిస్ట్’ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖేశ్ అంబానీ ఈ కీలక ప్రకటన చేశారు. ఆయన మాట్లాడుతూ... ఈ విరాళం తన గురువు ప్రొఫెసర్ శర్మకు ఇచ్చే గురుదక్షిణ అని పేర్కొన్నారు. తాను చదువుకున్న రోజులను, ప్రొఫెసర్ శర్మతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. 1970లో ఐసీటీ నుంచి ముకేశ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్నారు. గతంలో దీన్ని యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీగా వ్యవహరించేవారు. 2008లో దీనికి ఐసీటీగా పేరు మార్చారు.

15 నుంచి దేశీయ విమాన సర్వీసులు రద్దు

న్యూఢిల్లీ:
దిల్లీలో ఈనెల 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు ప్రతిరోజు 114 దేశీయ విమాన సర్వీసుల రాకపోకలను రద్దు చేస్తున్నట్లు దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయ లిమిటెడ్ ప్రకటించింది. దిల్లీ విమానాశ్రయ రన్ వే ఆధునికీకరణలో భాగంగా వీటిని రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది. మరో 86 విమానాలను తిరిగి రీషెడ్యూల్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.
వాటాదారులతో విస్తృత చర్చలు జరిపిన తర్వాత దీనిపై నిర్ణయానికి వచ్చినట్లు డయల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విదేహ్ కుమార్ జైపురియార్ పేర్కొన్నారు. ఇక్కడ 4 రన్‌వేలు ఉండగా, ప్రయాణికుల కోసం రోజుకు 1,450 విమాన సర్వీసులు ఉంటాయి. తాజాగా పలు విమాన సర్వీసులు రద్దు చేయడంతో ప్రయాణికులకు కొంతమేర అసౌకర్యం కలిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. విమానాల రద్దు వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు రాకుండా... రద్దీ వేళల్లో అందుబాటులో ఉండే విమానాలను సాధారణ సమయాల్లోనూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు జైపురియార్ తెలిపారు.

Printed & published by Edupuganti Nageswara Rao on behalf of Visalaandhra Vignana Samithi, Printed at Visalaandhra Press, Chandram Buildings, Machavaram, Vijayawada, Andhra Pradesh. Published at Visalaandhra Vignana Samithi, 33-22-2, Visalaandhra Road, Chuttugunta, Vijayawada - 520004, Andhra Pradesh. EDITOR : R.V. RAMARAO. RNI No.148108 (TEL TEL/2017/75553), Phones : Editorial :2430220, Manager : 2431301, Fax No. 0866 2431780, E-Mail : ap.visalaandhra@gmail.com.